ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 182 పేజీలు : 10+4 వెల : 6.50


రైల్లో ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కాల్పులు, నలుగురు మృతి 5లో

దాసోజు, సత్యనారాయణకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ 7లో

## పోలీసులకు ఇంత నిర్లక్ష్యమా?



### మణిపూర్‌లో మహిళలను వివస్త్రలను చేసిన ఘటనపై సుప్రీం సీరియస్

**ఎఫ్ఐఆర్ దాఖలుకు 14 రోజులెందుకని చీవాట్లు**

సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీ

**న్యూఢిల్లీ, జులై 31:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసిన పాశవిక ఘటనను భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. మహిళలపై జరిగిన ఈ దారుణం అత్యంత భయంకరమైందని పేర్కొంది. ఈ ఘటనలో రాష్ట్ర పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహించిన సుప్రీంకోర్టు ఎఫ్ఐఆర్ దాఖలుకు 14 రోజుల సమయం ఎందుకు పట్టిందో చెప్పాలని ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదుకు అన్ని రోజులు పట్టిందా? అంటూ అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు నమోదైన ఎఫ్ఐఆర్‌లపై తీసుకున్న చర్యలేంటో చెప్పాలని ఆదేశించింది. సాయుధ మూకలకు మహిళల్ని అప్పగించిన పోలీసులే ఈ కేసు దర్యాప్తు చేయడాన్ని తాము కోరుకోవడంలేదని ధర్మాసనం తెలిపింది. సమగ్ర విచారణ కోసం ≫2



సోమవారం హైదరాబాద్‌లో జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ అనిల్ కుమార్, జస్టిస్ సుజన చేత హైకోర్టు జడ్జిలుగా ప్రమాణం చేయించిన సిజె జస్టిస్ అలోక్ ఆరాధే

## తెలంగాణ సర్కార్‌లో ఆర్టీసీ విలీనం



**ఇక వారంతా ప్రభుత్వ ఉద్యోగులే**

- విధివిధానాల కోసం సబ్‌కమిటీ ఏర్పాటు
- రూ.60వేల కోట్లతో మెట్రో రైలు విస్తరణ
- అనాధపిల్లల సంరక్షణ కోసం ఆర్ఫాన్ పాలసీ
- బీడీ టేకేదార్లకు పింఛన్లు
- **వరంగల్‌లో ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల స్థలం**
- **సౌత్ ఇండియా కాపు సెంటర్ హైదరాబాద్‌లో..**
- కేంద్రంలో ఏర్పడే సంకీర్ణంలో బిఆర్ఎస్ కీలకం
- **కేబినెట్ సమావేశ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై31:** ఆర్టీసి ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభావార్త తెలిపింది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన సోమవారం దాదాపు ఐదు గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మీడియాకు వివరించారు.ప్రజా రవాణాను పటిష్ఠం చేసేందఉకు ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించారు..రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్డు రవాణా సంస్థ విలీనం చేయాలనే విషయంలో ఆర్టీసీలో పనిచేసే ఉద్యోగులు,కార్మికుల విషయంలో రవాణా మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి సంస్థతో అనుబంధం ఉన్న వారంతా సిఎం కెసిఆర్‌కు విన్నవించారని, ఆర్టీసి కార్మికులు చాలా రోజులుగా ఎదురుచూస్తున్న శుభవార్తపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నదన్నారు. ఆర్టీసినీ కాపాడేందుకు,ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు,సేవలను ఇంకావిస్తృత పరిచేందుకు సంస్థలోపనిచేస్తున్న ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ.. విధివిధానాలను,నిబంధనలను రూపొందించేందుకు అధికారులతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ఆర్టీసి కార్మికులు ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని సమ్మె చేశారని, వారి కోరికను మన్నిస్తూ..అదే విధంగా సామాజిక బాధ్యతగాపబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌గా గుర్తిస్తున్నామన్నారు. మొత్తం43,373 మందిని ≫7

## భారీ వర్షాలకు 41 మంది బలి

### 240 ఇళ్లు ధ్వంసం: ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై31:** తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది మరణించినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. వివిధ జిల్లాల్లో 240 ఇళ్లు పూర్తిగా, మరో 5వేల ఇళ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయని హైకోర్టుకు తెలిపింది. సుమారు 5.900 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఉన్నత న్యాయస్థానానికి ప్రభుత్వం నివేదిక సమర్పించింది. హెలికాప్టర్ ద్వారా వరదలో చిక్కుకుపోయిన ఐదుగురి ప్రాణాలను కాపాడినట్లు వివరించింది. వరద ప్రాంతాల్లో జాతీయ విపత్తుల నిర్వహణ చట్టం కింద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదంటూ డాక్టర్ చెరుకు సుధాకర్ వేసిన పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం విచారణ జరిపింది. వరదల్లో పంట నష్టంపై అంచనా వేసేందుకు సర్వే కొనసాగుతోందని హైకోర్టుకు సమర్పించిన నివేదికలో ప్రభుత్వం వెల్లడించింది. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన సదుపాయాలు కల్పించామని తెలిపింది. వర్షాల నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని నివేదికలో వెల్లడించింది. నివేదికను పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను ఆగస్టు 1వ తేదీకి వాయిదా వేసింది.

గంగుల ఎన్నిక వివాదం..

### బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హైకోర్టు అనుమతి 2లో

## ప్రశ్నించే గొంతులకు కళ్లెం..

- ఏ ఊళ్లో చూసినా లిక్కర్ షాపులే
- రైతులను, నిరుద్యోగులను ఆగం చేశారు
- సిఎం చేస్తానని దళితులకు వెన్నుపోటు
- బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటే
- మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన బిజెపి మహా ర్యాలీలో కిషన్‌రెడ్డి



మహబూబ్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన బిజెపి మహార్యాలీలో కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని లిక్కర్ తెలంగాణగా మార్చారని, ఏ ఊళ్లో చూసినా లిక్కర్ షాపులు వెలుస్తున్నాయని, బెల్టు షాపులు అయితే వందల్లో ఉన్నాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వరదలు రావడంతో రెండు రోజుల కింద వరంగల్ పర్యటనకు వెళ్లినప్పుడు చాలా మంది వరద బాధితులను పరామర్శించగా తమ భర్త చనిపోయినట్లు చెప్పారని, కారణం అడిగితే ప్రతి ఒక్కరూ లిక్కర్ తాగి చనిపోయాడని చెప్పడంతో చాలా బాధేసిందన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బీజేపీ మహార్యాలీ' కి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ 4 కోట్ల ఇండ్లు కట్టించారని చెప్పారు. తెలంగాణలో కూడా పేదలు ఉన్నారని వారికి ఇండ్లు కట్టిస్తే ప్రతి ఇంటి ఖర్చుకు సాయం చేస్తామని ప్రధాని చెప్పారనే విషయాన్ని గుర్తు చేశారు. కానీ కేసీఆర్ ఎన్నికల సమయంలో అల్లుడు పండుగకు వస్తే పడుకోవడానికి జాగలేదు, గొర్రెలు, బర్రెలకు జాగలేదు, పెద్ద డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తానని అధికారంలోకి వచ్చారని ఇప్పుడు ఆ ఇండ్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. పేదలకు ఇండ్లు కట్టివ్వక పోగా కేసీఆర్ మాత్రం నిజాం కట్టుకున్నట్లు 10ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి కంటోన్మెంట్ ఏరియాలో 10ఎకరాల స్థలాన్ని కేటాయించారని, సందెట్లో సడెమియాలా ఆయనకూడా 11ఎకరాలు తీసుకున్నారని ఆరోపించారు. ప్రతి అసెంబ్లీ పార్టీ ఆఫీసులు కడుతున్నారే తప్పా, పేదలకు మాత్రం ఇండ్లు కట్టించక పోడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని అధికారంలో ఉంచాల్సిన అవసరం లేదని, రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధి ≫2



## మళ్లీ భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

ఈ సీజన్‌లో సాధారణం కంటే 57 శాతం ఎక్కువ

17 జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదు

**హైదరాబాద్,జూలై 31, ప్రభాతవార్త:** తెలంగాణలో మళ్లీ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇందులో భాగంగా అగస్టు 1వ తేదీన రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని స్పష్టం చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు, కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, నిర్మల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీగా వానలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. కాగా గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సీజన్‌లో 19 శాతం వర్షాలు తక్కువగా ఉన్నాయని వివరించింది. గత ఏడాది జూన్ నెల నుండి జూలై 31వ తేదీ వరకూ 687.1 మిల్లీ మీటర్ల వర్షం పడగా, ఈ ఏడాది ఇప్పటి వరకూ 562.6 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. ఈ రెండు నెలలకు సాధారణ వర్షపాతం ≫2

## రెడ్ అలర్ట్ ఇస్తే చాలా? 7లో

**ప్రశ్నించిన రేవంత్**

వరద బాధితులకు 10 వేల ఆర్థిక సాయం అందించాలి



## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై టాంపరింగ్ కేసు

### నాంపల్లి కోర్టు ఆదేశం

**తప్పుడు అఫిడవిట్‌కు సహకరించిన నలుగురు ఐఎఎస్‌లపై కేసు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త:** ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల చెల్లదంటూ దాఖలైన పిటీషన్ సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసుకు సంబంధించి వివరాలను మీడియాతో ఎక్కడా వెల్లడించొద్దని, ఎవరితోనూ పంచుకోవద్దని మంత్రికి సూచించింది. అదేవిధంగా పటిషన్ వేసిన రాఘువేంద్రరాజును కేసుకు సంబంధించిన అఫిడవిట్లు, ఆధారాలు కోర్టుకు సమర్పించమని ఆదేశించింది. 2018 ఎన్నికలకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రాఘువేంద్రరాజు హైకోర్టులో పిటిషన్‌వేసిన సంగతి తెలిసిందే. ఆయన అఫిడవిట్‌లో తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించాలని, ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని పటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం విచారణ కొనసాగుతుండగా గతవారం కేసు విచారణ నిమిత్తం కోర్డుకు హాజరైన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ≫2



## పూలు, కూరలు 'పైపైకి'

**భారీ వర్షాలతో అధికంగా పెరిగిన ధరలు**

**టమాట ధర రూ 200, వంద రూపాయలు దాటిన బీర్నిస్, పచ్చి మిర్చి.. 80కి వచ్చిన బెండకాయ, చిక్కుడు**

రూ.150 దాటిన టైగర్ గులాబి, చామంతి

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గడచిన రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయల పంటలు, పూల పంట లు ఒక్కసారిగా దెబ్బతినడంతో వాటి ధరలు అమాంతం పెరిగాయి. రెండు నెలలుగా పైపైకి ఎగబాకుతున్న టమాట ధర రెండు రోజులుగా మరింత పెరిగి 200 రూ పాయలకు చేరింది. కూరగాయలకు పేరొందిన రైతుబజార్లలో టమాల కానరావడం లేదు. ఇక్కడ ప్రభుత్వం నిర్ణయించే ధర వంద నుంచి 120 రూపాయలలోపే వుం డడంతో రైతులతో పాటు స్వయం సంఘాల వారు టమాటను అమ్మేందుకు ముందుకు రావడం లేదు. మరోవైపు వర్షాల కారణంగా బీర్నిస్, పచ్చి మిర్చిల ధరలు కిలో 100 రూపాయలను దాటగా, బెండకాయ, చిక్కుడుకాయలు 80 రూపాయల చేరువలో వున్నాయి. ఇక ఇదే సమయంలో పూల ధరలు సైతం అమాంతం పెరిగిపో యాయి. టైగర్ గులాబి, చామంతి పూలు 150 రూపాయలను దాటడం గమనార్హం. ఈ ఏడాది వర్షాకాలం మొదలైన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలు రైతన్నలకు కొంతమేలు చేసినా ≫2

## ఎపిలో మరో రెండు రోజులు భారీవర్ష సూచన

**విజయవాడ,.జూలై31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో రాబోయే 48 గంటల్లో భారీ వర్ష అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు..బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వారంటున్నారు.ఈ అల్పపీడనం వేగంగా కదులుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఒడిశా, విశాఖ దగ్గరల్లో ఈ అల్పపీడనం ఉంది.దీని ప్రభావం కారణంగా తెలుగు రాష్ట్రాలకు మళ్ళీ రెండు నుంచి మూడు రోజులు వర్షాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు.

మంగళ,బుధవారాల్లో వర్షాలు ఉండవచ్చునంటున్నారు.ఐఎండి సూచనను అనుసరించి పశ్చిమ బెంగాల్,దానిని అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా మీద ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది.ఈ అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్ర,కోస్తా జిల్లాలపై ఉంటుందని అంచనా వేస్తున్నారు.పలు ప్రాంతాల్లో చిరు జల్లులు పడే అవకాశాలున్నాయి.రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉందంటున్నారు.

ఈ అల్పపీడనం మయన్మార్ వైపు నుంచి ఏపీ వైపుకు కదులుతోందంటున్నారు.ఏపీ వైపు వస్తే భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని అధికారులు అంటున్నారు.సోమవారం ఏపీలో సోమవారం పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిసాయి.ఇదే సందర్భంలో ఏపీలో గోదావరి,కృష్ణా నదుల్లో వరద ఉధృతి తగ్గుతుంది.మొన్నటి వరకు ఉప్పొంగి ప్రవహించిన ఉపనది మున్నేరు శాంతించిదనే చెప్పాలి.



సోమవారం వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసిదులో అభిషేకం చేయడానికి నిరాకరించడంతో మహామండలేశ్వర్ హిమాంగి సఖి మద్దతుదారులు ఆమెకు అభిషేకం చేస్తున్న దృశ్యం

# మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై టాంపరింగ్ కేసు

>> తనపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేయాలని అభ్యర్థిస్తూ రీపిటిషన్ వేశారు. అయితే పిటిషన్ విచారించదగ్గది కాదంటూ పిటిషన్‌ను కొట్టివేసింది. అయితే గురువారం కోర్టుకు పూర్తి ఆధారాలు సమర్పించాలని పిటిషన్ వేసిన రాఘవేంద్రరాజుకు సూచించింది. ఈమేరకు విచారణను ఆగస్టు 7కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా మంత్రిపై ట్యాంపరింగ్ కేసు నమోదు చేయాలని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పునిచ్చింది. మంత్రితోపాటు అఫిడవిట్ స్క్రూటినీకి బాధ్యత వహించిన కేంద్ర రాష్ట్రలకు చెందిన నలుగురు ఐఏఎస్ అధికారులపై కూడా కేసులు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది.

**పిటిషన్ ఎవరు..ఎప్పుడు వేశారు...?**

1951 పీపుల్స్ యాక్ట్ ప్రకారం ఎన్నికల సంఘ ప్రకారం ఎన్నికల కమిషన్, కేంద్ర న్యాయ శాఖ కలిసి ఫారం 26ను తయారు చేస్తుంది. అందులో దేశవ్యాప్తంగా ఎక్కడైనా పోటీ చేసే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తమకు సంబంధించిన పూర్తి సమాచారం, ఆస్తులు, అప్పులు, లోన్లు, కుటుంబ వివరాలు మొత్తం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఫారం 26లో ప్రస్తుత మంత్రి శ్రీనివాస్ గౌడ్ వివరాలను దాచి అప్పటి రిటర్నింగ్ ఆఫీసర్‌ను మేనేజ్ చేసి 2018ఎన్నికల్లో గెలిచాడని ఆరోపిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాఘవేంద్రరాజు కోర్టును ఆశ్రయించారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికను సవాల్ చేస్తూ 2019,జనవరి24న తెలంగాణ హైకోర్టులో ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు. శ్రీనివాస్‌గౌడ్‌కు సంబంధించిన ఫార్చునర్ వెహికిల్‌పై రూ.30లక్షల లోన్ తీసుకున్నారని, దానికి సంబంధించి నాలుగు ఈఎంఐలు (ఒక్క ఈఎంఐరూ.89వేలు) పెండింగ్‌లో ఉన్నాయని, అవి అఫిడవిట్‌లో చూపకుండా దాచారని, శ్రీనివాస్‌గౌడ్‌కు సతీమణికి ఎర్రగడ్డ బ్రాంచ్‌లో బ్యాంక్‌లో అకౌంట్ ఉందని అందులో రూ.8వేలకు పైగా డబ్బులు ఉన్నాయని, అదేవిధంగా మహబూబ్‌నగర్ పరిధిలోని పాలకొండ శివారులో 31గుంటల పొలానికి సంబంధించిన వివరాలు సమర్పించలేదని ఇవన్నీ ఆధారాలతో రాఘవేంద్రరాజు కోర్టుకు సమర్పించి పిటిషన్ వేశారు. దీంతో గత నాలుగేండ్లుగా కేసు కోర్టులో విచారణలో ఉన్నది. ఇదిలా ఉండగా రాఘవేంద్ర రాజు సతీమణి వసంత ప్రస్తుతం మహిళా కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలిగా ఉన్నారు.

## గంగుల ఎన్నిక వివాదం.. బండి సంజయ్ క్రాస్ ఎగ్జామినేషన్‌కు హైకోర్టు అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై31:** తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ ఎన్నిక వివాదంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఆగస్టు 12 నుంచి 17వ తేదీ వరకు బండి సంజయ్‌ని విచారించి నివేదిక సమర్పించాలని కోర్టు కమిషనర్‌గా నియమితులైన మాజీ జిల్లా జడ్జి కె.శైలజను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కరీంనగర్ ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ ఎన్నిక చెల్లదంటూ 2019లో బండి సంజయ్ వేసిన పిటీషన్‌పై హైకోర్టులో సోమవారం మరోసారి విచారణ జరిగింది. గంగుల కమలాకర్ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని బండి సంజయ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల అడ్వకేట్ కమిషన్ ఎదుట బండి సంజయ్ హాజరై వాంగ్మూలమిచ్చారు. అయితే సంజయ్‌ని క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని గంగుల తరపు న్యాయవాది కోరడంతో హైకోర్టు నిరాకరించింది. పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున క్రాస్ ఎగ్జామినేషన్‌కు సమయం ఇవ్వాలని బండి సంజయ్ కోరడంతో ఆగస్టు 12 నుంచి 17 వరకు విచారణకు హాజరవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. పిటీషన్‌పై తదుపరి విచారణను ఆగస్టు 21కి వాయిదా వేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 41 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,629కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,245మంది కోలుకోగా 1467 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.




మణిపూర్‌లో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా సోమవారం రాంచిలో ఆందోళన చేస్తున్న ఇండియా కూటమికి చెందిన ఎమ్మెల్యేలు

# పోలీసులకు ఇంత నిర్లక్ష్యమా?

>> ప్రత్యేకంగా కమిటీని లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తామని అందులో మహిళా జడ్జిలతో పాటు పలువురు నిపుణులు సభ్యులుగా ఉంటారని పేర్కొంటూ తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. మణిపుర్‌లో మహిళపై చోటుచేసుకున్న దారుణాలపై దాఖలైన పలు పిటిషన్లను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసుల తీరును తప్పుపట్టిన ధర్మాసనం వారిపై ప్రశ్నల వర్షం కురిపించింది. అసలు పోలీసులు ఏం చేస్తున్నట్లు? ఈ ఘోరం మే 4న జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు 14 రోజులు ఎందుకు పట్టింది. అంతవరకు పోలీసులు ఏం చేశారు? నెల తర్వాత దాన్ని మెజిస్ట్రేట్ కోర్టుకు ఎందుకు ట్రాన్స్ ఫర్ చేశారు. ఈ ఘటన ఈ వ్యవహారాన్ని రాష్ట్రపోలీసులు దర్యాప్తు చేయడాన్ని మేం కోరుకోవడం లేదు అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే న్యాయస్థానం సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు తమకు కొంత సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఇప్పటికే సమయం మించిపోతోందని సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే న్యాయం అందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని, మణిపుర్ బాధిత కుటుంబాలకు ఏ విధమైన సాయం అందుతుందో తాముకూడా తెలుసుకోవాలనుకుంటున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఇదే అంశంపై సోమవారం ఉదయం కూడా సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ సందర్భంగా బాధిత మహిళల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ దాచిపెట్టడం లేదని విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ప్రభుత్వం స్పందించే తీరును బట్టే తమ జోక్యం ఆధారపడి ఉంటుందని పేర్కొన్న సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు విన్న అనంతరం రాష్ట్రంలో పరిస్థితిని పర్యవేక్షించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీని వెల్లడించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

# ప్రశ్నించే గొంతులకు కళ్లెం..

>> చెప్పాలన్నారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి వెన్నుపోటు పొడిచాడని, ప్రతి ఎన్నికల్లో కేసీఆర్ హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెడుతున్నాడని అన్నారు. 2014ఎన్నికల సమయంలో ం నాకు సీఎం పదవి వొద్దు , నేను నా ముసలిది ఉన్నాయి అని చెప్పి అధికారం వచ్చి మొదటి రోజు నుంచే హామీలన్నీ తుంగలో తొక్కుతున్నారన్నారు. రైతులను నిలువునా ముంచుతున్నాడని ఫైర్ అయ్యారు. 2018 ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామని, ఎరువులు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారని కానీ రుణమాఫీ చేయలేదన్నారు. రుణాలు మాఫీ అవుతాయని రైతులు తీసుకున్న అప్పులు కట్టుకోలేకపోయారన్నారు. దీంతో బ్యాంకర్లు వారి అకౌంట్లను డీఫాల్టర్‌గా మార్చడంతో రైతులకు కొత్త అప్పులు పుట్టక గోస పడుతున్నారని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్క కుటుంబానికి కూడా న్యాయం జరగలేదన్నారు. ఒక్కరికీ కూడా ఉద్యోగం రాలేదన్నారు. వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా తొమ్మిదేండ్లుగా ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. గత ఏడాది నిరుద్యోగ భృతి రూ.3016 ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీతో 30లక్షల మంది జీవితాల్లో నిప్పులు పోశాడని విమర్శించారు. కేసీఆర్‌కు పేదలు బాగుపడడం ఇష్టం లేదని, తొమ్మిదేండ్లుగా ఒక్కో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టులు, సాగునీటి ప్రాజెక్టులు, లిక్కర్ మాఫియా, గ్రానైట్, ఇసుక క్వారీల పేరుతో కోట్లాది రూపాయలు సంపాదించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారని, ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెడుతున్నారని చెప్పారు. 50శాతం డబ్బులిస్తేనే దళితబంధు ఇస్తున్నారని, బీసీ బంధు చెప్పి బీసీలను మోసం చేసేందుకు తెరలేపారని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, మాజీ మంత్రి పీ చంద్రశేఖర్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డాతో భేటీ అయిన ఎంపి బండి సంజయ్

# పూలు, కూరలు 'పైపైకి'

>> అంతకన్నా ఎక్కువ కీడు చేయడంతో దాని ప్రభావం కూరగాయల ధరలపై పడ్డాయి. వర్షా కాలంలో సాగులో వున్న పంటలకు నష్టం వాటిల్లడం సహజమే. అయితే కొన్నిచోట్ల ఈ తరహా పరి స్థితులు నెలకొనడం ఎప్పటి నుంచో వుండేది. అయితే ఈసారి అనూహ్యంగా రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురవడంతో ఆయా చోట్ల సాగులో వున్న కూరగాయలు, పూల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ వర్షం ధాటికి అనేకచోట్ల వరి పంట నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకు పోవడం ఒక ఎత్తయితే కూరగాయలు, పూల సాగు కూడా ఇదే రీతిన నష్ట పోయాయి. నిన్నమొన్నటి వరకు ఒక్క టమాటా మినహా మార్కెట్లో అన్ని రకాల కూరగాయలు అందుబాటులో త క్కువ ధరకు అందుబాటులో వుండగా ఇప్పుడు దాదాపు అన్నింటి ధరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు వీటిని కొనేందుకు జంకుతున్నారు. ఏ సీజన్లో అయినా వంకాయలు, బెండకాయలు, టమాట, సహా ఇతర కూరగాయలకు వున్న డిమాండ్ తెలిసిందే. అయితే వర్షాలన్నా ముందే టమాట ధరలు పెరగగా ఇప్పుడు మరింత పెరిగి డబుల్ సెంచరీ దాటింది. ఈ క్రమంలో రైతుబజార్లలో టమాటను రైతులతో పాటు స్వయం సంఘాల వారు అమ్మడమే మానేశారు. నగరంలోని ప్ర ధాన కూరగాయల మార్కెట్ గుడి మల్కాపూర్‌లో నిత్యం పెద్ద సంఖ్యలో టమాట సరుకుతో లారీలు వస్తుండగా ఇప్పుడు రెండు లారీలు కూడా రావడం లేదంటే పరి స్థితిని ఊహించుకోవచ్చు. బోయిన్‌పల్లి మార్కెట్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ఈ మార్కెట్ల నుంచి నగరం లోని రైతుబజార్లకు ఇతర మార్కెట్లకు సరఫరా భా రీగా తగ్గిపోయింది. రైతు బజార్లతో పాటు సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో వారం రెండు వారాలుగా టమాటలకు తీవ్ర కొరత ఏర్పడింది. కొన్నిచోట్ల మార్కెట్లలో టమాట సైజు మరీ చిన్నవిగా వుంటున్నాయి. తెలంగాణకు టమాట దిగుమతిదారు ఏపిలోని పలమనేరు ప్రాంతం. ఇక్కడ కూడా ధరలు పెరగడంతో అక్కడి నుంచి రవాణా ఛార్జీలు కలిపితే హైదరాబాద్‌లో వీటి ధరలు మరింత పెరిగాయి. టమాట ధరలు ఇలావుంటే వర్షాలు కురవక ముందు తక్కువ ధరలకు లభ్యమైన పచ్చి మిర్చి, బీర్నీస్ ఇప్పుడు వంద రూపాయలను దాటాయి. ఇదే సమయంలో బెండకాయ, చిక్కుడు, క్యాప్సికం ధరలు కూడా 80 రూపాయలకు చేరువలో వున్నాయి. గోకరకాయ , వంకాయల ధరలు కాస్త తక్కువగా అంటే 50 రూపాయల వరకు కిలోగా వుంది. ఆలుగడ్డ, ఉల్లిగడ్డల ధరలు అందుబాటులోనే వుండడం ప్రజలకు కాస్త ఊరటగా చెప్పాలి. వర్షాల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతినడంతో ఈ పరిస్థితి నెలకొందని మార్కెటింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమి ంచేందుకు మహారాష్ట్రతో పాటు ఛత్తీస్‌ఘడ్, ఎపి ను ంచి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నామని, మరో నెల రోజుల వరకు ఈ పరిస్థితులు వుంటాయని వారం టున్నారు.

**పూల ధరలకు రెక్కలు**

ఇదిలావుండగా వర్షాల కారణంగా వీటికి సంబంధించిన చేలు దెబ్బతినగా పూల దిగుబడి భారీగా పడిపోయింది. తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం చామంతి, టైగర్ గులాబితో పాటు మరికొన్ని రకాల పూల సాగు జరుగుతోంది. అయితే వర్షాల కారణంగా పూల పంటలు దెబ్బతినడంతో దిగుబడి భారీగా తగ్గిపోయింది. దీంతో నిన్నటి వరకు 40 రూపాయల వరకు ధర పలికిన టైగర్ గులాబి నేడు 150 రూపాయలకు పెరిగింది. ఇక చామంతి కూడా 150 రూపాయలను దాటింది. కొన్నిచోట్ల దీని ధర 200 రూపాయలను పలుకుతోంది. మల్లెపూల ధర కూడా ఇలాగే వుంది. మహారాష్ట్ర నుంచి దిగుమతి అయ్యే సెంట్ గులాబి (సెంటు వాసనతో వుండే ఎర్ర గు లాబి పూలు) ధరలు కూడా 150 రూపాయల వరకు పెరిగాయి.

## వారం - వర్జ్యం

**1-8-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పూర్ణిమ రా.12-35; ఉత్తరాషాఢ సా.04-54
వర్జ్యం రా.08-37 ల 10-06
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** రుణాలు చేయాల్సి వస్తుంది. ఆలోచనలు స్థిరంగా వుంటాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**కన్య:** క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. శుభ వార్తలు వింటారు.

**తుల:** విదేశీ వస్తువులు కొనుగోలు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాన్య ధన లాభం.

**కుంభం:** ఊహించని వార్తలు వింటారు. అకారణంగా ఆందోళన చెందుతారు.

**మీనం:** ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మళ్లీ భారీ వర్షాలు

>> 358.5 మిల్లీ మీటర్లు కాగా 57 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. జూన్ నుండి జూలై నెల వరకూ జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్ జిల్లాలో 528.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 802 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 525.9 మిల్లీ మీటర్లకు 711.1 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 477.5 మిల్లీ మీటర్లకు 635.4 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 475.1 మిల్లీ మీటర్లకు 853.2 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 433.9 మిల్లీ మీటర్లకు 748.3 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 434 మిల్లీ మీటర్లకు 731.2 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 454.2 మిల్లీ మీటర్లకు 678.1 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 476.5 మిల్లీ మీటర్లకు 858.4 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 467 మిల్లీ మీటర్లకు 678.1 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 392.8 మిల్లీ మీటర్లకు 655.7 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 427.5 మిల్లీ మీటర్లకు 847.7 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 416.1 మిల్లీ మీటర్లకు 764.7 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 367.7 మిల్లీ మీటర్లకు 686.7 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 357.8 మిల్లీ మీటర్లకు 657.8 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 395.6 మిల్లీ మీటర్లకు 608.7 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 314.3 మిల్లీ మీటర్లకు 542.5 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 336.2 మిల్లీ మీటర్లకు 622.6 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 291.9 మిల్లీ మీటర్లకు 609.1 మిల్లీ మీటర్లు, జనగామ్‌లో 345.8 మిల్లీ మీటర్లకు 678 మిల్లీ మీటర్లు, భువనగిరిలో 249.6 మిల్లీ మీటర్లకు 420 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 276.3 మిల్లీ మీటర్లకు 476.2 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 278.5 మిల్లీ మీటర్లకు 418 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 240.6 మిల్లీ మీటర్లకు 390.3 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 289.7 మిల్లీ మీటర్లకు 531.9 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 226.8 మిల్లీ మీటర్లకు 335.4 మిల్లీ మీటర్లు, గద్వాల్‌లో 190 మిల్లీ మీటర్లకు 260.1 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 219.7 మిల్లీ మీటర్లకు 332.7 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 204.9 మిల్లీ మీటర్లకు 234,8 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 212.1 మిల్లీ మీటర్లకు 240.6 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 275 మిల్లీ మీటర్లకు 349.2 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 374.1 మిల్లీ మీటర్లకు 464.1 మిల్లీ మీటర్లు, ములుగులో 565.6 మిల్లీ మీటర్లకు 841.6 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్‌లో 224 మిల్లీ మీటర్లకు 348.1 మిల్లీ మీటర్లు, నారాయణపేట్ జిల్లాల్లో సాధారణ వర్షపాతం 224 మిల్లీ మీటర్లకు 348.1 మిల్లీ మీటర్ల చొప్పున రికార్డయింది.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:31/07/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 454331
2nd Prize Rs.7000/- 14404
3rd Prize Rs.3500/-
04391 04888 14087 15444 34759
40478 57440 76998 92363 94459
4th Prize Rs.200/-
0203 0417 2086 2307 2962 5237 7271
8733 9286 9765
5th Prize Rs.100/-
0588 0712 0963 1541 3128 5255 5670
7649 8601 9295
6th Prize Rs.50/-
0087 1685 3185 4407 5933 7586 8929
0116 1883 3189 4471 6082 7633 9066
0131 1896 3308 4600 6100 7645 9219
0369 1935 3326 4610 6318 7724 9397
0517 2131 3378 4735 6419 7727 9590
0577 2199 3386 4751 6426 7810 9715
0610 2200 3438 4779 6669 7866 9750
0613 2275 3861 4866 6680 7902 9856
0707 2328 3870 4918 6766 8141 9934
0889 2355 3884 5092 6835 8142 9971
0979 2656 4077 5387 6892 8277
1226 2687 4200 5431 7096 8318
1264 3041 4211 5748 7487 8586
1434 3043 4321 5776 7537 8686
1613 3182 4325 5825 7561 8875

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 191472
2nd Prize Rs.7000/- 83008
3rd Prize Rs.3500/-
06427 27461 32834 43946 53931
54976 65350 81610 87108 87707
4th Prize Rs.200/-
0284 1620 3944 5449 6287 7169 7931
8582 9698 9920
5th Prize Rs.100/-
1565 2985 3056 3138 3384 3405 5237
5309 8142 8765
6th Prize Rs.50/-
0102 0954 2366 4034 5075 6455 8503
0258 1014 2455 4212 5430 6698 8577
0319 1032 2521 4313 5580 6835 8637
0353 1114 2554 4367 5659 6942 8809
0392 1175 2709 4372 5700 7016 8880
0486 1182 2739 4373 5928 7018 9015
0519 1200 2925 4384 5995 7105 9272
0659 1367 3036 4505 6078 7280 9429
0667 1720 3052 4510 6110 7534 9746
0704 1723 3341 4558 6169 7870 9784
0746 1898 3349 4743 6193 7921
0772 1971 3484 4800 6229 8148
0807 2111 3526 4880 6263 8336
0817 2237 3569 4934 6303 8396
0913 2317 3718 5046 6340 8493

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:31/07/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 716284
2nd Prize Rs.7000/- 47703
3rd Prize Rs.3500/-
16553 30881 31408 47805 56808
78192 80978 88713 91015 93415
4th Prize Rs.200/-
1415 1497 3031 4478 4605 5091 5793
6353 7272 8533
5th Prize Rs.100/-
0193 0247 0585 1858 3082 3496 3657
7522 9455 9721
6th Prize Rs.50/-
0095 1433 2502 3407 5604 7653 9167
0104 1527 2571 3512 5639 7666 9534
0146 1622 2662 3560 5926 7719 9538
0293 1634 2679 3662 6096 7745 9550
0309 1663 2706 3746 6134 7865 9555
0329 1733 2729 4052 6384 7884 9608
0344 1783 2829 4721 6391 7977 9788
0495 2042 2835 4938 6509 8232 9802
0598 2053 2881 5191 6561 8234 9829
0626 2140 3040 5329 6646 8572 9938
0922 2191 3095 5330 6705 8617
1086 2246 3257 5426 6789 8670
1109 2247 3311 5436 6844 8676
1192 2291 3362 5437 6893 8708
1248 2447 3373 5569 7443 8747

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 134446
2nd Prize Rs.7000/- 76948
3rd Prize Rs.3500/-
12636 25796 29288 30254 51375
55642 57980 61161 71486 88093
4th Prize Rs.200/-
0375 2020 2152 2397 3800 3963 5407
8552 8720 9572
5th Prize Rs.100/-
2740 5396 6049 7196 8688 9189 9482
9636 9889 9965
6th Prize Rs.50/-
0209 1343 3054 4841 6027 7127 9118
0212 1390 3090 4891 6108 7153 9121
0291 1399 3204 5046 6130 7167 9131
0315 1421 3284 5088 6336 7366 9465
0349 1554 3360 5125 6482 7445 9531
0410 1877 3380 5165 6526 7499 9605
0441 2150 3726 5236 6656 7814 9671
0566 2310 3916 5273 6694 8147 9690
0569 2438 3983 5442 6703 8238 9924
0667 2554 4035 5630 6763 8264 9969
0763 2852 4058 5633 6847 8330
0764 2937 4268 5703 6857 8367
0897 2956 4596 5779 6915 8395
1059 2977 4776 5820 6926 8829
1198 2991 4787 5920 7053 8917

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:31/07/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 475938
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
07844 29176 33258 35384 45513
46343 58412 68357 88063 94945
4th Prize Rs.200/-
0077 2024 4645 4877 4932 5560 6682
6738 6865 9098
5th Prize Rs.100/-
0352 1810 2361 2824 3675 8223 8957
9665 9869 9958
6th Prize Rs.50/-
0026 2169 3144 5416 6671 8198 9395
0110 2226 3249 5424 6897 8213 9401
0327 2229 3254 5601 6908 8266 9431
0407 2254 3394 5624 6926 8337 9457
0648 2271 3460 5724 7351 8436 9632
0738 2306 3607 5736 7384 8516 9699
1338 2370 3680 5832 7459 8779 9733
1500 2405 3705 5861 7564 8787 9844
1599 2486 4237 5932 7573 8796 9858
1634 2497 4709 6178 7757 8815 9889
1705 2537 4720 6282 7813 8943
1734 2656 4901 6549 7820 9084
1825 2725 5007 6615 7970 9255
1915 2830 5201 6627 8112 9286
2167 3037 5362 6637 8149 9305

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 371649
2nd Prize Rs.7000/- 21554
3rd Prize Rs.3500/-
10077 21613 40937 49471 61947
78605 80342 85552 87888 89227
4th Prize Rs.200/-
0205 2519 3201 3394 3952 4931 5601
6121 7172 8660
5th Prize Rs.100/-
0545 0823 0920 1490 1803 2112 3007
3109 4512 7249
6th Prize Rs.50/-
0023 1898 3008 4479 6235 7419 9253
0128 1919 3076 4545 6321 7560 9365
0130 1951 3111 4555 6385 7679 9489
0179 1993 3227 4643 6440 7691 9527
0327 2074 3256 4841 6484 7699 9580
0418 2092 3279 4960 6508 7913 9586
0668 2093 3367 5382 6550 8141 9687
0757 2095 3823 5395 6566 8200 9748
0886 2113 3882 5498 6759 8221 9800
1121 2154 3977 5692 6840 8720 9957
1183 2442 4011 5697 6958 8781
1240 2805 4023 5768 7062 9044
1243 2864 4103 5819 7127 9106
1707 2988 4269 6105 7257 9146
1765 3004 4285 6162 7287 9203

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:31/07/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 446682
2nd Prize Rs.7000/- 25649
3rd Prize Rs.3500/-
04178 12953 29320 47305 55995
61931 81016 87970 88469 90619
4th Prize Rs.200/-
2160 3717 4377 4457 6912 7921 8031
8149 9564 9680
5th Prize Rs.100/-
0112 0626 3615 3825 4722 5837 7422
8615 8620 9812
6th Prize Rs.50/-
0150 1784 2836 4419 5827 7623 9022
0453 2079 2843 4436 6095 7764 9044
0490 2248 3000 4498 6194 7766 9123
0554 2284 3006 4519 6227 7964 9342
0573 2318 3015 4532 6318 8078 9549
0926 2354 3142 4670 6338 8107 9565
1158 2409 3163 4837 6629 8122 9585
1220 2553 3375 4987 6874 8180 9867
1291 2564 3474 5178 7000 8393 9880
1293 2597 3511 5253 7019 8499 9906
1344 2637 3647 5511 7057 8505
1405 2696 3847 5536 7121 8573
1503 2750 3947 5574 7457 8600
1564 2782 4149 5697 7563 8660
1567 2786 4242 5800 7600 8867

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 625801
2nd Prize Rs.7000/- 34026
3rd Prize Rs.3500/-
08011 10913 12365 15195 39086
40592 57534 88181 91185 94844
4th Prize Rs.200/-
0416 1196 2433 3218 4473 6447 7538
8333 9584 9667
5th Prize Rs.100/-
0223 0411 1036 3809 6871 8351 8668
8867 9805 9969
6th Prize Rs.50/-
0005 1334 3060 4583 5556 7019 9006
0039 1373 3062 4630 5641 7085 9024
0130 1380 3481 4642 5664 7096 9152
0170 1423 3542 4705 5784 7115 9233
0177 1536 3594 4930 5875 7630 9434
0216 1555 3699 4933 6000 7702 9439
0322 1622 3921 4988 6182 7802 9679
0400 1695 4050 5063 6240 7830 9869
0537 1873 4265 5085 6611 7875 9946
0688 2159 4269 5099 6647 8122 9984
0799 2438 4346 5227 6741 8138
0971 2859 4386 5242 6744 8629
1046 2873 4466 5300 6782 8637
1231 2972 4549 5369 6910 8670
1240 3028 4568 5531 6968 8848

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:31/07/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 157598
2nd Prize Rs.7000/- 48219
3rd Prize Rs.3500/-
25058 30763 38656 51316 52743
72013 80273 82895 90561 99661
4th Prize Rs.200/-
0469 0691 2133 3427 4066 5325 6318
7075 7735 9463
5th Prize Rs.100/-
0575 0718 3226 4942 5015 5173 5417
5494 6078 9794
6th Prize Rs.50/-
0022 1291 3343 4687 6240 7647 9364
0057 1450 3349 4699 6265 7673 9372
0186 1720 3434 4735 6270 7787 9622
0240 1821 3444 4855 6509 7933 9641
0263 1877 3834 4858 6797 8077 9655
0309 1994 3961 5026 6826 8249 9704
0533 2057 4119 5062 7071 8317 9765
0592 2061 4130 5277 7104 8530 9771
0659 2311 4216 5390 7164 8723 9890
0727 2463 4351 5438 7212 8928 9994
0781 2587 4398 5614 7357 9051
0811 2694 4547 5632 7423 9062
0905 2782 4599 5789 7439 9183
1039 2872 4613 5909 7478 9253
1053 3320 4674 5957 7589 9313

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 178500
2nd Prize Rs.7000/- 62186
3rd Prize Rs.3500/-
09619 34663 37740 40956 53723
74169 84550 88732 89952 99925
4th Prize Rs.200/-
1526 2405 4115 4362 4463 6071 7726
7863 8834 9133
5th Prize Rs.100/-
2087 5046 5516 6078 7670 7949 8771
8935 9030 9791
6th Prize Rs.50/-
0001 1686 2652 4181 6142 7313 8474
0209 1749 2653 4618 6173 7332 8635
0338 1859 2804 4632 6180 7404 8724
0409 1978 2930 4704 6300 7596 8809
0412 1983 2943 4787 6331 7648 9179
0659 2156 3132 5148 6477 7713 9230
0750 2174 3328 5240 6587 7748 9326
0924 2237 3331 5329 6710 7939 9394
0941 2305 3392 5428 6716 8021 9605
0972 2325 3575 5496 6784 8079 9617
1018 2335 3630 5500 6787 8082
1145 2443 3776 5599 6813 8094
1483 2444 3829 5813 6947 8165
1513 2445 3986 6004 6967 8286
1599 2451 4079 6014 7280 8470

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:31/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 315500
2nd Prize Rs.7000/- 72925
3rd Prize Rs.3500/-
15609 26891 37436 37603 48177
59283 61623 72411 83945 94842
4th Prize Rs.200/-
0353 1630 2070 2620 3478 4888 5781
6815 9299 9878
5th Prize Rs.100/-
0474 0831 2011 2470 3349 4745 4834
7117 7354 8501
6th Prize Rs.50/-
0112 1033 2017 3766 5376 6766 8598
0118 1069 2089 3824 5401 6960 8731
0129 1300 2127 3845 5506 7012 9231
0379 1336 2139 3960 5508 7199 9310
0395 1341 2216 3997 5538 7308 9502
0400 1381 2248 4046 5800 7336 9636
0509 1395 2281 4167 5883 7404 9802
0587 1455 2398 4406 6303 7622 9830
0615 1501 2606 4452 6364 7777 9900
0625 1514 2640 4692 6505 8022 9941
0629 1534 2754 4884 6518 8188
0654 1610 2846 5036 6592 8208
0756 1866 3179 5048 6658 8344
0995 1893 3600 5104 6730 8433
1000 1976 3616 5366 6754 8446

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 558448
2nd Prize Rs.7000/- 71706
3rd Prize Rs.3500/-
14603 25898 36702 47619 47887
58956 69261 71351 82475 93533
4th Prize Rs.200/-
1100 2395 2682 3230 4471 6738 7441
8409 8672 9413
5th Prize Rs.100/-
0309 1464 2890 4344 4498 5589 6620
7213 7309 8870
6th Prize Rs.50/-
0094 0970 2243 3725 5195 7281 9026
0273 1046 2612 3858 5664 7376 9176
0281 1047 2616 3958 5675 7425 9278
0406 1269 2618 4036 5739 7442 9283
0511 1353 2867 4047 6218 7616 9322
0540 1406 2876 4145 6267 7649 9345
0618 1409 2909 4365 6316 7690 9371
0660 1571 3062 4495 6330 8168 9450
0698 1638 3144 4552 6457 8263 9538
0785 1654 3193 4558 6528 8269 9757
0840 1859 3399 4735 6587 8424
0866 1908 3486 4769 6643 8740
0891 1999 3518 4869 6856 8893
0918 2018 3607 4916 7212 8918
0919 2154 3641 5123 7221 8929

వార్త

రాజకీయాలను మరొక రూపంలో కొనసాగించడమే యుద్ధం.

-కార్ల్‌వాన్ క్లాస్‌లిట్జ్

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?


మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం,ఆ తర్వాత మరిచిపోవడం లేక మరిచిపోయినట్లుగా నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. మొన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతిచెందారు. వాహనాలు నడిపేవారు, వాహనాల్లో ఉన్నవారే కాదు రోడ్డుపక్క నడిచిపోతున్న వారిపై కూడా వాహనాలు దూసుకుపోయి ప్రాణాలు హరిస్తున్నాయి. బొల్లారం కంటోన్మెంట్ పార్క్‌లో వాకింగ్ ముగించుకొని రోడ్డు దాటుతున్న సమయంలో అత్యంత వేగంగా వచ్చిన స్పోర్ట్స్ బైక్ ఢీకొనడంతో రాధిక, బాలమణి అనే ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఇక శామీర్‌పేట్ దగ్గర తమ్ముడిని హాస్టల్‌లో చేర్చేందుకు బైక్‌పైతీసుకువెళ్తుండగా జరిగిన ప్రమాదంలో అన్నదమ్ములు ఇద్దరూ మరణించారు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో వెనుక నుంచి వచ్చి కారు ఢీకొనడంతో మోటార్‌సైకిల్‌పై ఉన్న యువకుడు ఇరవై మీటర్ల దూరం ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. దేశంలోనే ప్రమాదాల్లో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. రక్తసిక్తం కాని రోజులే లేవని చెప్పొచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తుల్లో వెలుగు చూస్తున్నది. రహదారి భద్రతలో వేగం కన్నా ప్రాణం మిన్న అనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. మరోకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలతో రూపొందిస్తున్నారు. మరొకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అతిక్రమించిన వారినిముక్కుపిండి జరిమానా వసూలు చేస్తున్నారు. ఇంకొకపక్క కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా రోజుకు సరాసరి పదకొండువందల ముప్పై రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా నాలుగువందల ఇరవై మందికిపైగా మరణిస్తున్నారు. ఈ రహదారుల ప్రమాదాలపై దృష్టిపెట్టిన కేంద్రం 2024 కల్లా ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాల్లో యాభైశాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించింది. కానీ తగ్గడం అటుంచి యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. 2016లో నాలుగు లక్షల ఎనభైవేల రోడ్డు ప్రమాదాలు జరగ్గా, లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోయారు. 2021 నాటికి ప్రమాదాల సంఖ్య నాలుగు లక్షల పన్నెండువేలకు తగ్గినా మరణించేవారి సంఖ్య లక్షా యాభైమూడువేలకు దాటింది. అన్నింటికంటే ఈ ప్రమాదాల్లో మరణించేవారిలో దాదాపు డెబ్బైశాతం పద్దెనిమిది నుంచి నలభైఐదు యేళ్లలోపువారే. అంతేకాదు పేద, దిగువ తరగతి వర్గాల వారే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇక క్షతగాత్రులైన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుంది. వైద్యఖర్చుల కోసం అప్పుల సుడిగుండంలో చిక్కుకుపోతున్నారు. ప్రపంచంలోని మోటారువాహనాల్లో భారత్‌లో ఉన్నది కేవలం రెండుశాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండుశాతం భారత్‌లోనే జరగడం ఆందోళన కలిగిస్తున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడమే కాదు అమలు చేయడంలో తీసుకున్న చర్యల కారణంగా కొంతవరకు ప్రమాదాలను నియంత్రించగలుగుతున్నారు. ఈ ప్రమాదాల్లో మరణించినవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసివెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణంచేస్తూ ప్రమాదాలకు గురై ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథశవాలుగా మిగిలిపోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణాలు ఎన్నో ఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అయినా ఆదాయం ఆశలో మద్యాన్ని వదలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండే విధంగా మద్యంషాపులు పెట్టించి ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

## ప్రజావాక్కు



### బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు తగదు!

కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సిఎంసభకు విద్యార్థులను తరలించడంపై సంబంధిత అధికారులకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీచేస్తే మంత్రి బొత్స సత్యనారాయణ పిల్లలు, తల్లిదండ్రులు కాకుండా నటులు వస్తారా అని ప్రశ్నించడం కోర్టు తీర్పుని అపహాస్యం చేయడమే. ఎవరైనా స్వచ్ఛందంగా వస్తే అది వేరే విషయం. సిఎం సభలకు ప్రతి ఒక్కరినీ బలవంతంగా తరలిస్తున్నారు. అలా వచ్చిన వారు ఎండలో, వానలో గంటల తరబడి నిరీక్షించడం మంత్రిగారికి సబబుగా అనిపిస్తుందా? ఎండలకు తాళలేక విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన వార్తలు వింటున్నాం! మంత్రుల కుటుంబ సభ్యులను ఆ విధంగా సభలకు తీసుకువస్తారా?న్యాయస్థానం సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషించే తీర్పు ఇస్తే తీర్పు స్ఫూర్తిని అర్థం చేసుకోకుండా అగౌరవపరచడం, ఆపై వ్యంగ్యవాఖ్యలు చేయడం అధికార దురహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెట్టింగ్‌లకు బానిసలవుతున్న యువత

నేడు యువత సామాజిక మాధ్యమాలబారిన పడి విలువైన భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింతఉత్సాహం చూపిస్తారు.తరువాత పందేల్లో వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. దీనివల్ల జీవితాలను నాశనం చేసుకున్నవారు ఉన్నారు. కనుక యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇక లావాదేవీలు పారదర్శకం

గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15నుంచి నగదురహిత చెల్లింపులు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్ను,కొళాయి పన్ను, భవనాల అద్దెలు, భవన నిర్మాణ అనుమతి ఫీజులు తదితర చెల్లింపులన్నీ తప్పనిసరిగా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పేరుపై ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాను ఫోన్‌పే, గూగుల్‌పేకు అనుసంధానం చేసి లావాదేవీలకుఅవకాశం కల్పిస్తారు. క్యూఆర్ కోడ్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చు. దీంతో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్టపడి లావాదేవీలు పారదర్శకంగా జరుగుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్‌బియ్యం ఇచ్చేవారిని, తాము సన్న బియ్యంఇస్తామనిచెప్పి,మరలమాట మార్చినాణ్యతగల బియ్యం ఇస్తామని చట్టసభలో ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యం వస్తున్నాయి.అయితే రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వారు పక్కదారిపట్టే అవకాశమే లేదని అంటుంటే సదరు మంత్రి గతంలోనూ రేషన్ మాఫియా ఉందని పరోక్షంగా పక్కదారి పడుతున్న వైనాన్నిఒప్పుకుంటున్నారు.ఇంకా వాస్తవాలు రాసిన పత్రికలపై అక్కసు వెళ్లగక్కడం దేనికి? పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపైచర్యలుతీసుకొనిమంత్రితననిజాయితీని నిరూపించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసిజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలుతీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం.సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగినవారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్తభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### లీడర్లు.. క్యాడర్లు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ఓటు హక్కుద్వారా ప్రతి ఐదుసంవత్సరాలకు ఒకసారి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయి.కొంతమంది లీడర్లు తనను నమ్ముకున్న కార్యకర్తలను ఎలాంటి కష్టంఆర్థిక,సామాజిక, రాజకీయ కుటుంబపరమైన ఎలాంటి అవసరం వచ్చినా ఆపదలో ఉన్నా అందుబాటులో ఉండి పిలిస్తే పలికే విధంగాకార్యకర్తలైన క్యాడర్లను కాపాడుకోవడం జరుగుతుంది.కొందరు లీడర్లు ఆపదమొక్కుల వలె అవసరం వచ్చినప్పుడు మాత్రమే కార్యకర్తలను కలవడం, పలకరించడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన దేశంలో మహిళలకు గౌరవం ఇదేనా?

మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడినవారిని చట్టాల కొరడా ఝుళిపిస్తూ కఠినదండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకువెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగు తుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి.



మేకిరి దామోదర్

మనదేశంలో మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన అమానవీయ సంఘటన భారతదేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నారు. అంతేకాకుండా గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం మంటల మారణహోమంలో అట్టుడికిపోతుంది. అక్కడ శాంతి భద్రతలకు స్థానం లేకుండాపోయింది. పాలనా యంత్రాంగం దాడులను అడ్డుకోకపోగా, వాటికి ఆజ్యం పోసేలా వ్యవహరిస్తుందని వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా పాలక, ప్రతిపక్షాలు పట్టువిడుపులతో సమన్వయం పాటించి విలువైన కాలాన్ని వృథాచేయకుండా పై సంఘటనపై చర్చకు పట్టుబడుతూనే ప్రజాధనం, ప్రజాచట్టాల కోసం చర్చను చేపట్టాలి. చట్టాలు కావలసిన ఎన్నో బిల్లులపై చర్చలు జరపాల్సి ఉంది. లేదంటే మెజార్టీ బలంతో చివరి సమయంలో ఆ బిల్లులను చట్టాలుగా ఆమోదించుకునే అవకాశం అధికార పక్షానికి ఉంది. ప్రస్తుతం మణిపూర్ సంఘటనపై సానుకూల దృక్పథంతో ముగింపు పలికి, అతి ప్రధానమైన బిల్లులు, చట్టాలు కాబోతున్న వాటిపై చర్చ జరగాలి. భారత ప్రజానీకం వినాలి. చూడాలి. పార్లమెంట్ కాలాన్ని పెంచైనా చర్చలు జరగాలి. ముఖ్యంగా ఈ మణిపూర్ సంఘటన తీవ్రత దృష్ట్యా మహిళారిజర్వేషన్ బిల్లుఅయినా చట్టంగా రూపొందించి రాబోయే ఎన్నికల్లో వారు అధికార పగ్గాలు చేపట్టే విధంగా ఈ పార్లమెంటు ముందుకు పోవాల్సి ఉంది. లేదంటే అన్ని పార్టీలు కూడబలుక్కోని ఎర్రగురివింద నీతితో పురుషాధిక్యత అవలంభిస్తున్నట్లే. మనదేశంలో మహిళలపై వివక్ష ఒక్క మణిపూర్‌లోనే కాకుండా అనేక చోట్ల ఇలాంటి సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ అమానుష సంఘటనలను కట్టడి చేయవలసిన అవసరంఎంతైనా ఉంది. ఈ మధ్య ఒక చోట 'మనిషిపై అమానుషంగా మూత్రవిసర్జన చేసిన సంఘటన' చూశాం.ఇంకొన్ని చోట్ల మనుషులు ఒకరినొకరు హత్యలు, అమానవీయ సంఘటనలు దుర్మార్గాలు చూస్తుంటే విచక్షణ గల మనిషిలో ఇంతదురాశ, స్వార్థం, లింగ వివక్ష, విశృంఖలత్వం చూస్తుంటే ఆధునికకాలంలో ఆటవిక ఘటనలను తలపిస్తున్నాయి. ఈ సృష్టిలోని చెట్టు,పుట్ట, ప్రతిప్రాణి క్రూర జంతువు సైతం వారి జాతులను చంపుకోవు.ఒక దానికి ఇంకొకటి సహకరించుకుంటూ మనిషి మనుగడకు తోడ్పడుతాయి. ఎందుకోఏమోకానీ చట్టం, న్యాయం దృష్టిలో మనిషి జంతువు కాకపోయినా అన్నిజంతువుల కన్నా క్రూరమైన వాడుగా 'మనిషి'ని నిత్యం జరిగే దుర్ఘటనలు, దుర్మార్గాలు రూఢీ చేస్తున్నాయి. సృష్టిలో ఎంతో విజ్ఞానవంతుడై మురిసిపోయేంత అద్భుతమైన విచక్షణగల మనిషి ఇంత దారుణంగా ఈ దుర్మార్గాలకు, అరాచక చర్యలకు ఒడిగట్టడం ఎంతైనా క్షమించరాని చర్యలే. మనదేశంలో ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలు వారి పరిరక్షణార్థం ప్రజా పాలకులను ఎన్నుకొని పాలన సాగిస్తారు. చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయశాఖ, నాలుగవ స్తంభమైన పత్రిక స్వేచ్ఛల ఉమ్మడి కృషితో సంక్షేమంబాటలో, ప్రజలను అభివృద్ధి పరుస్తూ, శ్రేయోరాజ్యంగా పాలించుకోవాల్సి ఉంది. కానీ నేడు మనదేశంలో వివిధరాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బలహీనులు, అభాగ్యులపై, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దోపిడీ, దుర్మార్గాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మానవ సృష్టికి



మూలమైన మహిళలపై దేశవ్యాప్తంగా గంటకు 49 దాష్టికాలు, రోజుకు 86 అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. పసిపిల్లల నుండి పండు ముదుసలివరకు బలవుతున్నారు. పాలకులు, అధికారులు ఎవరైనాసరే బాధ్యత వహించాల్సింది, రక్షణగా నివ్వాల్సింది ఆ ప్రజలకు మాత్రమే. అలాగే విధేయత చూపాల్సింది రాజ్యాంగానికి, చట్టాలకే కానీ నాయకులకు కాదు. అందుకు భిన్నంగా అధికార పక్షాలతో అంటకాగుతున్న పాలనా యంత్రాంగం సంకుచిత రాజకీయ ప్రయోజనాల సాధనలో నేతల చెప్పుచేతల్లో పనిముట్లుగా మారడంతోనే నేడీ దుస్థితి దాపురిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నేటి దేశ కాలమాన పరిస్థితుల దృష్ట్యా నిజాయితీ, విశ్వసనీయత, చిత్తశుద్ధి కలిగిన ఉన్నతాధికారులు, న్యాయవ్యవస్థ, ప్రజలకోసం స్వేచ్ఛనుపొందిన నాలుగో స్తంభమైన మీడియా రాజ్యాంగం కలిపించిన స్వయం ప్రతిపత్తితో సామాన్యులకు వెన్నుదన్నుగా నిలిస్తేనే సామాజికఅభ్యున్నతి, స్వేచ్ఛ, సమానత్వం, పౌరహక్కులు రక్షించబడతాయి. అప్పుడే సమాజం శాంతి సౌభాగ్యాలతో ముందుకు సాగుతుంది. దీనిని సాధించాల్సిన పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ ద్వంద్వనీతిని అవలంబిస్తే ప్రజాస్వామ్య పాలనకు గడ్డుకాలం రాబోతున్నదనిపిస్తుంది. ప్రపంచ దేశాలలో మనదేశానికి ఉన్న ప్రతిష్ఠ ప్రత్యేకమైనది. మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగించడాన్ని మానవ జాతికే అవమానంగా భావించాలి. గత సంవత్సరం లింగపరమైన అసమానతల సూచీలో ప్రపంచంలోనే146 దేశాలకుగాను ఇండియాకు 135వస్థానం దక్కింది. ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగ,జీవనోపాధి కల్పన అంశాల్లో ఇంకా దిగజారి అధ్వాన్నంగా 143వస్థానంలో ఉంది. మహిళను శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలి.ఇంట్లో విద్యాభ్యాసంలో నైతిక విలువలను విత్తనాలుగా నాటినప్పుడే ఆడ,మగ అనే తేడా లేకుండా వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదులుపడతాయి. పూర్వం రాజారామ్‌మోహన్ రాయ్, సావిత్రిబాయి ఫూలే, కందుకూరి వీరేశలింగం లాంటి సంఘసంస్కర్తల త్యాగాల మూలంగా మహిళా దురాచారాలు నిర్మూలించబడినాయి. ఆ తర్వాత స్వాతంత్ర్య అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలు స్త్రీ, పురుష సమానత్వ భావనకు ప్రాధాన్యమిచ్చారు. స్త్రీల జీవన ప్రమాణాలే భారత జాతి అభ్యున్నతికి గీటురాళ్లని తొలి ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. సావిత్రిబాయి ఫూలే స్త్రీ స్వేచ్ఛే మానవ హక్కులని పోరాడారు. అంబేద్కర్ మహిళా హక్కుల కోసం తన పదవినే త్యాగం చేశారు. మహాత్మాగాంధీ అర్ధరాత్రి మగువ నడిస్తే అదే స్వాతంత్ర్యం అన్నారు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన 'కోతి నీతి కథ' వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.ఎంతో ముందుచూపుతో ఆ ప్రముఖులు మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శించారేమో అనిపిస్తుంది. స్త్రీ లేనిది సృష్టి లేదు' అంటూనే లింగ దుర్విచక్షణ విద్యావంతుల్లో సైతం కొనసాగుతోంది. ఇంకా ఈ సమాజం ఆడపిల్లని తెలియగానే గర్భస్థ శిశువును పిండ దశలోనే చిదిమివేసి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. అలా మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛండీఘడ్ లాంటి చోట్ల ఎడాపెడా జరుగుతున్నాయి. లింగ వివక్ష వేధింపులు తాళలేక చనిపోతున్న చివరి అమ్మాయిని నేనే కావాలని, కారణం చెప్పమంటే భయంగా ఉందనే ఆర్తనాదాలు మళ్లీ మళ్లీ పునరావృతం కారాదు. దేశాన్ని మాతగా భావించే భారతీయుల్లారా మహిళలను శృంగార దృష్టితో చూస్తూ హింసించాలని ఉన్న చీడపీడను మన సుల్లోంచి కడిగేయండి. మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడిన వారిని చట్టాల కొరడా ఝుళిపిస్తూ కఠిన దండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకు వెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగుతుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి. ●

# ప్రజాస్వామ్య విలువలు బతికి ఉన్నాయా?

విదురవాణి

ఈ దేశం ఎటుపోతున్నది? అని ఎవరో వాపోతున్నప్పుడు 'దేశం ఎటూ పోవట్లేదు. మనుషులే దారి తప్పి అటూయిటూ వెళ్తూ ఆగమాగమవుతున్నారు అని మరొకరు తెలివిగా జవాబిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయం అవసరం లేదుకానీ అందరి అభిప్రాయాలకూ గౌరవంతో పాటు ఆదరణ ఉండాలి. ఆ సూత్రాన్ని ఆమోదించలేకపోతే పాలకులు నిరంకుశులుగా మారుతున్నట్లే లెక్క. రాజ్యాధికారం దక్కినవారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు విలువను ఇవ్వటమేలకాకుండా, ఎక్కు వ మంది వల్ల అది దక్కింది కాబట్టి వారితోపాటు మిగతా వారికి కూడా ప్రాముఖ్యతను సమస్యల విలువలను బట్టి ఇవ్వక తప్పదు! దురదృష్టవశాత్తు ఈ అభిప్రాయానికి కాలం చెల్లినట్లు కనపడుతున్నది. లేకపోతే ఎన్నికలు కాగానే గెలిచిన వారూ, గెలవనివారూ మరో ఎన్నికల్లో గెలవటానికి తాపత్రయపడే క్రమంలో ప్రజల సమస్యలను గాలికివదిలేసి నేనూ- నా ఎన్నికే- అన్నరీతిలో ప్రవర్తించడం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన కొంత మందికి అత్యంత జుగుప్సాకరంగా ఉండటంలో వింతేమీలేదు. ప్రధానమంత్రి అత్యంత ప్రాధాన్యత కలిగిన మణిపూర్ అంశంపై పార్లమెంటులో సమాధానం ఇవ్వడానికి సిద్ధపడకపోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాసినట్లే! అదే విధంగా గెలవలేని అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో ప్రధాన మంత్రిని ఆ విషయంపై మాట్లాడించడానికి విపక్షాలు ఒత్తిడి తేవాలనుకోవడమూ అర్థరహితమే! ప్రజాస్వామ్య పద్ధతులనూ, మార్గాలనూ అందరూ మర్చిపోయారు.అయోమయం అస్తవ్యస్తం అన్నట్లుగా ఉంది దేశంలోని అందరి పరిస్థితి! అడిగినా, అడగకపోయినా ప్రజలకు ఉచితంగా ఏదో రూపంలో డబ్బులు పంచి పెట్టి సంక్షేమం అనే పేరు పాలకులు పెట్టడం రివాజు అయిపోయింది. ప్రభుత్వాలు, సామాన్యులకంటే ఎక్కువ అప్పులు చేస్తూ (సగటుమనిషి అప్పుల కంటే) సంక్షోభం దిశగా అడుగులేస్తున్నాయి.ఎలక్షన్ల ముందు పాతికో పరకో ఓటు కోసం ఓటర్లు ఒకప్పుడు ఆశపడేవారు. ఇప్పుడు ఎలక్షన్లు కాగానే వచ్చే ఎలక్షన్ల వరకు డబ్బులు తమ ఖాతాలలో (కొన్నయినా) జమ అవుతాయా లేదా అని చూసుకోవడానికి అలవాటుపడ్తున్నారు. కూర్చున్న చెట్టుకొమ్మ నరుక్కుంటున్న పరిస్థితి ఏర్పడుతున్నది. రోజూ వాద,ప్రతివాదాలతో పాలకులూ, విపక్షాలూ కాలం గడుపుతూ భాషలను తీర్చిదిద్దుతున్నారు. రాబోయే తరాలవారు 'ఓహో ఇదా మన భాషా సోయగం- సొగసూ' అనుకునే ప్రమాదం ఉందని పాతతరం వారు భావిస్తున్నారు. కానీ జనం కొత్త రకం వినోదాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నారు. మాటవరుసకు కొన్ని సమస్యలు.పెట్రోల్- డీజిల్ ధరల పెరుగుదలనూ, నిత్యావసర వస్తువుల ధరలనూ దేనినీ సగటు మనిషి పట్టించుకోవడం కానీ ప్రొటెస్టు చేయడం కానీ, రోడ్ల మీదికి రావడం గానీ పెద్దగా చేయడం లేదు. క్రమశిక్షణను ఆ విధంగా వారు సాధిస్తున్నారు.ఆశ్చర్యకరంగా మేధావులు కుశాగ్ర బుద్ధిజీవులూ, రెబెల్స్ ఎవరూ కనీసం జనం కోసమైనా కోపతాపాలను ప్రదర్శించడం లేదు. ప్రభుత్వం మూడ్‌నూ, హెచ్చరికలనూ భయంతో గమనించి ఊరుకుంటున్నారా? లేక కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకన్నట్లుగా ప్రజల ప్రవర్తనను పరిగణనలోకి తీసుకొని ఆ విధంగా ఉంటున్నారా? తేల్చుకోలేని విషయం! వరదలూ, వర్షాలూ, ప్రాణనష్టాలూ, పంటల నష్టాలూ ఏవీ ప్రజలను గానీ ప్రభుత్వాలను గాని ఇబ్బంది పెడుతున్న సూచనలు ఎక్కడా కనపడటం లేదు. విపరీత పరిస్థితులు సాధారణం అన్న రీతిలో సంయమనంతో ఉంటున్నారో నటిస్తున్నారో తెలియని పరిస్థితి. కురుక్షేత్ర యుద్ధం జరగకమునుపు ధృతరాష్ట్ర దుర్యోధనాదులకు విదురుడు నెత్తీనోరూ బాదుకొని యుద్ధం వద్దు అని అనేక కష్టనష్టాలను ఏకరువు పెట్టినా పట్టించుకోకుండా యుద్ధం అనివార్యం అన్న దిశగా పరిస్థితులను మళ్లించారు. లౌక్యంగా కృష్ణుడు రాయబారం నడిపి కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లుగా చేశాడు. ఏతావాతా రాబోయే తరాలకు భగవద్గీత గ్రంథాన్ని ప్రసాదించి అన్ని జబ్బులకూ, సుకబేది హల్వాలా సకల సమస్యలకు పరిష్కారమార్గాలను చూపించాడు. ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభ నడవని పరిస్థితి కానీ అందులోని ప్రతినిధులకు ఎన్నికలు అనివార్యం అన్నట్లుగా ప్రభుత్వ పక్షాలూ, పాలకపక్షాలూ వ్యవహరిస్తున్నాయి. ప్రజల సభలు ప్రజల బాగోగుల చూడటానికి, వారి జీవితాలు బాగు చేయడానికి అని మాట వరుసకు అంటున్నాయి. కానీ చేతల్లో చూపించడం లేదు. విద్య, వైద్యం వంటివి ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తుల నేపథ్యంగా సమర్పించి మెరుగైన జీవితాన్ని అందిస్తున్నామని దండోరా వేసుకుంటున్నాయి. ప్రజలు నిజమే కాబోలు అని వాటికే అలవాటుపడుతూ ఖరీదైన జీవితాలను అనుభవిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసేది ప్రతిదీ తప్పే! ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్షాలు వేసిన బాటలోనే నడుస్తూ ఎప్పటికి ఏది లాభమో అదే చేయడం ప్రజలకు, వింతగా అన్పించినా, బయటకు ఆ భావజాలాన్ని ప్రదర్శించడం లేదు. మా చేతిలోని బ్రహ్మాస్త్రాన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం. చూస్కోండి మా తడాఖా అంటున్నారు. కానీ ఉప్పు ఉప్పదనం కోల్పోయిన తరువాత ఎవరు మాత్రం ఏం చేయగలరు? యథారాజా తథా ప్రజా!. ●

# 'జమిలి' భ్రమలు తొలగినట్లేనా?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశం, విభిన్న సంస్కృతులు, ఆచారాలు, కట్టుబాట్లు విభిన్న జాతులు, కులాలు ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం. భిన్నత్వంలో ఏకత్వం అనే అంశం ప్రపంచ దేశాలలో ప్రాచుర్యం పొందింది.75 సంవత్సరాల కాలంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే ప్రచారం ఊపందుకుంది. 2016 నుండి ఒకేజాతి ఒకే ఎన్నిక అంటూ ప్రతిపాదించిన సంగతి విదితమే. ఆలోచన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అనుభవజ్ఞులు మొత్తుకున్నా ఊదరగొట్టడం మానలేదు. పైగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల సత్వర ఆర్థిక పురోగతి, సుస్థిర పాలన సుసాధ్యమవుతుందని నవంబర్ 2020లో జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని గట్టిగా నొక్కి వక్కాణించారు. విధాన సభకు, స్థానిక పంచాయతీలకు కూడా ఒకేసారి జరిగితే సత్ఫలితాలు ఉంటాయని హితబోధ చేశారు. పార్లమెంటులోనూ, ప్రజల్లోనూ ఎన్నికల సంస్కరణల విషయమై విలువైన, వివేకవంతమైన చర్చ జరగకుండా రాజ్యాంగ సంస్థలు ఆ ప్రతిపాదన పట్ల సానుకూలత చూపితే అది తప్పుడు సంకేతం పోయేది. ఎన్డీయేలో ఉన్న చిన్న,చితక 38 పార్టీలు కూడా అంగీకరిస్తాయని భావించలేదు. లోక్‌సభ, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కలలుకన్న ప్రధాని మోడీకి ఆయన ప్రభుత్వమే మొండిచెయ్యి చూపింది. పార్లమెంట్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సాధ్యం కాదని తేల్చిచెప్పారు. జమిలి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలుగా కొనసాగుతాయని గ్యారెంటీ ఇవ్వగలరా? దాని కోసం సవరణ చేస్తారా? ఇందిరా గాంధీ నుంచి నరేంద్రమోడీ వరకు ప్రభుత్వాలను అస్థిరపర్చిన చరిత్రే కదా? అందుకే జమిలి ఎన్నికల విషయంలో జబ్బలు జారేసింది. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఆర్థిక భారం కంటే కూడా భవిష్యత్ గెలుపు, ఓటములపై అపనమ్మకం కారణమైంది. వాస్తవానికి ఎన్నికలు కొన్ని రాష్ట్రాల్లో జరిగే పరిణామంలో ముందుగా వచ్చిన ఎన్నికల ఫలితాల ప్రభావం,రాష్ట్రాలలోని ప్రభుత్వాల పనితీరు, అప్పుడు జరిగే ఎన్నికల్లో కొంత ప్రభావం చూపుతాయనేది యథార్థం. భారతదేశంలో 1970 నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఇందిరా హత్యానంతరం మినహా, రాజీవ్ గాంధీ మరణానంతరం వరకు కొనసాగింది సంకీర్ణ సంగమమే. అలాంటిది 1984లో రెండు సీట్లు ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో 2014లో జరిగిన




సార్వత్రిక ఎన్నికల్లో అధికారం దక్కించుకుంటామనే నమ్మకం లేదు. ఓటర్ల మనోభావాలను పసికట్టలేదు. ఫలితాల తర్వాత బిత్తరపోయింది. అప్పటికే యుపిఎ హయాంలో దశాబ్దం కాలం పాటు అనేక ఆర్థిక కుంభకోణాలు కుప్పలు, కుప్పలుగా బయటకు వచ్చాయి. ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంపట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిగా రబ్బర్‌స్టాంప్ అనే విమర్శ ఉంది. మొత్తంగా సోనియా గాంధీ చెప్పుచేతుల్లో వ్యవస్థ నిర్దిష్టమైఉండేది. దీని వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురైనారు. వేలాది కోట్ల 2జి స్కాం, బొగ్గు కుంభకోణాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం బహిర్గతం చేయడంతో ముక్త కాంగ్రెస్, ముక్త భారత్ నినాదం బిజెపికి కలిసివచ్చింది. జమిలి ఎన్నికలతో లబ్ధి పొందాలనే కోరిక నెరవేరలేదు కానీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లకు ఏమి కావాలి?ఏమిచెప్పితే జనం నమ్ముతారనేది బాగా తెలుసు సుస్పష్టమైన ఆలోచనను ఒంటబట్టించుకొని, మత విద్వేషాలను రెచ్చగొట్టి 303 సీట్లు సొంతంగా విజయదుందుభి మ్రోగించడానికి సర్జికల్ స్ట్రైక్ బాగా కల్సివచ్చింది. బిజెపి 2024లో గెలిచేందుకు ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందోనని విపక్షాలు తర్జన,భర్జన పడుతున్నారు. ప్రస్తుత (17వ) లోక్‌సభ కాలపరిమితి 2023 మేలో ముగుస్తున్నందున కాలపరిమితి ముగుస్తున్న రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించుతారా? లేదా అనే మీమాంసకు తెరపడింది. రాజ్యసభలో సభ్యులు అన్నా దొరై,బిజెపి కిరోడి లాల్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం ఉంటుందని పార్లమెంట్ ఉభయసభల పదవీకాలానికి సంబంధించి ఆర్టికల్ 83, రాష్ట్రపతి ద్వారా లోక్‌సభ రద్దుకు సంబంధించి ఆర్టికల్ 174, రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించి ఆర్టికల్ 356ను సవరించాల్సి ఉంటుందని, దానితో రాష్ట్రాల ఏకాభిప్రాయం తప్పనిసరి అని పేర్కొనడంజమిలి ఎన్నికల నిర్వహణకు ఆచరణీయ రోడ్‌మ్యాప్ రూపొందించే విషయం 'లా' కమిషన్ పరిశీలనలో ఉందని చెప్పడంతో జమిలి భ్రమలు తొలిగినట్లేనని ఊపిరిపీల్చుకున్నారు.నిజంగానే బిజెపిప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే పార్లమెంట్ ఉభయ సభలను పిలిపించి, వాటిని ప్రొరోగ్ చేయాలి. అనంతరం ఆర్టికల్ 85(2)(బి) ప్రకారం లోక్‌సభను రద్దు చేసి ఆదర్శంగా నిలిచినా లోక్‌సభకు, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగపరంగా సాధ్యంకాదు. మనదేశ రాజకీయం ఎప్పుడూ ఎత్తులకు పైఎత్తులతో ప్రభుత్వాలను పడగొట్టే సంస్కృతికి అలవాటుపడి అధికారం చెలాయిస్తున్న పార్టీలు జమిలి ఏకాభిప్రాయం కష్టమే. చట్టసభలన్నిటికి ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనను ఇప్పటికైనా ప్రధానిమోడీ ఎంత త్వరగా త్యజిస్తేఅంత మంచిది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా జాతీయ పార్టీలకు న్యాయవిరుద్ధమైన ప్రయోజనాలు సమకూరుతాయనేది నిర్వివాదాంశం. ●

వార్త

రాజకీయాలను మరొక రూపంలో కొనసాగించడమే యుద్ధం. – డి.

-కార్ల్‌వాన్ క్లాస్‌లిట్జ్

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్ల అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం,ఆ తర్వాత మరిచిపోవడం లేక మరిచిపోయినట్లుగా నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. మొన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతిచెందారు. వాహనాలు నడిపేవారు, వాహనాల్లో ఉన్నవారే కాదు రోడ్డుపక్క నడిచిపోతున్న వారిపై కూడా వాహనాలు దూసుకుపోయి ప్రాణాలు హరిస్తున్నాయి. బొల్లారం కంటోన్మెంట్ పార్క్‌లో వాకింగ్ ముగించుకొని రోడ్డు దాటుతున్న సమయంలో అత్యంత వేగంగా వచ్చిన స్పోర్ట్స్ బైక్ ఢీకొనడంతో రాధిక, బాలమణి అనే ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఇక శామీర్‌పేట్ దగ్గర తమ్ముడిని హాస్టల్‌లో చేర్చేందుకు బైక్‌పైతీసుకువెళ్తుండగా జరిగిన ప్రమాదంలో అన్నదమ్ములు ఇద్దరూ మరణించారు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో వెనుక నుంచి వచ్చి కారు ఢీకొనడంతో మోటార్‌సైకిల్‌పై ఉన్న యువకుడు ఇరవై మీటర్ల దూరం ఎగిరిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. దేశంలోనే ప్రమాదాల్లో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. రక్తసిక్తం కాని రోజులే లేవని చెప్పొచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తుల్లో వెలుగు చూస్తున్నది. రహదారి భద్రతలో వేగం కన్నా ప్రాణం మిన్న అనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. మరోకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలతో రూపొందిస్తున్నారు. మరోకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అతిక్రమించిన వారినిముక్కుపిండి జరిమానా వసూలు చేస్తున్నారు. ఇంకొకపక్క కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా రోజుకు సరాసరి పదకొండువందల ముప్పై రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా నాలుగువందల ఇరవై మందికిపైగా మరణిస్తున్నారు. ఈ రహదారుల ప్రమాదాలపై దృష్టిపెట్టిన కేంద్రం 2024 కల్లా ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాల్లో యాభైశాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించింది. కానీ తగ్గడం అటుంచి యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. 2016లో నాలుగు లక్షల ఎనభైవేల రోడ్డు ప్రమాదాలు జరగ్గా, లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోయారు.2021 నాటికి ప్రమాదాల సంఖ్య నాలుగు లక్షల పన్నెండువేలకు తగ్గినా మరణించేవారి సంఖ్య లక్షా యాభైమూడువేలకు దాటింది. అన్నింటికంటే ఈ ప్రమాదాల్లో మరణించేవారిలో దాదాపు డెబ్బైశాతం పద్దెనిమిది నుంచి నలభైఐదు యేళ్లలోపువారే. అంతేకాదు పేద, దిగువ తరగతి వర్గాలవారే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇక క్షతగాత్రులైన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుంది. వైద్యఖర్చుల కోసం అప్పుల సుడిగుండంలో చిక్కుకుపోతున్నారు. ప్రపంచంలోని మోటారువాహనాల్లో భారత్‌లో ఉన్నది కేవలం రెండుశాతం మాత్రమే.అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండుశాతం భారత్‌లోనే జరగడం ఆందోళన కలిగిస్తున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడమే కాదు అమలు చేయడంలో తీసుకున్న చర్యల కారణంగా కొంతవరకు ప్రమాదాలను నియంత్రించగలుగుతున్నారు. ఈ ప్రమాదాల్లో మరణించినవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసివెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణంచేస్తూ ప్రమాదాలకు గురైే ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథశవాలుగా మిగిలిపోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణాలు ఎన్నో ఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అయినా ఆదాయం ఆశలో మద్యాన్ని వదలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండే విధంగా మద్యంషాపులు పెట్టించి ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

## ప్రజావాక్కు



### బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు తగదు!

కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సిఎంసభకు విద్యార్థులను తరలించడంపై సంబంధిత అధికారులకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీచేస్తే మంత్రి బొత్స సత్యనారాయణ పిల్లలు, తల్లిదండ్రులు కాకుండా నటులు వస్తారా అని ప్రశ్నించడం కోర్టు తీర్పుని అపహాస్యం చేయడమే. ఎవరైనా స్వచ్ఛందంగా వస్తే అది వేరే విషయం. సిఎం సభలకు ప్రతి ఒక్కరినీ బలవంతంగా తరలిస్తున్నారు. అలా వచ్చిన వారు ఎండలో, వానలో గంటల తరబడి నిరీక్షించడం మంత్రిగారికి సబబుగా అనిపిస్తుందా? ఎండలకు తాళలేక విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన వార్తలు వింటున్నాం! మంత్రుల కుటుంబ సభ్యులను ఆ విధంగా సభలకు తీసుకువస్తారా?న్యాయస్థానం సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషించే తీర్పు ఇస్తే తీర్పు స్ఫూర్తిని అర్థం చేసుకోకుండా అగౌరవపరచడం, ఆపై వ్యంగ్యవాఖ్యలు చేయడం అధికార దురహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెట్టింగ్‌లకు బానిసలవుతున్న యువత

నేడు యువత సామాజిక మాధ్యమాలబారిన పడి విలువైన భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింతఉత్సాహం చూపిస్తారు.తరువాత పందేల్లో వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. దీనివల్ల జీవితాలను నాశనం చేసుకున్నవారు ఉన్నారు. కనుక యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇక లావాదేవీలు పారదర్శకం

గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15నుంచి నగదురహిత చెల్లింపులు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్ను,కొళాయి పన్ను, భవనాల అద్దెలు, భవన నిర్మాణ అనుమతి ఫీజులు తదితర చెల్లింపులన్నీ తప్పనిసరిగా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పేరుపై ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాను ఫోన్‌పే, గూగుల్‌పేకు అనుసంధానం చేసి లావాదేవీలకుఅవకాశం కల్పిస్తారు.క్యూఆర్ కోడ్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చు. దీంతో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్టపడి లావాదేవీలు పారదర్శకంగా జరుగుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్‌బియ్యం ఇచ్చేవారిని, తాము సన్న బియ్యంఇస్తామనిచెప్పి,మరలమాట మార్చినాణ్యతగల బియ్యం ఇస్తామని చట్టసభలో ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యం వస్తున్నాయి.అయితే రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వారు పక్కదారిపట్టే అవకాశమే లేదని అంటుంటే సదరు మంత్రి గతంలోనూ రేషన్ మాఫియా ఉందని పరోక్షంగా పక్కదారి పడుతున్నవైనాన్నిఒప్పుకుంటున్నారు.ఇంకా వాస్తవాలు రాసిన పత్రికలపై అక్కసు వెళ్లగక్కడం దేనికి? పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపైచర్యలుతీసుకొనిమంత్రితననిజాయితీని నిరూపించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసిజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలుతీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం.సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగినవారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### లీడర్లు.. క్యాడర్లు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ఓటు హక్కుద్వారా ప్రతి ఐదుసంవత్సరాలకు ఒకసారి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయి.కొంతమంది లీడర్లు తనను నమ్ముకున్న కార్యకర్తలను ఎలాంటి కష్టంఆర్థిక,సామాజిక, రాజకీయ కుటుంబపరమైన ఎలాంటి అవసరం వచ్చినా ఆపదలో ఉన్నా అందుబాటులో ఉండి పిలిస్తే పలికే విధంగాకార్యకర్తలైన క్యాడర్లను కాపాడుకోవడం జరుగుతుంది.కొందరు లీడర్లు ఆపద మొక్కుల వలె అవసరం వచ్చినప్పుడు మాత్రమే కార్యకర్తలను కలవడం, పలకరించడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన దేశంలో మహిళలకు గౌరవం ఇదేనా?

**మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడినవారిని చట్టాల కొరడా ఝుళిపిస్తూ కఠినదండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకువెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగు తుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి.**



మేకిరి దామోదర్

మనదేశంలో మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన అమానవీయ సంఘటన భారతదేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నారు. అంతేకాకుండా గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం మంటల మారణహోమంలో అట్టుడికిపోతుంది. అక్కడ శాంతి భద్రతలకు స్థానం లేకుండాపోయింది. పాలనా యంత్రాంగం దాడులను అడ్డుకోకపోగా, వాటికి ఆజ్యం పోసేలా వ్యవహరిస్తుందని వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా పాలక, ప్రతిపక్షాలు పట్టువిడుపులతో సమన్వయం పాటించి విలువైన కాలాన్ని వృథాచేయకుండా పై సంఘటనపై చర్చకు పట్టుబడుతూనే ప్రజాధనం, ప్రజాచట్టాల కోసం చర్చను చేపట్టాలి. చట్టాలు కావలసిన ఎన్నో బిల్లులపై చర్చలు జరపాల్సి ఉంది. లేదంటే మెజార్టీ బలంతో చివరి సమయంలో ఆ బిల్లులను చట్టాలుగా ఆమోదించుకునే అవకాశం అధికార పక్షానికి ఉంది. ప్రస్తుతం మణిపూర్ సంఘటనపై సానుకూల దృక్పథంతో ముగింపు పలికి, అతి ప్రధానమైన బిల్లులు, చట్టాలు కాబోతున్న వాటిపై చర్చ జరగాలి. భారత ప్రజానీకం వినాలి. చూడాలి. పార్లమెంట్ కాలాన్ని పెంచైనా చర్చలు జరగాలి. ముఖ్యంగా ఈ మణిపూర్ సంఘటన తీవ్రత దృష్ట్యా మహిళారిజర్వేషన్ బిల్లుఅయినా చట్టంగా రూపొందించి రాబోయే ఎన్నికల్లో వారు అధికార పగ్గాలు చేపట్టే విధంగా ఈ పార్లమెంటు ముందుకు పోవాల్సి ఉంది. లేదంటే అన్ని పార్టీలు కూడబలుక్కోని ఎర్రగురివింద నీతితో పురుషాధిక్యత అవలంభిస్తున్నట్లే. మనదేశంలో మహిళలపై వివక్ష ఒక్క మణిపూర్‌లోనే కాకుండా అనేక చోట్ల ఇలాంటి సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ అమానుష సంఘటనలను కట్టడి చేయవలసిన అవసరంఎంతైనా ఉంది. ఈ మధ్య ఒక చోట 'మనిషిపై అమానుషంగా మూత్రవిసర్జన చేసిన సంఘటన' చూశాం.ఇంకొన్ని చోట్ల మనుషులు ఒకరినొకరు హత్యలు, అమానవీయ సంఘటనలు దుర్మార్గాలు చూస్తుంటే విచక్షణ గల మనిషిలో ఇంతదురాశ, స్వార్థం, లింగ వివక్ష, విశృంఖలత్వం చూస్తుంటే ఆధునికకాలంలో ఆటవిక ఘటనలను తలపిస్తున్నాయి. ఈ సృష్టిలోని చెట్టు,పుట్ట, ప్రతిప్రాణి క్రూర జంతువు సైతం వారి జాతులను చంపుకోవు.ఒక దానికి ఇంకొకటి సహకరించుకుంటూ మనిషి మనుగడకు తోడ్పడుతాయి. ఎందుకోఏమోకానీ చట్టం, న్యాయం దృష్టిలో మనిషి జంతువు కాకపోయినా అన్నిజంతువుల కన్నా క్రూరమైన వాడుగా 'మనిషి'ని నిత్యం జరిగే దుర్ఘటనలు, దుర్మార్గాలు రూఢీ చేస్తున్నాయి. సృష్టిలో ఎంతో విజ్ఞానవంతుడై మురిసిపోయేంత అద్భుతమైన విచక్షణగల మనిషి ఇంత దారుణంగా ఈ దుర్మార్గాలకు, అరాచక చర్యలకు ఒడిగట్టడం ఎంతైనా క్షమించరాని చర్యలే. మనదేశంలో ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలు వారి పరిరక్షణార్థం ప్రజా పాలకులను ఎన్నుకొని పాలన సాగిస్తారు. చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయశాఖ, నాలుగవ స్తంభమైన పత్రిక స్వేచ్ఛల ఉమ్మడి కృషితో సంక్షేమంబాటలో, ప్రజలను అభివృద్ధి పరుస్తూ, శ్రేయోరాజ్యంగా పాలించుకోవాల్సి ఉంది. కానీ నేడు మనదేశంలో వివిధరాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బలహీనులు, అభాగ్యులపై, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దోపిడీ, దుర్మార్గాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మానవ సృష్టికి



మూలమైన మహిళలపై దేశవ్యాప్తంగా గంటకు 49 దాష్టికాలు, రోజుకు 86 అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. పసిపిల్లల నుండి పండు ముదుసలివరకు బలవుతున్నారు. పాలకులు, అధికారులు ఎవరైనాసరే బాధ్యత వహించాల్సింది, రక్షణగా నివ్వాల్సింది ఆ ప్రజలకు మాత్రమే. అలాగే విధేయత చూపాల్సింది రాజ్యాంగానికి, చట్టాలకే కానీ నాయకులకు కాదు. అందుకు భిన్నంగా అధికార పక్షాలతో అంటకాగుతున్న పాలనా యంత్రాంగం సంకుచిత రాజకీయ ప్రయోజనాల సాధనలో నేతల చెప్పుచేతల్లో పనిముట్లుగా మారడంతోనే నేడీ దుస్థితి దాపురిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నేటి దేశ కాలమాన పరిస్థితుల దృష్ట్యా నిజాయితీ, విశ్వసనీయత, చిత్తశుద్ధి కలిగిన ఉన్నతాధికారులు, న్యాయవ్యవస్థ, ప్రజలకోసం స్వేచ్ఛనుపొందిన నాలుగో స్తంభమైన మీడియా రాజ్యాంగం కలిపించిన స్వయం ప్రతిపత్తితో సామాన్యులకు వెన్నుదన్నుగా నిలిస్తేనే సామాజికఅభ్యున్నతి, స్వేచ్ఛ, సమానత్వం, పౌరహక్కులు రక్షించబడతాయి. అప్పుడే సమాజం శాంతి సౌభాగ్యాలతో ముందుకు సాగుతుంది. దీనిని సాధించాల్సిన పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ ద్వంద్వనీతిని అవలంభిస్తే ప్రజాస్వామ్య పాలనకు గడ్డుకాలం రాబోతున్నదనిపిస్తుంది. ప్రపంచ దేశాలలో మనదేశానికి ఉన్న ప్రతిష్ఠ ప్రత్యేకమైనది. మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగించడాన్ని మానవ జాతికే అవమానంగా భావించాలి. గత సంవత్సరం లింగపరమైన అసమానతల సూచీలో ప్రపంచంలోనే146 దేశాలకుగాను ఇండియాకు 135వస్థానం దక్కింది. ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగ,జీవనోపాధి కల్పన అంశాల్లో ఇంకా దిగజారి అధ్వాన్నంగా 143వస్థానంలో ఉంది. మహిళను శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలి.ఇంట్లో విద్యాభ్యాసంలో నైతిక విలువలను విత్తనాలుగా నాటినప్పుడే ఆడ,మగ అనే తేడా లేకుండా వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదులుపడతాయి. పూర్వం రాజారామ్‌మోహన్ రాయ్, సావిత్రిబాయి పూలే, కందుకూరి వీరేశలింగం లాంటి సంఘసంస్కర్తల త్యాగాల మూలంగా మహిళా దురాచారాలు నిర్మూలించబడినాయి. ఆ తర్వాత స్వాతంత్ర్య అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలు స్త్రీ, పురుష సమానత్వ భావనకు ప్రాధాన్యమిచ్చారు. స్త్రీల జీవన ప్రమాణాలే భారత జాతి అభ్యున్నతికి గీటురాళ్లని తొలి ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. సావిత్రిబాయి పూలే స్త్రీ స్వేచ్ఛే మానవ హక్కులని పోరాడారు. అంబేద్కర్ మహిళా హక్కుల కోసం తన పదవినే త్యాగం చేశారు. మహాత్మాగాంధీ అర్థరాత్రి మగువ నడిస్తే అదే స్వాతంత్ర్యం అన్నారు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన 'కోతి నీతి కథ' వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.ఎంతో ముందుచూపుతో ఆ ప్రముఖులు మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శించారేమో అనిపిస్తుంది. స్త్రీ లేనిది సృష్టి లేదు' అంటూనే లింగ దుర్విచక్షణ విద్యావంతుల్లో సైతం కొనసాగుతోంది. ఇంకా ఈ సమాజం ఆడపిల్లని తెలియగానే గర్భస్థ శిశువును పిండ దశలోనే చిదిమివేసి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. అలా మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛండీఘడ్ లాంటి చోట్ల ఎడాపెడా జరుగుతున్నాయి. లింగ వివక్ష వేధింపులు తాళలేక చనిపోతున్న చివరి అమ్మాయిని నేనే కావాలని, కారణం చెప్పమంటే భయంగా ఉందనే ఆర్తనాదాలు మళ్లీ మళ్లీ పునరావృతం కారాదు. దేశాన్ని మాతగా భావించే భారతీయుల్లారా మహిళలను శృంగార దృష్టితో చూస్తూ హింసించాలని ఉన్న చీడపీడను మనసుల్లోంచి కడిగేయండి. మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడిన వారిని చట్టాల కొరడా ఝుళిపిస్తూ కఠిన దండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకు వెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగుతుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి. ●

# ప్రజాస్వామ్య విలువలు బతికి ఉన్నాయా?

విదురవాణి

ఈ దేశం ఎటుపోతున్నది? అని ఎవరో వాపోతున్నప్పుడు 'దేశం ఎటూ పోవట్లేదు. మనుషులే దారి తప్పి అటూయిటూ వెళ్తూ ఆగమాగమవుతున్నారు అని మరొకరు తెలివిగా జవాబిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయం అవసరం లేదుకానీ అందరి అభిప్రాయాలకూ గౌరవంతో పాటు ఆదరణ ఉండాలి. ఆ సూత్రాన్ని ఆమోదించలేకపోతే పాలకులు నిరంకుశులుగా మారుతున్నట్లే లెక్క. రాజ్యాధికారం దక్కినవారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు విలువను ఇవ్వటమేలకాకుండా, ఎక్కు వ మంది వల్ల అది దక్కింది కాబట్టి వారితోపాటు మిగతా వారికి కూడా ప్రాముఖ్యతను సమస్యల విలువలను బట్టి ఇవ్వక తప్పదు! దురదృష్టవశాత్తు ఈ అభిప్రాయానికి కాలం చెల్లినట్లు కనపడుతున్నది. లేకపోతే ఎన్నికలు కాగానే గెలిచిన వారూ, గెలవనివారూ మరో ఎన్నికల్లో గెలవటానికి తాపత్రయపడే క్రమంలో ప్రజల సమస్యలను గాలికివదిలేసి నేనూ- నా ఎన్నికే- అన్నరీతిలో ప్రవర్తించడం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన కొంత మందికి అత్యంత జుగుప్సాకరంగా ఉండటంలో వింతేమీలేదు. ప్రధానమంత్రి అత్యంత ప్రాధాన్యత కలిగిన మణిపూర్ అంశంపై పార్లమెంటులో సమాధానం ఇవ్వడానికి సిద్ధపడకపోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాసినట్లే! అదే విధంగా గెలవలేని అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో ప్రధాన మంత్రిని ఆ విషయంపై మాట్లాడించడానికి విపక్షాలు ఒత్తిడి తేవాలనుకోవడమూ అర్థరహితమే! ప్రజాస్వామ్య పద్ధతులనూ, మార్గాలనూ అందరూ మర్చిపోయారు.అయోమయం అస్తవ్యస్తం అన్నట్లుగా ఉంది దేశంలోని అందరి పరిస్థితి! అడిగినా, అడగకపోయినా ప్రజలకు ఉచితంగా ఏదో రూపంలో డబ్బులు పంచి పెట్టి సంక్షేమం అనే పేరు పాలకులు పెట్టడం రివాజు అయిపోయింది. ప్రభుత్వాలు, సామాన్యులకంటే ఎక్కువ అప్పులు చేస్తూ (సగటుమనిషి అప్పుల కంటే) సంక్షోభం దిశగా అడుగులేస్తున్నాయి.ఎలక్షన్ల ముందు పాతికో పరకో ఓటు కోసం ఓటర్లు ఒకప్పుడు ఆశపడేవారు. ఇప్పుడు ఎలక్షన్లు కాగానే వచ్చే ఎలక్షన్ల వరకు డబ్బులు తమ ఖాతాలలో (కొన్నయినా) జమ అవుతాయా లేదా అని చూసుకోవడానికి అలవాటుపడ్డున్నారు. కూర్చున్న చెట్టుకొమ్మ నరుక్కుంటున్న పరిస్థితి ఏర్పడుతున్నది. రోజూ వాద,ప్రతివాదాలతో పాలకులూ, విపక్షాలూ కాలం గడుపుతూ భాషలను తీర్చిదిద్దుతున్నారు. రాబోయే తరాలవారు 'ఓహో ఇదా మన భాషా సోయగం- సొగసూ' అనుకునే ప్రమాదం ఉందని పాతతరం వారు భావిస్తున్నారు. కానీ జనం కొత్త రకం వినోదాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నారు. మాటవరుసకు కొన్ని సమస్యలు.పెట్రోల్- డీజిల్ ధరల పెరుగుదలనూ, నిత్యావసర వస్తువుల ధరలనూ దేనినీ సగటు మనిషి పట్టించుకోవడం కానీ ప్రొటెస్టు చేయడం కానీ, రోడ్ల మీదికి రావడం గానీ పెద్దగా చేయడం లేదు. క్రమశిక్షణను ఆ విధంగా వారు సాధిస్తున్నారు.ఆశ్చర్యకరంగా మేధావులు కుశాగ్ర బుద్ధిజీవులూ, రెబెల్స్ ఎవరూ కనీసం జనం కోసమైనా కోపతాపాలను ప్రదర్శించడం లేదు. ప్రభుత్వం మూడ్‌నూ, హెచ్చరికలనూ భయంతో గమనించి ఊరుకుంటున్నారా? లేక కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకన్నట్లుగా ప్రజల ప్రవర్తనను పరిగణనలోకి తీసుకొని ఆ విధంగా ఉంటున్నారా? తేల్చుకోలేని విషయం! వరదలూ, వర్షాలూ, ప్రాణనష్టాలూ, పంటల నష్టాలూ ఏవీ ప్రజలను గానీ ప్రభుత్వాలను గాని ఇబ్బంది పెడుతున్న సూచనలు ఎక్కడా కనపడటం లేదు. విపరీత పరిస్థితులు సాధారణం అన్న రీతిలో సంయమనంతో ఉంటున్నారో నటిస్తున్నారో తెలియని పరిస్థితి. కురుక్షేత్ర యుద్ధం జరుగకమునుపు ధృతరాష్ట్ర దుర్యోధనాదులకు విదురుడు నెత్తీనోరూ బాదుకొని యుద్ధం వద్దు అని అనేక కష్టనష్టాలను ఏకరువు పెట్టినా పట్టించుకోకుండా యుద్ధం అనివార్యం అన్న దిశగా పరిస్థితులను మళ్లించారు. లౌక్యంగా కృష్ణుడు రాయబారం నడిపి కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లుగా చేశాడు. ఏతావాతా రాబోయే తరాలకు భగవద్గీత గ్రంథాన్ని ప్రసాదించి అన్ని జబ్బులకూ, సుకబేది హల్వాలా సకల సమస్యలకు పరిష్కారమార్గాలను చూపించాడు. ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభ నడవని పరిస్థితి కానీ అందులోని ప్రతినిధులకు ఎన్నికలు అనివార్యం అన్నట్లుగా ప్రభుత్వ పక్షాలూ, పాలకపక్షాలూ వ్యవహరిస్తున్నాయి. ప్రజల సభలు ప్రజల బాగోగుల చూడటానికి, వారి జీవితాలు బాగు చేయడానికి అని మాట వరుసకు అంటున్నాయి. కానీ చేతల్లో చూపించడం లేదు. విద్య, వైద్యం వంటివి ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తుల నేపథ్యంగా సమర్పించి మెరుగైన జీవితాన్ని అందిస్తున్నామని దండోరా వేసుకుంటున్నాయి. ప్రజలు నిజమే కాబోలు అని వాటికే అలవాటుపడుతూ ఖరీదైన జీవితాలను అనుభవిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసేది ప్రతిదీ తప్పే! ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్షాలు వేసిన బాటలోనే నడుస్తూ ఎప్పటికి ఏది లాభమో అదే చేయడం ప్రజలకు, వింతగా అన్పించినా, బయటకు ఆ భావజాలాన్ని ప్రదర్శించడం లేదు. మా చేతిలోని బ్రహ్మాస్త్రాన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం. చూస్కోండి మా తడాఖా అంటున్నారు. కానీ ఉప్పు ఉప్పదనం కోల్పోయిన తరువాత ఎవరు మాత్రం ఏం చేయగలరు? యథారాజా తథా ప్రజా!. ●

# 'జమిలి' భ్రమలు తొలగినట్లేనా?



డాక్టర్ సంగని మల్లేశ్వర్

భారతదేశం, విభిన్న సంస్కృతులు, ఆచారాలు, కట్టుబాట్లు విభిన్న జాతులు, కులాలు ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం. భిన్నత్వంలో ఏకత్వం అనే అంశం ప్రపంచ దేశాలలో ప్రాచుర్యం పొందింది.75 సంవత్సరాల కాలంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే ప్రచారం ఊపందుకుంది. 2016 నుండి ఒకేజాతి ఒకే ఎన్నిక అంటూ ప్రతిపాదించిన సంగతి విదితమే. ఆలోచన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అనుభవజ్ఞులు మొత్తుకున్నా ఊదరగొట్టడం మానలేదు. పైగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల సత్వర ఆర్థిక పురోగతి, సుస్థిర పాలన సుసాధ్యమవుతుందని నవంబర్ 2020లో జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని గట్టిగా నొక్కి వక్కాణించారు. విధాన సభకు, స్థానిక పంచాయతీలకు కూడా ఒకేసారి జరిగితే సత్ఫలితాలు ఉంటాయని హితబోధ చేశారు. పార్లమెంటులోనూ, ప్రజల్లోనూ ఎన్నికల సంస్కరణల విషయమై విలువైె, వివేకవంతమైన చర్చ జరగకుండా రాజ్యాంగ సంస్థలు ఆ ప్రతిపాదన పట్ల సానుకూలత చూపితే అది తప్పుడు సంకేతం పోయేది. ఎన్డీయేలో ఉన్న చిన్న,చితక 38 పార్టీలు కూడా అంగీకరిస్తాయని భావించలేదు. లోక్‌సభ, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కలలుకన్న ప్రధాని మోడీకి ఆయన ప్రభుత్వమే మొండిచెయ్యి చూపింది. పార్లమెంట్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సాధ్యం కాదని తేల్చిచెప్పారు. జమిలి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలుగా కొనసాగుతాయని గ్యారెంటీ ఇవ్వగలరా? దాని కోసం సవరణ చేస్తారా? ఇందిరా గాంధీ నుంచి నరేంద్రమోడీ వరకు ప్రభుత్వాలను అస్థిరపర్చిన చరిత్రే కదా? అందుకే జమిలి ఎన్నికల విషయంలో జబ్బలు జారేసింది. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఆర్థిక భారం కంటే కూడా భవిష్యత్ గెలుపు, ఓటములపై అపనమ్మకం కారణమైంది. వాస్తవానికి ఎన్నికలు కొన్ని రాష్ట్రాల్లో జరిగే పరిణామంలో ముందుగా వచ్చిన ఎన్నికల ఫలితాల ప్రభావం,రాష్ట్రాలలోని ప్రభుత్వాల పనితీరు, అప్పుడు జరిగే ఎన్నికల్లో కొంత ప్రభావం చూపుతాయనేది యథార్థం. భారతదేశంలో 1970 నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఇందిరా హత్యానంతరం మినహా, రాజీవ్ గాంధీ మరణాంతరం వరకు కొనసాగింది సంకీర్ణ సంగమమే. అలాంటిది 1984లో రెండు సీట్లు ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో 2014లో జరిగిన




సార్వత్రిక ఎన్నికల్లో అధికారం దక్కించుకుంటామనే నమ్మకం లేదు. ఓటర్ల మనోభావాలను పసికట్టలేదు. ఫలితాల తర్వాత బిత్తరపోయింది. అప్పటికే యుపిఎ హయాంలో దశాబ్దం కాలం పాటు అనేక ఆర్థిక కుంభకోణాలు కుప్పలు, కుప్పలుగా బయటకు వచ్చాయి. ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంపట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిగా రబ్బర్‌స్టాంప్ అనే విమర్శ ఉంది. మొత్తంగా సోనియా గాంధీ చెప్పుచేతుల్లో వ్యవస్థ నిర్దిష్టమైఉండేది. దీని వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురైనారు. వేలాది కోట్ల 2జి స్కాం, బొగ్గు కుంభకోణాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం బహిర్గతం చేయడంతో ముక్త కాంగ్రెస్, ముక్త భారత్ నినాదం బిజెపికి కలిసివచ్చింది. జమిలి ఎన్నికలతో లబ్ధి పొందాలనే కోరిక నెరవేరలేదు కానీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లకు ఏమి కావాలి?ఏమిచెప్పితే జనం నమ్ముతారనేది బాగా తెలుసు సుస్పష్టమైన ఆలోచనను ఒంటబట్టించుకొని, మత విద్వేషాలను రెచ్చగొట్టి 303 సీట్లు సొంతంగా విజయదుందుబి మ్రోగించడానికి సర్జికల్ స్ట్రైక్ బాగా కల్సివచ్చింది. బిజెపి 2024లో గెలిచేందుకు ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందోనని విపక్షాలు తర్జన,భర్జన పడుతున్నారు. ప్రస్తుత (17వ) లోక్‌సభ కాలపరిమితి 2023 మేలో ముగుస్తున్నందున కాలపరిమితి ముగుస్తున్న రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించుతారా? లేదా అనే మీమాంసకు తెరపడింది. రాజ్యసభలో సభ్యులు అన్నా దొరై,బిజెపి కిరోడి లాల్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం ఉంటుందని పార్లమెంట్ ఉభయసభల పదవీకాలానికి సంబంధించి ఆర్టికల్ 83, రాష్ట్రపతి ద్వారా లోక్‌సభ రద్దుకు సంబంధించి ఆర్టికల్ 174, రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించి ఆర్టికల్ 356ను సవరించాల్సి ఉంటుందని, దానితో రాష్ట్రాల ఏకాభిప్రాయం తప్పనిసరి అని పేర్కొనడంజమిలి ఎన్నికల నిర్వహణకు ఆచరణీయ రోడ్‌మ్యాప్ రూపొందించే విషయం 'లా' కమిషన్ పరిశీలనలో ఉందని చెప్పడంతో జమిలి భ్రమలు తొలిగినట్లేనని ఊపిరిపీల్చుకున్నారు.నిజంగానే బిజెపిప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే పార్లమెంట్ ఉభయ సభలను పిలిపించి, వాటిని ప్రొరోగ్ చేయాలి. అనంతరం ఆర్టికల్ 85(2)(బి) ప్రకారం లోక్‌సభను రద్దు చేసి ఆదర్శంగా నిలిచినా లోక్‌సభకు, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగపరంగా సాధ్యంకాదు. మనదేశ రాజకీయం ఎప్పుడూ ఎత్తులకు పైఎత్తులతో ప్రభుత్వాలను పడగొట్టే సంస్కృతికి అలవాటుపడి అధికారం చెలాయిస్తున్న పార్టీలు జమిలి ఏకాభిప్రాయం కష్టమే. చట్టసభలన్నిటికి ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనను ఇప్పటికైనా ప్రధానిమోడీ ఎంత త్వరగా త్యజిస్తేఅంత మంచిది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా జాతీయ పార్టీలకు న్యాయవిరుద్ధమైన ప్రయోజనాలు సమకూరుతాయనేది నిర్వివాదాంశం. ●

## ప్రేమవివాహాలకు తల్లిదండ్రుల ఆమోదం తప్పనిసరి

### కొత్త చట్టం తెచ్చేందుకు గుజరాత్‌ప్రభుత్వం అధ్యయనం



**మెహసానా, జులై 31:** రాజ్యాంగబద్ధంగా వెసులుబాటు ఉంటే ప్రేమ వివాహాలకు తల్లితండ్రుల ఆమోదం తప్పనిసరి చేయాలన్న చట్టం తీసుకువచ్చే ఆలోచన కూడా ఉన్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ వెల్లడించారు. ఈ వ్యవస్థపై ప్రస్తుతం అధ్యయనం జరుగుతున్నట్లు వివరించారు. పటిదార్ కులానికి చెందిన కొందరి నుంచి వ్యక్తం అయిన డిమాండ్ మేరకు ప్రేమ వివాహాల్లో తల్లితండ్రుల అనుమతిని తప్పనిసరి చేయాలన్న వ్యవస్థపై అధ్యయనం జరుగుతున్నట్లు తెలిపారు. మెహసానాలో సర్దార్‌పటేల్ గ్రూప్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యమంత్రి రిషికేష్ పటేల్ తన దృష్టికి తెచ్చారని, రాష్ట్రంలో ఇటీవలే ప్రేమ పేరుతో బాలికలను, యుక్తవయసు వచ్చిన మహిళలను లేవదీసుకుపోతున్న సంఘ టనలు జరిగాయని, ఇలాంటి సందర్భాల్లో ఈ ప్రేమవివాహాలకు తల్లిదండ్రుల అనుమతులు తప్పనిసరి చేయాలన్న అభిప్రాయం వ్యక్తం అయిందన్నారు. రాజ్యాంగపరంగా మద్దతు ఉన్నట్లయితే ప్రేమ వివాహాలకు తల్లితండ్రుల ఆమోదం తప్పనిసరిచేసే ఆలోచన ఉందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెడితే తాము మద్దతిస్తామని ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా చెప్పారు. ఇలాంటి వివాహాల్లో తల్లితండ్రులను నిర్లక్ష్యంచేస్తే ప్రభుత్వం పరిరక్షించాలని, అందుకోసమే ఈ వ్యవస్థను ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఉందని, అయితే రాజ్యాంగపరంగా వెసులుబాటు ఉంటే మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా పేర్కొన్నారు. అధ్యయన నివేదిక అందగానే ఇందుకు సంబంధించి నిర్ణయిస్తామని సిఎం చెపుతున్నారని, ఇలాంటి చట్టం తీసుకువస్తే తాము సంపూర్ణమద్దతిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4021నాటి గుజరాత్ ఆధ్యాత్మిక స్వేచ్ఛ చట్టాన్ని సవరించింది. నిర్బంధ మతమార్పిడి రుజువైతే శిక్షార్హం అవుతుందని ఈచట్టం సవరించింది. సవరించిన చట్టం ప్రకారం నేరం రుజువయితే 10ఏళ్ల కారాగార శిక్ష ఉంటుంది. అయితే గుజరాత్ హైకోర్టు ఈ చట్టంపై స్టే ఉత్తర్వులు విధించింది. ఆతర్వాత ప్రభు త్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది.

## జ్ఞానవాపి వివాదంపై ముస్లిం పెద్దలు పరిష్కరించుకోవడమే మేలు

### తీర్పు వెలువడనున్న క్రమంలో యుపి సిఎం వ్యాఖ్యల సంచలనం

**న్యూఢిల్లీ, జులై 31:** జ్ఞానవాపి మసీదు వివాదంపై ముస్లిం సొసైటీ ఒక పరిష్కారానికి రావడం మేలని, చారిత్రక తప్పిదాన్ని అంగీకరించి మసీదుకు జ్ఞానవాపి పేరు ఎందుకు వచ్చిందో అర్థంచేసుకోవాలని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. మసీదులోని గోడలు ఇప్పటికీ నినదిస్తున్నాయని, జ్ఞానవాపి పేరు మనం నిర్ణయించింది కాదని, భగవంతుడి నిర్ణయానుసారమే జరిగిందన్నారు. మసీదు లోపల త్రిశూలం ఎందుకు ఉందని, మేమేమీ అక్కడ త్రిశూలం ఉంచలేదే అంతేకాకుండా అక్కడ జ్యోతిర్లింగం ఉంది, దైవ ప్రతిమలు కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మసీదు వివాదంపై దిగువ కోర్టు ఇచ్చిన సర్వే అనుమతి ఉత్తర్వులపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో అప్పీలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై వచ్చేనెల 3వ తేదీ ఒక రూలింగ్ రానున్న తరుణంలో యుపి ముఖ్యమంత్రి మీడియా ఏజెన్సీతో మాట్లాడుతూ ముస్లిం పెద్దలు చరిత్రలో జరిగిన తప్పిదాన్ని తెలుసుకుని ఒక పరిష్కారానికి రావాలని కోరారు. ముఖ్యమంత్రి



యోగి వ్యాఖ్యలపై హైదరాబాద్ మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీతీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. న్యాయవ్యవస్థనుసైతం అతిక్రమించి ముఖ్యమంత్రి వ్యాఖ్యలుచేసారని, అలహాబాద్ హైకోర్టు తీర్పులు వెలువడనున్న క్రమంలో ఈవ్యాఖ్యలు ముస్లిం సెంటిమెట్లను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల ముస్లింలకు న్యాయం జరుగుతుందనే భావిస్తున్నారా అని ప్రశ్నిం చారు. జ్ఞానవాపి మసీదు 2021నుంచి వార్తల్లో నిలుస్తోంది. 2021లో ఒక మహిళల బృందం వారణాసి కోర్టును ఆశ్రయించి మసీదు కాంప్లెక్స్‌లో ఉన్న విగ్రహాలను ఆరాధించేందుకు అనుమతించాలని కోరారు. కాశీవిశ్వనాథుని మందిరానికి సమీపంలోనే ఉన్న జ్ఞానవాపి మసీదు కాంప్లెక్‌లో ఈ విగ్రహాలున్నట్లు హిందూ సంస్థలు వాదిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వారణాసి కోర్టు మసీదులో ఎఎస్ఐ సర్వేకు అను మతించింది. ప్రార్థనలకోసం ఈ మసీదులో కాళ్లు చేతులు శుభ్రం చేసుకునే కొలనులోనే శివలింగం ఉందని హిందూ సంస్థలు వాదనలు లేవనెత్తాయి. వారణాసి జిల్లాకోర్టు ఎఎస్ఐ సర్వేను అనుమ తించింది. ఐదుగురు మహిళలు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన స్థలంలో మసీదు నిర్మించారన్న వాదనలపైనా విచారణ చేపట్టనుంది.



## లాలూ కుటుంబసభ్యుల రూ.7 కోట్ల ఆస్తులు సీజ్!

**న్యూఢిల్లీ,జులై 31:** బీహార్‌మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఆయన కుటుంబానికి చెందిన ఆరుకోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకుంది. లాలూ యాదవ్, రబ్రీదేవిలు ఇద్దరూ కూడా మాజీ ముఖ్యమంత్రులుగానే వ్యవహరించారు. ఉద్యోగానికి భూమి కుంభకోణంలో లాలూ కుటుంబసభ్యులపైనా సిబిఐ, ఇడిలు కేసులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్థికనేరాలను విచారణచేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ కొత్త కార్యాచరణను చేపట్టింది. అయితే సుమారు ఏడు కోట్లు అని చెపుతున్నా ఎంతమేర విలువలు ఉన్నాయన్నది ఇదమిద్ధంగా తెలియడంలేదు. యాదవ్ ఆతని కుటుంబసభ్యులు ఉద్యోగాలిచ్చేందుకు అత్యంత కారుచౌక ధరలకు భూములు కొనుగోలుచేసారని అభియోగాలు నమోదయ్యాయి. కేంద్ర రైల్వేశాఖ మంత్రిగా 2004 నుంచి 2009 మధ్యకాలంలో లాలూ యాదవ్ ఈ అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని సిబిఐ, ఇడిలు కేసులు నమోదు చేసాయి. ఈకేసులో సిబిఐ తన మొదటి అభియోగపత్రాన్ని గత ఏడాది అక్టోబరులోనే దాఖలు చేసింది. జులై 3వ తేదీ మరోఛార్జిషీటును దాఖలుచేసింది. రెండో ఛార్జిషీటులో ప్రస్తుత డిప్యూటిముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పేరును కూడా చేర్చింది. గత ఏడాది మే నెల 18వ తేదీ లాలూప్రసాద్‌మరో 15మందిపై ఏజెన్సీ కేసు నమోదుచేసింది. ఐపిసిలోని వివిధ సెక్షన్లప్రకారం నేరపూరిత కుట్రలు చేసారని, అవినీతినిరోధకచట్టంపరిధిలో కేసులు నమోదుచేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలునమోదుచేసిన సంగతి తెలిసిందే.

## సుప్రీంకోర్టులో డికె శివకుమార్‌కు ఊరట



**న్యూఢిల్లీ,జులై 31:** సుప్రీంకోర్టులో కర్నాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌కు ఊరట లభించింది. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం నిరాకరించింది. అవినీతి కేసులో డికె శివకుమార్ సిబిఐ దర్యాప్తుపై గతంలో కర్ణాటక హైకోర్టు స్టే ఇవ్వగా, హైకోర్టు ఉత్తర్వులపై సిబిఐ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సిటి రవికుమార్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. సిబిఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. సిబిఐకి అనుకూలంగా ఉత్తర్వులు ఉన్నప్పటికీ విచారణపై హైకోర్టు డివిజన్ బెంచ్ మధ్యంతర స్టే ఇచ్చిందని సుప్రీంకోర్టుకు ఆయన తెలిపారు. డికె శివకుమార్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సిబిఐ అప్పీల్ దాఖలు చేసిందని, అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన తదుపరి మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేయడాన్ని నిరాకరించిందని కోర్టుకు పేర్కొన్నారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశం హైకోర్టు డివిజన్ బెంచ్ వద్ద పెండింగ్‌లో ఉన్నందున తాము జోక్యం చేసుకోబోమని పేర్కొంది. అదేవిధంగా తమ ముందున్న కేసును త్వరగా పరిష్కరించాలని హైకోర్టును కోరిందని సిబిఐ పూర్తి స్పేస్ ఇవ్వటున్నట్లు వెల్లడించింది. అనంతరం సిబిఐ పిటిషన్ కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

## ఆమె అందంచూసే ఎంపి పదవి ఇచ్చారు!

### ప్రియాంకచతుర్వేదిపై షిండే వర్గం ఎమ్మెల్యే వ్యాఖ్యల వివాదం

**న్యూఢిల్లీ, జులై 31:** శివసేన థాకరే వర్గం రాజ్యసభ సభ్యురాలు ప్రియాంకచతుర్వేదిపై ఎమ్మెల్యే సంజయ్ సిర్సత్‌చేసిన వ్యాఖ్యలపై తీవ్రధుమారం రేగింది. ఆమె అందంచూసే ఆదిత్యథాకరే ఆమెకు రాజ్యసభ సభ్యత్వం కట్టబెట్టారని చేసిన వ్యాఖ్యలపై ప్రియాంక ఘాటుంగా స్పందించింది. తాను ఎలా ఉన్నానో, ఎక్కవ ఉన్నానో ఎవరో చెప్పాల్సిన అవసరం లేదని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలని, ఈ వ్యాఖ్యలు మహిళల హుందాతనాన్ని కించపరిచేవిగా ఉన్నాయని మండిపడ్డారు. అదేవిషయమై థాకరే శివసేన మాజీ మంత్రి ఆదిత్యథాకరే కూడా ఆగ్రమం వ్యక్తంచేసారు. సంజయ్‌సిర్సత్ వక్రబుద్ధితో ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. నీచమైన మనస్తత్వం ఉన్నవారు ఎలా రాజకీయాల్లో ఉన్నారో తనకు అర్థం కావడంలేదని ఆదిత్యఠాక్రే తీవ్రస్థాయిలో విమర్శించారు. తన వ్యాఖ్యలను సిర్సన్ సమర్థించుకునే ప్రయత్నం చేసారు. అయితే థాక్రే వర్గానికి చెందిన మాజీ ఎంపి చంద్రకాంత్‌ఖైరే గతంలో ప్రియాంక చతుర్వేది గురించి తనతో ఈ వ్యాఖ్యలు చేసారని వాటినే ప్రస్తుతం తాను చెప్పినట్లు వివరణ ఇచ్చారు. 2019 వరకూ కాంగ్రెస్‌లో ఉన్న ప్రియాంక చతుర్వేది ఆ తర్వాత హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పి మహారాష్ట్రమాజీ సీఎం ఉద్ధవ్‌ఠాక్రే శివసేనలో చేరారు. 2019లో మహారాష్ట్రఎన్నికలు జరిగిన తర్వాత మరాఠా రాజకీయాల్లో రాజకీయ తుపాన్లు చెలరేగుత న్నాయి. ఎన్సీపీలో చీలిక తెచ్చిన అజిత్‌పవార్ బిజెపికి మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్సీపీ, శివసేన ఎంవిఎ కప్రభుత్వం ఏర్పాటుచేసాయి. తర్వాత శివసేనలో చీలిక తెచ్చిన ఏక్‌నాథ్‌షిండే తనవర్గం ఎమ్మెల్యేలు ఎంపిలతోకలిసి బిజెపి మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. ఇపుడు



ఎన్సీపీలో చీలక తీసుకురావడంతో మరోసారి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు తమన వర్గానికి మంత్రిపదవులు దక్కించుకోగలిగారు. ఇపుడు తాజాగా శివసేన వైరి వర్గాలు తరచూ ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోవడంతో వివాదాలు తారా స్థాయికిచేరుతున్నాయి. ఇందులోభాగంగానే ప్రియాంక చతుర్వేదిపై ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేయడంతో ఇపుడు మరో వివాదం చెలరేగుతోంది.

## లోక్‌సభలో ఆమోదం పొందిన సినిమాటోగ్రఫీ సవరణబిల్లు



**న్యూఢిల్లీ, జులై 31:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలకమైన సినిమాటోగ్రఫీ చట్టసవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాజ్యసభలో ముసాయిదా బిల్లును ఆమోదించిన తర్వాత లోక్‌సభలో సోమ వారం ఈ బిల్లును ఆమోదించారు. వయోపరిమితి రేటింగ్స్ కూడా కొంతమేర పెంచింది. కేంద్ర చలనచిత్ర ధృవీకరణ పత్రం సిబిఎఫ్‌సి ప్రకారంచూస్తే చలనచిత్రాలు ప్రదర్శనకు సంబంధించిన సర్టిఫికెట్ వచ్చినవిధంగా అనుమతులు జారీచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సెన్సార్‌షిప్ అధికారాలు మాత్రం సిబిఎఫ్‌సికే కేటాయించింది. సిబిఎఫ్‌సి వివిధసార్లు గడచిన కొన్ని దశాబ్దాలుగా అపవాదులు వస్తున్న సందర్భంలో చట్టాన్ని మరింత కట్టుదిట్టంచేసారు. ప్రభుత్వానికి మరోసారి సమీక్షచేసే అధికారాలను సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రద్దు అయ్యాయి. 1952 సినిమాటోగ్రఫీ చట్టం నుంచి ఆఅధికరణాన్ని రద్దుచేసారు. 2019నాటి బిల్లుకు సవరణలపై ఆనాటిచలనచిత్రరంగం తీవ్రంగా వ్యతిరేకించింది. అవసరమైతే ప్రభుత్వం అంటే కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వశాఖ సిబిఎఫ్‌సి జారీచేసిన పత్రాన్ని రద్దుచేయడం, లేదా సవరించి అనుమతించడం వంటివాటిని తిరిగి పొందుపరచడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తంచేసాయి. ప్రతిపక్ష అధికారపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో జరిగిన వాగ్యుద్ధం తర్వాత వీటిని ఆమోదించారు. సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ ఈ బిల్లుపై చర్చను ప్రవేశపెట్టి బిల్లు వివరాలను సుదీర్ఘంగా వివరించారు.

## రూ.20లక్షల విలువైన టమాటా లోడ్‌తో వెళుతున్న ట్రక్కు మాయం!

**బెంగుళూరు, జులై 31:** కర్ణాటకలోని కోలార్ ఎపిఎంసి యార్డ్ నుండి రాజస్థాన్‌లోని జైపూర్‌కు రూ.20 లక్షల విలువైన టమాట లోడ్‌తో వెళుతోన్న ట్రక్ కనిపించకుండా పోయింది. ఈ మేరకు ట్రక్కు యజమానులు కోలార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ట్రక్కు కనిపించకుండా పోయింది. ఈ మేరకు ట్రక్కు యజమానులు కోలార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ట్రక్కు శనివారం రాత్రి జైపూర్ చేరుకోవాల్సినప్పటికీ అక్కడకు వెళ్లలేదు. డ్రైవర్ సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం కోలార్‌లో ఉన్న ఎస్వీటి ట్రేడర్స్ యజమాని మునిరెడ్డి దుకాణం నుండి 11టన్నుల టమాటా లోడుతో ట్రక్కు జైపూర్‌కు బయలుదేరింది. శనివారంరాత్రి లారీ మధ్యప్రదేశ్‌లోని భోపాల్ టోల్‌గేట్ దాటినట్లు



మునిరెడ్డికి డ్రైవర్ సమాచారం ఇచ్చాడు. ఆదివారం ఉదయం ట్రక్కు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఫోన్‌చేయగా, నెంబర్ అందుబాటులో లేదని వచ్చింది. ట్రక్కు క్లీనర్ వద్ద మొబైల్ ఫోన్ లేదు. లారీకి అమర్చిన జిపిఎస్ ట్రాకర్ లొకేషన్ నుండి కూడా ఎలాంటి సమాచారం లేదు. దీంతో మునిరెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. ట్రక్కు కోలార్ నుండి సుమారు 1,600 కి.మీ. దూరం ప్రయాణించిన తర్వాత జాడ లేకుండా పోయింది. వాహనం ప్రమా దానికి గురైందా? ట్రక్కును హైజాక్ చేసి, దొంగిలించారా? మొబైల్ నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల ఫోన్ కలవడం లేదా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ట్రక్కు కనిపించకుండా పోవడంపై వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. టమాటా ధరలు అత్యధికంగా పలుకుతున్న ఈ సమయంలో ఆ ట్రక్కులో రూ.20 లక్షలకు పైగా టమాటా ఉంది.

## కిలో టమాటా రూ.250

**న్యూఢిల్లీ, జులై 31:** దక్షిణాదిరాష్ట్రాల్లోని భారీ వర్షాలకు విస్తారంగా సాగుచేసిన టమోటా పంట దెబ్బతినడంతో టమోటాలకు ఎక్కడలేని ధరలు పలికాయి. దేశవ్యాప్తంగా రాష్ట్రాల మండీల్లో ఎక్కువధరలు కొనసాగుతున్నాయి. హర్యానాలోని కొన్ని మండిల్లో కిలో టమోటా 250 రూపాయలకు సైతం చేరిందని చెపుతున్నారు. గతవారంలో కిలో 140 రూపాయలు ఉన్న టమాటాలు 200కు చేరింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రలనుంచి భారీగా టమోటాలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని టమాటా దిగుబడి పడిపోయింది. దిగుబడి లేకపోవడం డిమాండ్ పెరగడంతో ధరలు చుక్కలనంటుతున్నాయి. టమోటాలతోపాటు పచ్చిమిర్చి ధరలు కూడా పెరుగుతున్నాయి.కిలో 160 వరకూ కొన్ని మండిల్లో విక్రయాలు చేస్తున్నారు.

## సురక్షిత మంచినీరులేని 44% గ్రామీణ గిరిజన కుటుంబాలు




**న్యూఢిల్లీ, జులై 31:** గ్రామీణ భారతావనిలోని44 శాతం జనాభా ఇప్పటికీ కుళాయిలద్వారా సురక్షిత మంచినీటిని అందుకోలేకపోతున్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల జనాభాలో అత్యధికశాతం కుళాయి మంచినీటిని అందుకోలేకపోతున్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు జలశక్తి మంత్రి ప్రహ్లాద్ సింగ్‌పటేల్ మాట్లాడుతూ 2.17 కోట్లమంది గ్రామీణ గిరిజన కుటుంబాల్లో 1.2కోట్ల మందికి మాత్రమే కుళాయి కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రాల్లో అనేక మంది గిరిజన ఆవాసాలకు మంచినీటి వసతిని కల్పించలేకపోతున్నాయి. జార్ఖండ్, మధ్యప్రదేశ్; రాజస్థాన్, పశ్చిమబెంగాల్, వంటి రాష్ట్రాల్లో గిరిజన కుటుంబాలకు ఎక్కువ మంచినీటిని అందించలేకపోతున్నట్లు మంత్రి వివరించారు. 2024 నాటికి దేశంలోని ప్రతి గిరిజన ప్రాంతానికి కుళాయిలద్వారానే మంచినీటినిఅందించే లక్ష్యంతో ఉన్నామని, హర్‌ఘర్‌జల్ పథకాన్ని రాష్ట్రాల భాగసామ్యంతో పూర్తిచేస్తామని చెప్పారు. రాష్ట్రజలశక్తి సహాయ మంత్రి భిశ్వేశ్వర్ తుడు మాట్లాడుతూ కేంద్ర జలవనరుల సంఘం ఇందుకు సంబంధించిన డేటాను పర్యవేక్షిస్తున్నదని చెప్పారు. మొత్తం 146 సాగునీటి రిజర్వాయరల్లలో పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తోందన్నారు. వారంవారంఇందుకు సంబంధించిన బులిటెన్ వెలు వరిస్తుందన్నారు. తాజా సమాచారం ప్రకారం దేశంలోని 86 రిజర్వాయర్లలో 40శాతం వరకూ వాటి సామర్థ్యానికి 40శాతం తక్కువగానే ఉన్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## నేటి తెల్లవారుజామున జాబిలి కక్ష్యకు చంద్రయాన్-3

### అత్యంత క్లిష్టమైన ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్

**శ్రీహరికోట (తడ), జులై 31 ప్రభాతవార్త:** భారత ప్రతిష్టాత్మక ప్రయోగం చంద్రయాన్-3 మరో కీలక ఘట్టానికి చేరుకునే సమయం దగ్గరైంది. ప్రస్తుతం భూబదిలీ కక్ష్యలో తిరుగుతున్న ఈ ఉపగ్రహం సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మంగళవారం తెల్లవారుజామున జాబిలి కక్ష్యలోకి ప్రవేశించనుంది. జూలై 14న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రంనుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 ప్రయాణాన్ని ఇప్పటికే ఐదుసార్లు నియంత్రించారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ దాని కక్ష్యను పెంచుకుంటూ పోతున్నారు. ఇదిలావుంటే, కీలకమైన ప్రస్తుత పరీక్షలో 28 నుంచి 31 నిమిషాల పాటు శాటిలైట్‌లోని ఇంధనాన్ని మండిం చనున్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి 12 గంటల పైన 1.30 గంటలలోపు ఈ ఘట్టం పూర్తి చేయనున్నారు. దీనిని టిఎల్ఐ మాన్యువర్ ఫైరింగ్‌గా చెప్తున్నారు.

**ఇది క్లిష్టమైన ఆపరేషన్:** ఇస్రో శాస్త్రవేత్తలకు చంద్రుని కక్ష్యలో చంద్రయాన్‌ను చేర్చడం అత్యం త క్లిష్టమైన ఆపరేషన్‌గా ఉంది. ప్రస్తుతానికి భూకక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఒక్కసారిగా చంద్రుని కక్ష్యకు మళ్లించడం అంత తేలికైన పనికాదు. సెకనుకు ఒక కిలోమీటరు దూరం తిరుగుతున్న ఉపగ్రహాన్ని మూడు కిలో మీటర్ల వేగం నుంచి ఏకంగా 10.9 కిలోమీటర్ల వేగం పెంచితే భూకక్ష్య నుంచి చంద్ర కక్ష్యకు ఉన్న 3 లక్షలా



83 వేల కిలోమీటర్ల దూరం చేరుకోవాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ జరిగేట ప్పుడు సెకనుకు 10.9 కిలోమీటర్ల కన్నా కొంచెం ఎక్కువ వేగం అయినప్పటికీ అది అంతరిక్షంలోకి వెళ్లిపోతుందని తెలుస్తోంది. అప్పటికి చంద్రుని గురుత్వాకర్షణ తగ్గిపోయే ప్రమాదం ఉన్నందున ఇది అత్యంత క్లిష్టంగా మారనుంది. ప్రస్తుత కక్ష్య నుంచి అత్యంత అసా ధారణ కక్ష్యకు చంద్ర యాన్-3 ని చేర్చే క్రమంలో శాస్త్రవేత్తలు అమిత జాగ్రత్తలు తీసు కుంటున్నారు. ప్రస్తుతం చంద్ర యాన్-3 భూమికి దగ్గర దూరం పెరిజిలోకి వచ్చినప్పుడే దాన్ని వేగంగా చంద్ర కక్ష్యలోకి మళ్లించాల్సి ఉంటుంది. శాస్త్రవేత్తలు ఈ ప్రయోగంలో విజయవంతమైతే చంద్ర యాన్-3 ప్రయోగంలో కీలక ఘట్టాన్ని అధిగ మించిన వారవుతారు.

## నిర్మాణంలోని కల్వర్టు కూలి ఐదుగురు మృతి


### మృతుల్లో నలుగురు చిన్నారులే

**బెర్హంపూర్(ఒడిశా), జులై 31:** నిర్మాణంలో ఉన్న కల్వర్టు కూలిపోవడంతో నలుగురు చిన్నారులతో సహా ఐదుగురు వ్యక్తులుచనిపోయిన సంఘటన ఒడిశాలో చోటుచేసుకుంది. రాయగడ జిల్లాలోని కల్యానసింగ్‌పూర్ బ్లాక్‌లోని ఉపరసజా గ్రామంలో ఈసంఘటన జరిగింది. కల్వర్టు కింద బాధితులు స్నానాలు చేస్తుండగా కల్వర్టు కూలినట్లు తేలింది. ఐదుగురు వ్యక్తుల్లో 50 ఏళ్ల లక్ష్మీదార్ మినియాక, ఆతని కుమారుడు ప్రిన్స్, చరన్ మినియాక, సుమన్, మనోజ్ కులేసికాలు ఉన్నారు. మరో ఆరేళ్ల బాలుడు అనేష్ మినియాకాకకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించారు. రాయ్‌గడ ఎస్పీ వివేకానంద్ శర్మ ఈ సంఘటనను ధృవీకరించారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రెండుకోట్లతో రోడ్డు నిర్మించేందుకుగాను ఈశ్వర్‌చెట్టి అనే వ్యక్తి కాంట్రాక్టు సంపాదించాడని, అందులోభాగంగానే ఒక కల్వర్టు నిర్మాణ ంకూడా ఉందని తెలిపారు. 17 లక్షలతో ఈ కల్వర్టు నిర్మాణంజరుగుతోంది. రెండునెలలక్రితమే ఈ కల్వర్టు నిర్మాణం ప్రారంభం అయింది. షట్టరింగ్ పనులు పూర్తి చేసాకా కల్వర్టు నిర్మాణపనులు నిలిపివేసారు. వర్షాల కారణంగానే పని నిలిపివేసినట్లు కాంట్రాక్టరు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఇక్కడే గ్రామస్తులు స్నానాలు ఇతర అవసరాలకు వస్తుంటారు. వారి వంట పాత్రలను కూడా ఇక్కడే తోముకుంటుంటారని స్థానికులు తెలిపారు.




## నాలుగువేల డాలర్లకు భారత్ తలసరి ఆదాయం వృద్ధి

**న్యూఢిల్లీ,జులై 31:** భారత్‌లో తలసరి ఆదాయం 2030 నాటికి 70శాతం వృద్ధి నమోదుచేస్తుందని ఒక అధ్యయన నివేదిక వెల్లడించింది.ప్రస్తుతం దేశంలో తలసరి ఆదాయం 2450 డాలరుగా ఉందని, 2030 నాటికి నాలుగువేల డాలర్లకు పెరుగుతుందని ఒకనివేదిక వెల్లడించింది. ఆరు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేక్రమంలో భారత్‌లో తలసరి ఆదాయం కూడా క్రమేపీ పెరుగుతోందని సర్వేనివేదికప్రకటించింది. ఇందుకు సంబంధించి విదేశీ వాణిజ్యం ద్వారానే 2030 నాటికి 2.1 లక్షలకోట్ల డాలర్ల ఆదాయం సమకూరగలదని అంచనా ప్రస్తుతం 1.2 లక్షలకోట్ల డారల్లుగా ఉంది. జిడిపి అంటే స్థూల ఆర్థికవృద్ధి 3.5 లక్షలకోట్ల వ్యవస్థగా ఉన్న కాలంలోనే 1.2 లక్షలకోట్ల డాలర్ల వాణిజ్యం జరిగిందని తేల్చింది. ఇక గృహవినియోగ వ్యయం ద్వారా 3.4 లక్షలకోట్ల డాలర్లవరకూ జిడిపికి సమకూరుతుందని అంచనావేసారు. ప్రస్తుతం 2023 ఆర్థిక సంవత్సరాంతంనాటికి 2.1 లక్షలకోట్ల డాలర్లుగా ఉందని స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు తన వారాంతపు నివేదికలో వెల్లడించింది. గృహవినియోగ వ్యయం ద్వారా సమకూరే జిడిపివృద్ధి 10శాతం గా ఉంటుందని జిడిపిలోప్రస్తుతం గృహవినియోగం వాటా 57శాతంగా ఉందని బ్యాంకు వివరించింది. గతవారంలోనే ప్రధాని మోడీ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని, ఎన్నికల్లో గెలిచి మళ్లీ పగ్గాలు చేపట్టిన వెంటనే ఆర్థికవ్యవస్థ రూపురేఖలు మారిపోతాయని వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితోభారత్ అమెరికా, చైనా తర్వాత అతిపెద్ద మూడో ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం జపాన్ మూడోస్థానంలోను, జర్మనీ నాలుగోస్థానంలోను ఉంది. దీన్నిబట్టి చూస్తే తొమ్మిదిదేశాలు ఎగువ మధ్యఆదాయ దేశం హోదాకు చేరుకుంటున్నాయి. అంటే 4 వేల డాలర్ల తలసరి ఆదాయంతో ఉండే స్థాయికి చేరుతున్నాయని బ్యాంకు సర్వేనివేదికలో పొందుపరిచింది. ప్రస్తుతం తెలంగాణ తలసరి ఆదాయంలో ఎక్కువ స్థానంలో ఉంది. 2,75,433 రూపాయలు లేదా డాలర్లలో చూస్తే 3360 డాలర్లుగా ఉంది. ఆ తర్వాత కర్ణాటక 2,65,623, తమిళనాడు 2,41,131, కేరళ,2,30,601, ఆంధ్రప్రదేశ్ 2,07,771 రూపాయల తలసరి ఆదాయంతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచాయి. స్టాన్‌సి నివేదిక ప్రకారం చూస్తే గుజరాత్ 2030నాటికి అగ్రస్థానానికి చేరుతుందని, ఆ తర్వాత మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, హర్యానా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు ఉంటాయని తేల్చింది. అయితే మరో మూడు రాష్ట్రాలపేర్లను మాత్రం స్టాన్‌సి సర్వే నివేదికలో ప్రసాతవించలేదు. వీటితో తెలంగాణ, ఢిల్లీ, కర్ణాటక, హర్యానా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మొత్తంగా జాతీయ జిడిపిలో 20శాతం వాటాతో ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 2030నాటికి ఆరువేల డాలర్ల తలసరి జిడిపితో ఉంటాయని కూడా అంచనా వేసింది. యుపి, బీహార్ రాష్ట్రాలు 25శాతం దేశ జనాభాలో వాటాగా ఉన్నాయి. వీటి తలసరి ఆదాయం రెండువేల డాలర్లలోపే ఉంది. 2030నాటికి కూడా ఆస్థాయిని మించి వెళ్లే అవకాశాలు తక్కువేనని వివరించింది. అలాగే 2020 నాటికి ఉద్యోగ జనాభా సగటు వయసు 64.2శాతంగా ఉంది. 2030 నాటికి 64.8శాతానికి చేరుతుంది. అయితే 2040నాటికి మాత్రం63.6శాతానికి చేరుతుందని, ఆ తర్వాత 2050 నాటికి 61.1శాతం మాత్రమే ఉంటుందని తేల్చింది.



## ఇక రష్యా భూభాగంలోనే యుద్ధం: జెలెన్‌స్కీ

**మాస్కో, జులై 31:** భవిష్యత్తులో యుద్ధ భూమి రష్యాలోకి మారుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. రష్యా రాజధాని మాస్కోలోని వినుకోవా అంతర్జాతీయ విమానాశ్రయమే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరిగిన తర్వాత ఆయన స్పందించారు. రష్యా భూభాగంలో దాడులు ఇరు దేశాల మధ్య యుద్ధంలో సహజమైన అనివార్య న్యాయ ప్రక్రియగా అభివర్ణిం చారు. ఓ విడియో సందేశంలో జెలెన్‌స్కీ ప్రసంగించారు. ఉక్రెయిన్ రోజురోజుకు బలపడుతోందని పేర్కొన్నారు. 'రష్యా చెబుతున్న ప్రత్యేక సైనిక చర్యలో నేడు 522వ రోజు. వాస్తవానికి ఈ యుద్ధం మొదలుపెట్టిన సమయంలో రష్యా కేవలం



వారాల్లోనే ముగించవచ్చని భ్రమించింది. కానీ క్రమంగా యుద్ధం రష్యా భూభాగంలోని ప్రధాన ప్రాంతాలకు పాకుతోంది' అని వ్యాఖ్యానించారు. కానీ ఆ దాడులకు ఉక్రెయిన్‌దే బాధ్యత అని ఎక్కడా అంగీకరించలేదు. రష్యాలో గందరగోళం సృషించడానికి ఉక్రెయిన్ గత కొన్ని నెలలుగా ఇదే విధానం అనుసరిస్తోంది. ఉక్రెయిన్ నుంచి దూసుకొచ్చిన డ్రోన్లు మాస్కో సిటీ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని రెండు బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలపై విరుచుకుపడ్డాయి. ఈ పేలుళ్లు, మాస్కో నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. వినుకోవా విమానాశ్రయాన్ని ఓ గంటపాటు తాత్కాలికంగా మూసివేశారు. నెల రోజుల్లో మాస్కోపై ఇది నాలుగో డ్రోన్ దాడి. ఈ వారంలోనే మూడోది కావడం విశేషం. తాజాగా మరో డ్రోన్ రోస్టోవ్ ప్రాంతంలో దాడి చేసింది.'ఓ మానవ రహిత విమానం డరగవోవ్కా ప్రాంతంలో కూలిపోయింది' అని ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఇటీవల ఉక్రెయిన్ క్షిపణిదాడి చేసిన టాగన్రోగ్ ప్రాంతానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో తాజాగా ఈ డ్రోన్ పడింది. ఇది ఎక్కడి నుంచి వచ్చిందనే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

# తెలంగాణలో పంజాబ్ తరహా రైతునిధి ఏర్పాటు చేయండి



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న జాతీయ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ సుఖ్‌పాల్‌సింగ్‌ఖైరా

## పశువు మృతి చెందితే రూ. 65 వేలు
## వరికి 20వేలు, పత్తికి 15 వేలు నష్టపరిహారం చెల్లించండి
## జాతీయ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ సుఖ్‌పాల్‌సింగ్ డిమాండ్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పది లక్షల కోట్లతో రైతునిధి ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా రైతుకు భరోసా కలిపించాలని, పంజాబ్ తరహాలో తెలంగాణలో రైతునిధి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, జాతీయ కిసాన్ సెల్ ప్రెసిడెంట్ సుఖ్‌పాల్‌సింగ్‌ఖైరా డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వరికి ఎకరాకు 20వేల రూపాయలు సహాయం చేయాలని ఆయన కోరారు. పత్తికి 15వేల రూపాయలు, వాణిజ్యపంటలకు ఎకరాకు 10వేలు చొప్పున సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పంటపొలాలో ఇసుక మేటవేస్తే 50వేల రూపాయలు సాయం చేయాలని కోరారు. పశువులు కోల్పోయిన రైతుకు ఒక్కో పశువుకు 65వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ఇళ్ళు పూర్తిగా కూలిపోతే ఐదు లక్షల రూపాయలు, పాక్షికంగా కూలితే లక్ష రూపాయలు చెల్లించాలని సూచించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రైతునిధి ప్రకృతి వైపరిత్యాలు సంభవిస్తే అందులోనుంచి నష్టపరిహారం అందిస్తుందని ఆయన వివరించారు. దేశవ్యాప్తంగా రైతులకు భరోసా కలిపించేందుకు పది లక్షల కోట్లతో రైతు నిధి ఏర్పాటు చేయాలని బిజెపి కేంద్రసర్కార్‌ను ఆయన కోరారు. మద్దతు ధర పంటలభీమా స్వామినాథన్ కమిటీ సిఫార్సులు 2024 కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉంటాయని ఆయన చెప్పారు.
బిజెపి వ్యాపారుల పార్టీ అని నిందించారు. రైతుల సమస్యలు తీర్చడంలో బిజెపికి చిత్తశుద్ధిలేదు. బిఆర్ఎస్ ఇతర రాష్ట్రాలలో ప్రకటనలు ఇచ్చి ఖర్చుచేసి ఇక్కడ అణగారిన వర్గాలను రైతులను ఇబ్బంది పెడుతుందని ఆయన ఆవేదన చెందారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ రైతులను ఆదుకోవడంలో విఫలమైంది.

# నర్మెటలో బయటపడిన 17వ శతాబ్దపు ఇనుప బట్టీలు



నర్మెటలో బయటపడిన 17వ శతాబ్దపు ఇనుము బట్టీ

**నంగునూర్, జులై 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నర్మెటలో 17వ శతాబ్దం నాటి ఇనుము బట్టి బయటపడిందని కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధక సభ్యులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. నర్మెట శివారులో ఇనుము తయారీ బట్టిని గుర్తించినట్లు తెలిపారు. బట్టీ ఇటికెలతో కాల్చిన మట్టిగొట్టాలతో నిర్మించినట్లు తెలుస్తోందన్నారు. ఇటుకలు 7,8 అంగుళాల పొడవు, 4 అంగుళాల వెడల్పు, 3 అంగుళాల మందంతో ఉన్నాయన్నారు. మట్టిగొట్టాలు అమర్చడానికి తగినట్టు ఇటుకలతో అర్థవృత్తాకరాపు గాడులు చేయబడి ఉన్నాయన్నారు. గొట్టాలతో కరిగించిన ఇనుం ప్రవహించేదని ఒక గొట్టంలో ఇరుక్కొని ఉన్న ఇనుం వల్ల తెలుస్తుందన్నారు. ఈ ఇటుకలు, మట్టిగొట్టాల తయారీ అధారంగా 17వ శతాబ్దపునాటి ఇనుము తయారీ బట్టిగా చరిత్ర కారులు అంటున్నారు. ఉమ్మడి నిజామాద్ జిల్లా కోనసముద్రంలో ఇటువంటి కాల్చిన మట్టిగొట్టాలు, ఇనుము లభించినట్లు తెలిపారు.

# అత్యల్ప బకాయిలు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఫస్ట్

## రాష్ట్ర మొత్తం అప్పులు రూ.5.17 లక్షల కోట్లు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యల్ప బకాయిలు ఉన్న ఐదు ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ నిలిచింది. వివిధ ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ల రుణాలతో సహా తెలంగాణ మొత్తం బకాయిలు 5.17 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం రాష్ట్ర యాజమాన్యంలోని కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా పొందిన రుణాలతో సహా అన్ని బకాయిలు కలిపి 5.17 లక్షల కోట్ల రూపాయలుగా వెల్లడైంది. గత ఐదేళ్లలో బాకీలు 2019 మార్చిలో 1.9 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి.
కరోనా ఆర్థిక సంక్షోభం తర్వాత మార్చి 2021 నాటికి 2.71 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. కాగా మార్చి 2023 నాటికి తమిళనాడులో అత్యధికంగా 7.53 లక్షల కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్ 7.1 లక్షల కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 6.08 లక్షల కోట్ల రూపాయలు, పశ్చిమ బెంగాల్ 5.37 లక్షల కోట్ల రూపాయలు, కర్నాటక 5.35 లక్షల కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్ 4.42 లక్షల కోట్ల రూపాయలు, గుజరాత్ 4.23 లక్షల కోట్ల రూపాయలు, కేరళ 3.9 లక్షల కోట్ల రూపాయలు, మధ్య ప్రదేశ్ 3.78 లక్షల కోట్ల రూపాయల మేర రుణాలు ఉన్నాయి.

# ఓఆర్ఆర్‌పై కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి

## ఖరారైన కొత్త స్పీడ్ లిమిట్స్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు ప్రాంతాలను కలుపుతూ ఏర్పాటైన అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)పై సోమవారం నుంచి కొత్త ట్రాఫిక్ ని బంధనలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో ఓఆర్ ఆర్‌పై నాలుగు లేన్లలో వేగపరిమితు (స్పీడ్ లిమిట్స్)లను కూడా ఖరారు చేశారు. ఈ మేరకు సైబరాబాద్ కొత్వాల్ స్టీపెన్‌రవీంద్ర ఆదేశాలు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం మొదటి రెండవ లేన్‌లలో 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్లేందుకు అను మతి వుంది. అంతకు మించి వేగంగా వెళ్లరాదు. ఈ రెండు లేన్లలో కనిష్టవేగం 80 కిలోమీటర్ల వరకు వుండవచ్చు. అంతకు తక్కువవేగంగా ప్రయాణించి సాటి వాహన దారులను ఇబ్బందులకు గురిచేయరాదు. ఇక మూడో నాలుగవ లేన్లలో గరి ష్టంగా 80 కిలోమీటర్లు కనిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిం చేందుకు వాహనదారులకు అనుమతి వుంది. ఇక ఓఆర్ఆర్‌లో కనీస వేగం 40 కిలోమీటర్లుగా నిర్ధారించగా అంతకు తక్కువ వేగంతో వెళ్లే వాహనాలను అనుమతించరు. ఓఆర్ఆర్ సైబ రాబాద్‌లో పాటు రాచకొండ పరిధుల్లో వుండడం విదితమే. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు వారధిగా వున్న ఈ మార్గంపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుండడం తెలిసిందే. ఇదే సమయంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా ఎక్కువగానే వుంటోంది. ఓఆర్ఆర్‌పై ఎప్పుడు ప్రమాదం జరిగిన ప్రాణ నష్టం భారీగానే వుంటు ఒడడం మరో విశేషం. ఇలా జరిగేందుకు వాహనదారులు పరిమితికి మించిన వేగంతో ప్రయాణించడం ఒక కారణం కాగా ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం మ రో కారణంగా చెప్పాలి. వీటన్నింటి నేపథ్యంలో ఓఆర్ఆర్‌పై కొత్త ట్రాఫిక్ నిబంధనలు అమల్లోకి తెచ్చారు. కొత్త నిబంధనలు ఓఆర్ఆర్‌పై ప్రమాదాలను ఏ మేరకు నివారిస్తాయో...? వీటిని వాహన దారులు ఏ మేరకు పాటిస్తారనేది చూడాల్సి వుంది. కాగా ఈ నిబంధనల్లో మరికొన్ని కూడా వున్నాయి. వాటి వివరాలు ఇలావున్నాయి.
ఇక వాహనాల వేగ పరిమితి ఇలావుండగా లేన్ల మధ్య జిగ్‌జాగ్ కదలికలను అనుమతించరు. ఒకలేన్లో ఆ లేన్‌కు సంబంధించినంత వేగంతో వెళ్లే వాహన దారులు తక్కువ వేగంతో వెళ్లాలనుకుని మరోలేన్‌లోకి మారాలను కున్నపుడు ఇండికేటర్ వేసుకుని ఆ తరువాత వాహనాన్ని మరో లేన్‌లోకి మార్చాల్సి వుంటుంది. ఒఆర్ఆర్‌లో గల నాలుగు లేన్లలో ఏ లేన్‌లో కూడా వాహనం ఆపరాదు. ఒఆర్ఆర్‌పై ప్రయాణించే వాహనాలు ఎక్కడ వాహనాలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకోకూడదు. ఒఆర్ఆర్‌పై ద్విచక్ర వాహనదారులకు పాదచారులకు అనుమతిలేదు.

# ఐటి కారిడార్‌లో లేడీస్ స్పెషల్ ఆర్టీసి బస్

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** హైదారాబాద్ ఐటీ కారిడార్‌లో ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న లేడీస్ ఆర్టీసీ స్పెషల్ బస్ ప్రారంభమైంది. జేఎన్‌టీయూ నుండి వేవ్ రాక్ మార్గంలో ఈ ప్రత్యేక బస్సును సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు ట్విట్టర్‌లో సంస్థ అధికారులు ఈ విషయాన్ని ట్విట్ చేశారు. మహిళా ప్రయాణీకుల సౌకర్యార్థం త్వరలోనే మరిన్ని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐటీ కారిడార్‌లో రాకపోకలకు ఈ ప్రత్యక బస్సు సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకోవాలని కోరారు.

# కృష్ణానదిలో మొదలైన జలకళ

## నెమ్మదించిన గోదావరి

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** గోదావరినది నెమ్మదిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో ప్రమాద హెచ్చరికలు క్రమంగా ఉపసంహరిస్తున్నారు. ఎస్సారెస్పీ16గేట్లు ఎత్తి 44448 క్యూసెక్కుల నీరు గోదావరిలోకి వదిలారు. 52548 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఎస్సారెస్పీలోకి ఎగువ నుంచి వస్తున్నది. ప్రస్తుతం ప్రాజెక్టులో 84.81 టిఎంసిల నీరు ప్రాజెక్టులోకి చేరింది. గోదావరి నదిలో వరద నెమ్మదిస్తున్నది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న క్యాచ్‌మెంట్ ఏరియా మొత్తం నుంచి 89273 క్యూసెక్కుల వరదనీరు మాత్రమే గోదావరి నదిలోకి వచ్చిచేరుతుండగా భద్రాచలం వద్ద 819285క్యూసెక్కుల నీరు కిందికి వెళ్ళుతున్నది. కడెంలో 4.98టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపల్లిలో 16.54 టిఎంసిలు, పార్వతి బ్యారేజీలో 4.96 టిఎంసిలు, ఎగువ మానేరులో 2.20టిఎంసిలు, మధ్యమానేరులో 20.34టిఎంసిలు, దిగువ మానేరులో 23.04 టిఎంసిలు, సరస్వతి బ్యారేజిలో 6.61 టిఎంసిలు నీటినిల్వలు ఉన్నాయి. కొమరవెల్లి మల్లన్నసాగర్‌లో 50 టిఎంసిల నీరు గరిష్టంగా నిలువ చేసే అవకాశం వుండగా అక్కడ 11.089 టిఎంసిలు నిల్వఉంది. కొండపోచమ్మ రిజర్వాయర్‌లో 15 టిఎంసిల గరిష్ట నీటి నిల్వసామర్థ్యంకు గాను 8.960 టిఎంసిలు మాత్రమే వచ్చిచేరింది. అన్నపూర్ణలో 3.321 టిఎంసిలు, రంగనాయకసాగర్ 2.850 టిఎంసిలు నిల్వ ఉంది. అయితే కృష్ణానదిలో జలకళ మొదలైంది. జూరాల నుంచి వరద వస్తుండటంతో శ్రీశైలంలోకి నీటి ప్రవాహంమొదలైంది. జూరాలలో గరిష్టంగా 9.66 టిఎంసిల నీరు నిలువచే అవకాశం వుండగా ఇప్పుడు అక్కడ 7.33 టిఎంసిల నీరు నిల్వచేయబడింది. శ్రీశైలంలోకి82,175 క్యూసెక్కుల వరద వస్తున్నది. దీనితో 78.75 టిఎంసిల నీరు జలాశయంలోకి వచ్చింది. 215.81 టిఎంసిలు గరిష్టంగా శ్రీశైలం నీటి నిలుపుసామర్థ్యం కలిగి ఉంది. బహుళార్థకసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు నీటి వరద కొనసాగడంలేదు. ఆలమట్టిలో 106.67 టిఎంసిల నీరు ప్రస్తుతం నిల్వ ఉంది. ఆలమట్టికి గరిష్టంగా 129.72 టిఎంసిలు నిల్వచేసే సామర్థ్యం కలదు. ఆలమట్టి నుంచి 57000 క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌లో 37.64 టిఎంసిల నీరు నిల్వచేసే సామర్థ్యం వుండగా 35.64 టిఎంసిలు నీరు అందులోకి వచ్చి చేరింది. నారాయణపూర్ లోకి 55000 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నది. కిందకు 48825 క్యూసెక్కుల నీరు వదలుతున్నారు. ఉజ్జయిని లో 117.24 టిఎంసిల గరిష్ట నీటి నిల్వ సామర్థ్యంకు గాను 62.28 టిఎంసిల నీరు వుంది. 15163 క్యూసెక్కుల నీరు ఉజ్జయినిలోకి వరదగా వస్తున్నది. కోయిల్‌సాగర్‌లో 1.47, తుంగభద్రలో 76.32 టిఎంసిలు, నాగార్జునసాగర్‌లో 140.32 టిఎంసిలు పులిచింతలో 32.45 టిఎంసిలు నీరు వుంది.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

# వివిధ కోర్సుల ప్రవేశపరీక్షల సవరించిన తేదీలు

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 31, ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను వివిధ కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు తేదీలను ఆగస్టు 8, 9లకు సవరిస్తున్నట్లు విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ డా. బి.రాధ బుధవారం మీడియాకు తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షా కేంద్రంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలు ఆగస్టు 8 మంగళవారం ఉదయం 11 నుండి 12.30గంటల వరకు ఎం.ఎ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ జ్యోతిషంలో; సాయంత్రం 4.00 నుండి 5.00గంటల వరకు బి.ఎఫ్.ఎ.లో; ఆగస్టు 9 బుధవారం ఉదయం 11 నుండి 12.30గంటల వరకు ఎం.ఎ తెలుగు; మధ్యాహ్నం 2.00 నుండి 3.30గంటల వరకు ఎం.ఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజంలో; సాయంత్రం 4.00 నుండి 5.30గంటల వరకు బి.ఎల్ఐ.ఎస్‌సి కోర్సుల్లో జరుగుతాయని వివరించారు.
బి.ఎఫ్.ఎ అభ్యర్థులకు ఆగస్టు 8 బుధవారం ఉదయం 11గంటల నుండి ప్రాయోగిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బి.ఎఫ్.ఎ ప్రాయోగిక పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆబ్జెక్టివ్ డ్రాయింగ్ పరీక్షలు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మెమోరీ డ్రాయింగ్ పరీక్ష మధ్యాహ్నం 12 నుండి 1.00గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు డ్రాయింగ్ బోర్డు, పెన్సిల్స్, కలర్ పెన్సిల్స్ తెచ్చుకోవాలని సూచించారు. ముఖ్యగమనిక : అభ్యర్థులు ఇటీవలే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుంటే పాత హాల్‌టికెట్‌తో పరీక్షకు హాజరు కావచ్చునని, ఇంకా ఎవరైనా అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోకపోతే ఇప్పుడు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

# వరదల్లో నష్టపోయిన రైతులకు చేయూతనివ్వండి

- వరద గోడు పరిష్కరించకపోతే ప్రజాపోరాటం
- సిఎస్‌కు కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి వినతిపత్రం

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ వర్షాలతో పెద్ద విపత్తు జరిగితే ప్రభుత్వం నిర్లిప్తంగా వుందని రాజకీయ అవసరాల కోసం మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేశారని ఏఐసిసి కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం ఎఐసిసి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని కలిసి వినతిపత్రం అందించారు. వరద బాధలతో ప్రజలు, రైతులు వుంటే ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రగతిభవన్ నుంచి అడుగు బయటపెట్టకపోవడం ఏమిటని కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి విమర్శించారు. పదిహేను రోజులుగా వరుస భారీవర్షాలతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతుంటే సిఎం కెసిఆర్ భరోసా ఇవ్వలేకపోయారని ఆయన ఆరోపించారు. సిఎస్ శాంతి కుమారిపై నమ్మకం వుందని మా వినతిపత్రం కెబినెట్‌కు నివేదిస్తారని ఆయన చెప్పారు, రైతులకు రుణమాఫి సకాలంలో చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో వుందని వెంటనే రుణమాఫీ చేయాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. వర్షాలకు ఉత్తర తెలంగాణ ఆగమైంది. వేల కోట్ల ఆస్తులు దెబ్బతిన్నాయి. రోమ్‌నగరం తగలబడ్తుంటే అక్కడి రాజు ఫిడేల్ వాయిం చినట్లు మన కెసిఆర్ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ఇతర రాష్ట్రాల నేతలను స్పెషల్ ఫ్లయిట్స్‌లో రప్పించుకొని కండువా కప్పుతున్నాడని వరదల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులు, పంటలు కోల్పోతే కెసిఆర్ ఫామ్‌హౌజ్ కే పరిమితం అయ్యారు. సిరిసిల్లలో ప్రజలు ఆగమైతే కెటిఆర్ కదలరు. ఒకే పశువులకొట్టంలో వందల పశువులు మృతిచెందాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కొట్టుకొని పోయాయి. పంట పొలాలలో ఇసుక మేటలు వేశాయి. కరెంటు స్తంబాలు విరిగాయి కానీ కెసిఆర్ కెటిఆర్ ఎట్లా దోచుకోవాలనే ఆలోచనతో వున్నారని ఆరోపించారు. రైతులను ఆదుకోవాలని చనిపోయి కుటుంబాలను ఆదుకోవాలని సాయంత్రం మంత్రి మండలిలో ఈ నిర్ణయాలు తీసుకోకపోతే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. సిరిసిల్ల జిల్లాలో వరదలకు అంతా పూర్తిగా జలమయం అయిపోయింది మంత్రిగా వున్న కెటిఆర్ ఆయన నియోజకవర్గంకు రాలేదని ముఖ్యమంత్రి ప్రగతి భవన్ నుంచి బయటకు రావడంలేదని ఇదిగో నా ప్రభుత్వం ఉంది ఆదుకుంటామనే ప్రకటన చేయకపోవడం దురదృష్టం అని ఆయన అన్నారు. తెలంగాణలో పోలీసు రాజ్యం నడుస్తున్నదని నియోజకవర్గాలకు మంత్రులు వస్తే ప్రతి పక్షనేతలను అరెస్టు చేయడం రివాజుగా మారిందని ఆయన ఆరోపించారు. రుణమాఫిపై కేబినెట్ నిర్ణయం తీసుకోవాలని డిమండ్ చేశారు.

# మీడియాతో సమన్వయంగా పనిచేస్తాం

## ఎయిర్ కమడోర్ పంకజ్‌జైన్
## హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో మీడియా ఓరియంటేషన్ క్యాప్సూల్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎయిర్ కమడోర్ పంకజ్‌జైన్

**హైదరాబాద్ (అల్వాల్), జులై 31, ప్రభాతవార్త:** మీడియాతో సహేతుకమైన సంబంధాలను పెంపొందించుకోవడం పారదర్శకతతో కూడిన సమాచారాన్ని అందించడానికి భారతీయ వాయుసేన నిబద్ధతతో పని చేస్తుందని హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ కమాండెంట్ ఎయిర్ కమడోర్ పంకజ్‌జైన్ పేర్కొన్నారు. సోమవారం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో మీడియా ఓరియంటేషన్ క్యాప్సూల్ జరిగింది. ఎయిర్ కమడోర్ ఓరియంటేషన్ ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు. దేశ రక్షణలో వాయుసేన నిర్వహిస్తున్న పాత్రకు సంబంధించిన ప్రతి అంశం పౌరుల చెంతకు చేరే విషయంలో మీడియా కీలకమన్నారు. సైనిక చర్యలు, ప్రకృతి వైపరిత్యాలు ఇతర మానవీయ సేవలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. రక్షణశాఖ నియమ నిబంధనలు ప్రకారం మాత్రమే తాము నడుచుకోవాల్సి ఉంటుందన్నారు. సమాచారం సేకరణలో వాస్తవాలను మీడియా సరి చూసుకోవాలని కోరారు. వాస్తవ విషయాలుతో కూడిన సమాచారాన్ని మీడియాతో పంచుకోవడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శిక్షణా కార్యక్రమాలు నుంచి ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లు నిర్వహణకు వరకు అత్యంత కీలమని తెలిపారు. ఆత్మనిర్భరతకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. త్రివిధ దళాలులో యువతకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సాహసోపేతమైన జీవితం దేశ రక్షణ కోసం పౌరునిగా తన వంతు పాత్రను పోషించాలనుకునే వారు సైనిక దళాలులో చేరాలని ఆయన కోరారు. వాయుసేన నిర్వహిస్తున్న పాత్రను ప్రజలు చెంతకు చేరే విషయంలో మీడియా సహకరించాలని ఆయన కోరారు. అనంతరం స్టేషన్‌లో సాగుతున్న శిక్షణాంశాలను మీడియాకు ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. హాకీంపేట్, బేగంపేట్, బీదర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లుతో పాటుగా దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి చెందిన ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చెరువులోనే శ్మశానవాటిక!

## నీటిలో నడుచుకుంటూ వెళ్లి అంత్యక్రియలు చేసిన వైనం
## సిఎం కెసిఆర్ ఇలాకాలో జరిగిన ఘటన



మల్లయ్య మృతదేహంతో చెరువులో నుండి నడుచుకుంటూ వెళ్తున్న బంధువులు

**గజ్వేల్, జులై 31, ప్రభాతవార్త:** మనిషి చనిపోయిన బాధ కన్నా అంత్యక్రియలకు చోటుకరవై మోకాలు లోతు చెరువు నీటిలో నడుచుకుంటూ వెళ్లి అంత్యక్రియలు చేయవలసి వచ్చింది. ఇలాంటి దుస్థితి ఎక్కడో కాదు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గమైన గజ్వేల్- ప్ర జ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో చోటుచేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆదేశాలు జారీ చేస్తే అధికారులు, ప్రజాప్రతినిధులు వైకుంఠధామాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడం విడ్డూరంగా ఉంది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో 16వ వార్డు, 4వ వార్డుకు సంబంధించి ఎవరైనా మరణిస్తే ఊర చెరువు వద్ద గడ్డపై అంత్యక్రియలు నిర్వహించేవారు. గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా స్మశానవాటిక పూర్తిగా నీటితో మునిగిపోయింది.
ఇదిలా ఉండగా ఆదివారం ప్రజ్ఞాపూర్‌లోని 16వ వార్డుకు చెందిన ఒగ్గు కళాకారుడు సొంటిరెక్క మల్లయ్య అనారోగ్యంతో మరణించగా అతని అంత్యక్రియలు చెరువు వద్ద ఉన్న స్మశానవాటికలో చేద్దామని గ్రామానికి చెందిన వారి బంధువులు చెరువు వద్దకు వెళ్ళి చూడగా చెరువు నిండుకుండలా తయారైంది. దాంతో చేసేదేమీ లేక చెరువు నీటిలో నుండి నడుచుకుంటూ వెళ్ళి గడ్డపై అంత్యక్రియలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ మున్సిపల్‌లో ఎంతోమంది బడా నాయకులు ఉన్నా వైకుంఠధామం నిర్మాణం కోసం స్థలాన్ని సేకరించడంలో విఫలమయ్యారు. ప్రజ్ఞాపూర్‌లో 4 వార్డులు ఉన్నప్పటికీ 3,15 వార్డుల్లో సైతం వైకుంఠధామం నామమాత్రంగా పనులు నిర్మించి మధ్యలో ఆపివేశారు. అప్పటి అడిషనల్ కలెక్టర్ ముజామిల్‌ఖాన్ రెండుసార్లు వైకుంఠధామాన్ని సందర్శించి అసంపూర్తిగా ఉన్నది పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు నిర్వహించలేదు. 5వేల జనాభా కలిగిన ప్రజ్ఞాపూర్‌లో వైకుంఠధామం లేకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు వాపోతున్నారు.

# వర్షాల నేపథ్యంలో విత్తన అవసరంపై అంచనా

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** తెలంగాణాలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటల స్థానంలో మళ్లీ విత్తేందుకు అవసరమైన విత్తనాలకు సంబంధించి వ్యవసాయ శాఖ అంచనాలు వేస్తోంది. నాట్లు పనులు ఊపందుకున్న తరుణంలో రాష్ట్రంలో వర్షాలు కురిశాయి. ములుగు, భూపాలపల్లి, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ తదిర జిల్లాల్లో మొలకెత్తే దశలోనే వరదల కారణంగా పంటలు దెబ్బతిన్నాయి. దీంతో మళ్లీ పంటలు వేసుకునేందుకు విత్తన లభ్యతపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో దెబ్బతిన్న పంటల స్థానంలో మళ్లీ నాటేందుకు అవసరమైన విత్తనాల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

# నేర చరితులను గుర్తించి టిక్కెట్లు ఇవ్వకూడదు

- ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

**హైదరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** నేరచరిత్ర ఉన్న రాజకీయ నాయకులను గుర్తించి వారి గురించి ప్రజల దృష్టికి తీసుకెళ్లి ఆయా పార్టీలు టికెట్లు ఇవ్వకుండా ప్రయత్నం చేయాలని పలువురు వక్తలు అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఫౌండర్ పద్మనాభరెడ్డి అధ్వర్యంలో "ఎన్నికలు -అభ్యర్థుల ఎంపిక "అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి పద్మనాభరెడ్డితోపాటు లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అకునూరి మురళి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్బంగా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీకి డబ్బు, కులం ప్రధాన అంశంగా మారిందని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే కనీసం 40కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో నేరచరితలు కలిగిన వారు పోటీ చేయకుండా రిటైర్డ్ ఐఏఎస్, ఐపిఎస్‌లతో ఏర్పాటు చేసిన ఫొగ్ ప్రయత్నం చేస్తుందన్నారు. ముఖ్యంగా పోలీస్టేషన్‌లలో ఎమ్మెల్యే చెబితేనే కేసులు నమోదు, తొలగింపుల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. నేర వ్యవస్థను కూని చేయాలంటే చట్టబద్ధమైన పాలన జరగాలని న్యాయం అనేది కేవలం అధికార పక్షానికి కాకుండా అన్ని పక్షాలకు జరిగే విధంగా ఉండాలన్నారు. మాజీ ఐఏఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కూతరు మానాన్న కబ్జాదారు అని చెప్పినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ నా ధర్మానాకి అడ్డువస్తే చంపేస్తానన్నా ఎటువంటి చర్యలు లేవన్నారు. మేధావులు రాజకీయ దొంగలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. నేటి కాలంలో రాజకీయాలు దుర్మార్గంగా తయారయ్యాయని పార్టీ అధ్యక్షులకు డబ్బులిచ్చి ఎమ్మెల్యే సీట్లు కొనుక్కుంటున్నారని ..అదేపద్ధతిలో మంత్రి పదవులు కొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 12మంది ఎమ్మెల్యేను కెసిఆర్ దుర్మార్గంగా కొనుగోలు చేశారని మండిపడ్డారు. స్పీకర్ వారిని డిస్ క్వాలిఫై చేయాల్సి ఉన్నా అది జరగలేదన్నారు. కావున మేధావులంతా కలిసి ప్రజాస్వామ్య పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ స్వచ్ఛంద సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ



## త్వరలో కాచిగూడ-బెంగళూరు మధ్య 'వందేభారత్'

**హైదరాబాద్ (మెట్టుగూడ), జులై 31 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా మరో వందే భారత్ ట్రైన్ పరుగులు పెట్టనుంది.ప్రస్తుతం హైదరాబాద్ టు తిరుపతి..తిరుపతి టు హైదరాబాద్ టువిశాఖపట్నం టు హైదరాబాద్ వందే భారత్ రైళ్లు నడుస్తుండగా తాజాగా మరో రైలు ఆగస్టులో ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. కాచిగూడ టు బెంగళూర్‌ల మధ్య రైలు నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వందేభారత్ రైలు అందుబాటులోకి రావడంతో కేవలం 7గంటల్లోనే బెంగళూరుకు చేరుకునే అవకాశం ఉండటంతో రెండు నగరాల మధ్య సోమవారం ట్రయల్ రన్‌చేపట్టారు. రెండునగరాల మధ్య కొత్తగా పట్టాలెక్కనున్న రైలు ప్రారంభోత్సవానికి ముహూర్తం సైతం ఖరారైంది. ఆగస్టు 6న రైలు ప్రారంభించనున్నట్లు సమాచారం. మహబూబ్‌నగర్,కర్నూల్, గుంతకల్లు మీదుగా బెంగళూరుకు ఈ రైలు రూట్ మ్యాప్‌ను అధికారులు ఖరాలు చేశారు. దేశవ్యాప్తంగా 75 వందే భారత్ రైళ్లను ప్రారంభించాలని కేంద్రం భావిస్తుండగా హైదరాబాద్ మార్గంలో మరో రైలును కొత్తగా నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దక్షిణ మధ్యరైల్వే పరిధిలో సికింద్రాబాద్-పుణేతోపాటు నాగ్‌పూర్, సికింద్రాబాద్ మధ్య వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ భావిస్తోంది. నాగర్‌పూర్ టు సికింద్రాబాద్ టు నాగ్‌పూర్ మార్గంలోనూ కొత్తగా రైలును ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## గుండెపోటుతో ఎంబిఏ విద్యార్థి మృతి

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), జులై 31 ప్రభాతవార్త :** ఎంబిఏ చదువుతున్న ఓ విద్యార్థి గుండెపోటుకు గురై మృతిచెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన కొత్తపల్లి కౌశల్(21) నగరశివారు మైసమ్మగూడలోని సాత్విక బాయ్స్ హాస్టల్లో ఉంటూ మల్లారెడ్డి కళాశాలలో ఎంబిఏ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. శనివారంరాత్రి హాస్టల్లోని కౌశల్ తన స్నేహితులతో కలిసి ముచ్చటించి నిద్రపోయాడు. మధ్యరాత్రి వాష్‌రూమ్‌కు వెళ్ళి తిరిగి బయటకు రాలేదు. సుమారు 2గంల ప్రాంతంలో తన స్నేహితుడు వాష్‌రూమ్‌కు వెళ్ళి డోర్‌తట్టగా ఎంతకీ తీయకపోవడంతో పగులగొట్టి చూడగా కౌశల్ మృతిచెంది ఉన్నాడు. సమాచారం అందుకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



కొత్తపల్లి కౌశల్ (ఫైల్)



## త్వరలోనే పొలిటికల్ ఎంట్రీపై నిర్ణయం

### టాలీవుడ్ హీరో మంచు మనోజ్

**టిడిపి అధినేత, మాజీ సిఎం చంద్రబాబును కలిసిన మంచు మనోజ్ దంపతులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై31:** అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే పొలిటికల్ ఎంట్రీపై నిర్ణయం తీసుకుంటామని టాలీవుడ్ హీరో మంచు మనోజ్ చెప్పేశారు. టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మనోజ్, ఆయన సతీమణి భూమా మౌనికరెడ్డి భేటీ అయ్యారు. సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన ఈ దంపతులు సుమారు అరగంటకు పైగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీ రాజకీయాలతో పాటు కీలక విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. పెళ్లయిన తర్వాత మంచు మనోజ్ దంపతులు మొదటిసారి చంద్రబాబును కలిశారు. భేటీలో ఏం చర్చించారు? ఎందుకు భేటీ కావాల్సివచ్చింది? అనే విషయాలపై అటు మనోజ్ దంపతులు, ఇటు టిడిపి నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కానీ, మనోజు మీడియాతో మాట్లాడుతూ ఒకరెండు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో పొలిటికల్ ఎంట్రీ ఫిక్స్ అని స్పష్టంగా అర్థమవుతోంది. మౌనిక మాట్లాడుతూ చంద్రబాబును కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెళ్లయిన తర్వాత ఎప్పటి నుంచో కలవాలని అనుకున్నాం కానీ వీలు కాలేదు. ఇవాళ కుదిరిందన్నారు. నంద్యాల లేదా ఆళ్లగడ్డ అసెంబ్లీ నుంచి పోటీ చేయడానికి మౌనిక ఆసక్తి చూపిస్తున్నట్లు తెలియవచ్చింది. ఏపీలో ఎన్నికలు సమీపిస్తుండటంతో ఇప్పుడు మౌనిక, మనోజ్‌లు బాబుతో భేటీకావడంతో మరోసారి ఇదంతా చర్చనీయాంశమైంది.

## ప్రైవేట్ టీచర్ ఉరివేసుకొని ఆత్మహత్య



విజయ (ఫైల్)

**ఘట్‌కేసర్, జూలై 31, ప్రభాతవార్త:** చీరతో ఉరివేసుకొని ఓ ప్రైవేట్ టీచర్ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్ మున్సి పల్ ఎన్ఎఫ్‌సీనగర్ బీ-1 కాలనీలో ఉంటున్న టీచర్ విజయ (36) తన ఇద్దరు పిల్లలను బయటకు పంపించి ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. నల్లగొండ నుంచి 12సంవత్సరాల క్రితం వలస వచ్చిన నక్కల అశోక్, విజయ దంపతులు ఎన్ఎఫ్‌సీనగర్‌లో ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. విజయ స్థాని కంగా ఉన్న ఓప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పనిచుస్తూ చిట్టీల వ్యాపారం నిర్వహి స్తున్నది. భర్త అశోక్ శనివారం తన సొంత ఊరు నల్లగొండ జిల్లాకు వెళ్లి తిరిగి రాలేదు. కాగా ఆదివారం సాయంత్రం తన ఇద్దరు పిల్లలను బయటకు పంపించి తలుపు వేసుకొని చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.పిల్లలు వచ్చి మమ్మీ అంటూ తలుపు కొట్టగా ఎంతకీ తీయకపోవడంతో స్థానికులు తలుపు పగుల గొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే విజయ మృతిచెంది ఉంది. స్థానికుల సహా యంతో బంధువులు వచ్చి ఆమె మృతదేహాన్ని నల్లగొండకు తరలించగా అక్కడి పోలీసులు అభ్యంతరం తెలిపారు. దీంతో సోమవారం ఉదయం ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారమివ్వగా వివరాలు సేకరించి గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ పోలీసులు తెలిపారు.


## ముగిసిన ఇంజనీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై31:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశం పొందడానికి నిర్వహించిన రెండో విడత కౌన్సెలింగ్‌లో కన్వీనర్ కోటాలో మరో 7వేల 417 మందికి సీట్లు దక్కాయి. మరో 25వేల 148 మంది కాలేజీ కోర్సు మార్చుకున్నారు. రెండో విడత తర్వాత కన్వీనర్ కోటాలో 12వేల 13 సీట్లు మిగిలాయి. రెండో విడతలో 53వేల 764 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. కన్వీనర్ కోటాలో మొత్తం 82వేల 702 సీట్లు అందుబాటులో ఉండగా, రెండు విడతల్లో కలిపి 70వేల 689 సీట్లు భర్తీ అయ్యాయి. నాలుగు యూనివర్సిటీ కాలేజీలు, 28 ప్రైవేట్ కాలేజీల్లో సీట్లు అన్నీ భర్తీ అయ్యాయి. కంప్యూటర్ కోర్సుల్లో 94.40శాతం, ఈసీఈలో 86.49శాతం సీట్ల కేటాయింపు జరిగింది. ట్రిపుల్ ఈలో 57.21,సివిల్‌లో 44.17శాతం,మెకానికల్‌లో 37.68శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికాం ఇంజనీరింగ్,ఇండ్రస్టియల్ ప్రొడక్షన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఒక్కరూ చేరలేదు. బిల్డింగ్ సర్వీసెస్ ఇంజనీరింగ్‌లో 63 సీట్లు ఉండగా ఒక్కరే చేరారు. రెండోవిడతలో సీట్లు పొందిన అభ్యర్థులు ఆగస్టు 2 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని ప్రవేశాల కన్వీనర్,సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు.మిగిలిన సీట్లకోసం 4నుంచి కౌన్సిలింగ్ జరగనుంది.

# సాధారణ స్థాయికి గోదావరి ప్రవాహం

### యధావిధిగా కొనసాగుతున్న ప్రజా రవాణా

**భద్రాచలం, ప్రభాతవార్త :** గత 20 రోజుల నుండి గోదావరి నది ఉప్పొంగుతూ భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించింది. సోమవారం అర్ధరాత్రి నుండి వరద ఉధృతి క్రమక్రమంగా తగ్గుతూ ప్రమాద





తగ్గుముఖం పట్టిన గోదావరి సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రియాంక

హెచ్చరికల స్థాయి నుండి తగ్గి సాధారణ స్థాయికి చేరుకుని రాత్రి 8 గంటలకు 38.8 అడుగుల ఎత్తులో 7,54,542 క్యూసెక్కుల నీటి ప్రవాహంతో ప్రవహిస్తుంది. దీంతో అధికారులు, గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకుని గండం నుండి బయట పడ్డామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి బేసిన్‌లోని ఉపనదుల్లో వరద ప్రవాహం తగ్గడం భద్రాచలం వద్ద వరద ఉధృతి తగ్గడంతో జలదిగ్బంధంలో ఉన్న జాతీయ రహదారులన్ని ముంపు నుండి బయట పడ్డాయి. దీనితో జాతీయ రహదారులు, గ్రామాల మధ్య అంతరాష్ట్ర రహదారులపై యధావిధిగా రాకపోకలు కొనసాగుతున్నాయి. గత 4 రోజుల నుండి ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వందలాది వాహనాలు భద్రాచలం వద్ద నిలిచిపోయి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న వాహనదారులు ఒక్కసారిగా సోమవారం ఉదయం నుండి పోలీసు అధికారుల నుండి అనుమతి లభించడంతో వాహనాల రాకపోకలతో రోడ్లన్ని కిక్కిరిసిపాయి.

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్యంపై జిల్లా కలెక్టర్ సమీక్ష :** వరద ప్రభావం తగ్గిన ముంపు ప్రాంతాలలో సాధారణ స్థితికి చేరే వరకు ప్రజలను పునరావాస కేంద్రాల్లోనే కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారుల పనితీరు బేష్ అంటూ అభినందించారు. వరదలు తగ్గినవి కావున ఇప్పటి నుండి ప్రధానంగా పారిశుద్ధ్యం అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం, మన ముందు ఉన్న తక్షణ కర్తవ్యం అని అన్నారు. ఇప్పటి వరకు 97 రహదారులు మరమ్మత్తులకు గురి కాగా 60 చోట్ల మరమ్మత్తు పనులు పూర్తి చేశామని, 30 చోట్ల తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ ఈఈను ఆదేశించారు. 103 ఆవాస కేంద్రాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగిందని, 11 చోట్ల పైపులైన్ దెబ్బతిన్నాయని మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు చేపట్టామని తెలిపారు. అప్పటి వరకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖలో 4 వంతెనలు దెబ్బ తిన్నాయని, అందులో రెండు తీవ్రంగా దెబ్బతిని మరమ్మత్తులు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక అధికారులతో కమిటీగా ఏర్పడి తక్షణమే పంట నష్టాల అంచనాపై నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించి నివేదికలు అప్పుజెప్పాలని ఆదేశించారు.

# అలవోకగా భద్రాద్రి రాముని మోసం చేసిన కెసిఆర్



**బిఆర్ఎస్ సేవకు పరిమితమైన అధికార యంత్రాంగం వల్లే విపత్తు**

**శాస్త్రీయత లేకుండా రాజకీయ ఆర్థిక అవసరాలకు నీటిపారుదల నిర్మాణాలు**

**వరదలపై గవర్నర్‌కు వినతి పత్రం ఇస్తాం: సీఎల్‌పి నేత భట్టి విక్రమార్క ఆరోపణలు**

**హైదరాబాద్,జులై 31, ప్రభాతవార్త :** ప్రజలకు భ్రమలు కలిపించి ప్రజలను మోసం చేయడమేకాదు చివరికి ఏకంగా భద్రాచలం రాముడిని సైతం అలవోకగా మోసం చేయడం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అలవాటైన విద్యగా మారిందని సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క ఆరోపించారు. సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని బిఆర్ఎస్ పార్టీ అవసరాల కోసం వాడటం వల్లే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెంది విపత్తుగా పరిభ్రమించిందని ఆయన ఆవేదన చెందారు. కాంగ్రెస్ శాసనసభ్యులు సీతక్క, పోదెం వీరయ్య, శ్రీధర్‌బాబు,మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు గోదావరి వరదలతో ముప్పు పొంచి ఉందని తమ నియోజకవర్గాలకు రెస్క్యూ టీమ్ పంపాలని ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన కెసిఆర్ ప్రభుత్వం పెట్టిందని ఆయన నిందించారు. తెలంగాణ ప్రజలు అల్లాలాడిపోతూ వుంటే మరోవైపు బిఆర్ఎస్ రాజకీయ అవసరాల కోసం పొరుగు రాష్ట్రాలకు విమానాలు పంపి అక్కడి నాయకులను ప్రగతి భవన్‌కు పిలిపించుకొని గులాబీ కండువాలు కప్పుతున్నారని దుయ్యబట్టారు. చంద్రశేఖర్‌రావు పరిపాలన మొత్తాన్ని గాలికి వదిలేశారని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు వస్తాయని ముందుగా తెలిసి కూడా కెసిఆర్ తన ప్రభుత్వ యంత్రాంగంను అప్రమత్తం చేయకపోవడంతో 60 మంది వరకు చనిపోయారని, పశువుల, పంటలు నష్టపోయారని ఆయన ఆవేదన చెందారు. ప్రభుత్వం సరిగా నీటి వనరులను నిర్వహణ మరమ్మతులు చేయడంలేదని కడెం గేట్లు మొరాయింపు ఒక ప్రబల నిదర్శనం, అదే విధంగా 69చెరువులు తెగిపోయాయని ఆయన గుర్తుచేశారు.చెరువుల నిర్వహణ లోపం వల్లే మొరంచపల్లి ఊరు మునిగింది. సాంకేతికపరమైన శాస్త్రీయ ఆలోచనలతో కాకుండా రాజకీయపరమైన ఆర్థిక అవసరాకోసం చెక్‌డ్యాంలు నిర్మాణం చేశారని ఆయన అన్నారు. రిటైనింగ్ వాల్స్ కట్టకపోవడం వల్ల భూమి కోతతో కిన్నరసాని నదిపై నాగారం బ్రిడ్జివద్ద రెండు సంవత్సరాల క్రితం కట్టిన చెక్ డ్యాం కొట్టుకు పోయిందని ఇలా రాష్ట్రంలో అనే చెక్‌డ్యామ్‌లు కొట్టుకుపోయి ప్రభుత్వధనం నిరుపయోగంమైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిపుణులతో చర్చించకుండా సొంత ఆలోచ నలతో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలోని సుందిళ్ళ అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులను నిర్మించి మంథని చెన్నూరు, మంచిర్యాల నియోజకవర్గాలలో లక్షల ఎకరాల పంట నీట ముంచారని ఆయన ఆరోపించారు. రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టును గాలికి వదిలేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన నిందించారు. రూ.750 కోట్లతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టును రీడిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టుగా పేరు మార్చి దానికి అనుగుణంగా సీతమ్మసాగర్ ప్రాజెక్టును ఏ సాంకేతిక సలహాలు పాటించకుండా అనాలో చితంగా కట్టడంతో బ్యాక్ వాటర్‌లో అనేక గిరిజన జనవాసాలు మునిగాయని పశు వులు, ప్రజలు గల్లంతైనారని ఆయన విమర్శించారు. ఊళ్ళలో పడవలు వేసుకొని తిరగాల్సిన దుస్థితి కెసిఆర్ తీసుకొచ్చారని భట్టీ ఎకసెక్కాలు చేశారు. లక్షల రూపాయలతో కట్టే ఇళ్ళను ఇంజనీర్ ప్లాన్‌తో కడుతాం అయితే వేల కోట్లతో కట్టేప్రాజెక్టుల విషయంలో సాంకేతిక నిపుణల సలహాను ఎందుకు పాటించలేదని ఆయన నిలదీశారు. భద్రాచలం కరకట్టల నిర్మాణంకు వెయ్యికోట్ల రూపాయలు ఇస్తామని గత సంవత్సరం ముఖ్యమంత్రి ప్రకటించినా కేటాయింపులు చేయలేదని మళ్ళీ ముంపుకు గురైనదని ఆయన అన్నారు. 2016లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భద్రాచలం వెళ్ళి వంద కోట్ల రూపాయలు ఇస్తామని చెప్పారు గత సంవత్సరం వెయ్యి అని హామి ఇచ్చాడు కెసిఆర్ ఇలా ప్రజలనే కాదు చివరికి దేవుడికి కూడా భ్రమలు కల్పించి మోసం చేయడం అలవాటు చేసుకున్నారు. దేవుడిని మోసం చేసిన కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని భద్రాచలం రాముని మొక్కి వచ్చాను అని భట్టీ విక్రమార్క ఆక్రోశం వ్యక్తీకరణ చేశారు.వరద బీభత్సంపై రాష్ట్రప్రధాన కార్యదర్శి వెంటనే సమీక్షలు జరిపి యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ఆయన కోరారు. వరదబీభత్సంపై రాష్ట్రగవర్నర్ ను కలిసి వినతి పత్రం ఇస్తామని భట్టి చెప్పారు. గవర్నర్ కూడా ఇప్పటికే వరదలపై సమీక్ష చేయాల్సి వుండాల్సింది కానీ చేయలేదు. ఇప్పటికైనా మించిపోలేదు సమీక్ష చేసి అధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. వరద బాధితులను ఆదుకోవడం కాంగ్రెస్ శ్రేణుల బాధ్యత అని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్‌కు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు

### నెల రోజుల పాటు సమావేశాలు నిర్వహించండి: కెసిఆర్‌కు రఘునందన్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై31:** బిఆర్ఎస్‌కు వచ్చే అసెంబ్లీ సమావేశాలే చివరివి కానున్నాయని బిజెపి నేత,దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. 2014 నుంచి తెలంగాణ ఒక్క అసెంబ్లీ సెషన్ కూడా కనీసం 30 రోజుల పాటు జరగలేదని విమర్శించారు. కనీసం ఇప్పుడైనా నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాశారు. చర్చలకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నప్పటికీ ఎందుకు వెనుకాడుతున్నారో చెప్పాలని నిలదీశారు. బిజెపి మినహా మిగతా అన్ని పార్టీలు బిఆర్ఎస్‌కు మిత్ర పక్షాలే అన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో వరదలు, నగరంలో ట్రాఫిక్ తదితర అంశాలపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అప్పులపై సభలో ప్రజెంటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మైనారిటీ బంధు ప్రకటించినప్పుడు,బీసీ బంధు ఎందుకివ్వరని నిలదీశారు. ఎన్నికల్లో అక్రమ కేసులు ఉన్న మంత్రులు శ్రీనివాస్ గౌడ్,గంగుల కమలాకర్‌లను వెంటనే బర్తరఫ్ చేయాలన్నారు.

### నేడు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఎబివిపి సమావేశాలు


# పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జూలై 31, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం ఎబివిపి సమావేశాలు జరగనున్న నేపథ్యంలో మధ్యాహ్నం రెండు గంటలనుంచి రాత్రి ఏడు గంటల వరకు పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, టివోలి జంక్షన్, పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలలో ట్రాఫిక్ రద్దీ వుండే వీలున్నందున ఈ మార్గాలలో రాకపోకలు సాగించే వారు ఇతర మార్గాలను ఎంచుకోవాలని సుధీర్ బాబు కోరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జెబిఎస్‌కు వచ్చే ప్రయాణీకులు ముందుగానే బయలు దేరాలని ఆయన కోరారు.ఎబివిపి సమావేశాల నేపథ్యంలో చిలకలగూడ చౌరస్తా, ఆలుగడ్డ బావి చౌరస్తా, సంగీత్ చౌరస్తా, వెఎంసిఎ చౌరస్తా, ప్యాట్నీ చౌరస్తా, ఎస్‌బిహెచ్ చౌరస్తా, ప్లాజా, సి టిఓ జంక్షన్, బ్రూక్‌బాండ్ జంక్షన్, టివోలి జంక్షన్, స్వీకార్, ఉపకార్ జంక్షన్, సికింద్రాబాద్ క్లబ్, తిరుమల్ గిరి చౌరస్తా, తాడ్‌బండ్ చౌరస్తా, సెంటర్ పాయింట్, డైమండ్ పాయింట్, బోయిన్‌పల్లి చౌరస్తా, రసూల్‌పురా, బేగంపేట్‌లలో ట్రాఫిక్ ఇబ్బందులు వుంటాయని గుర్తించారు. ఈ ప్రాంతాల గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ట్రాఫిక్ చీఫ్ కోరారు.

**ట్రాఫిక్ మళ్లింపు వివరాలు**

1. బోయిన్‌పల్లి తాడ్‌బండ్ నుంచి టివోలి వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు.
2. కార్ఖానా నుంచి జెబిఎస్ వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ మీదుగా బాలంరాయి వైపు మళ్లిస్తారు.
3 కార్ఖానానుంచి ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు.
4. సికింద్రాబాద్ ఎస్‌బిహెచ్ నుంచి స్వీకార్ ఉపకార్ వైపు వచ్చే వాహనాలను వైఎంసిఎ వైపు మళ్లిస్తారు.
5. ఆర్‌టిఎ తిరుమల్‌గిరి నుంచి ప్లాజా వైపు వచ్చే వాహనాలను బాలంరాయి వైపు మళ్లిస్తారు.
6.టివోలిచౌరస్తా నుంచి ప్లాజావైపువచ్చే మార్గాన్ని ఇరువైపులా మూసివేస్తారు.

**పార్కింగ్ కేంద్రాలు, బస్సులు ఇతర వాహనాలకు అలైటింగ్ పాయింట్ల వివరాలు**



1.వరంగల్, జనగాం, ములుగు, గద్వాల్, నారాయణ్‌పేట్, కర్నూలు, నల్లగొండ యాదాద్రిల నుంచి వచ్చే వాహనాలు ఎన్‌సిసి గ్రౌండ్స్‌లో ఆపాల్సి వుంటుంది. 600 బస్సులు, 400 కార్లు, 600 బైకులు నిలిపేందుకు 40 ఎకరాల స్థలం కేటాయించారు.

2. కరీంనగర్, జగిత్యాల్, సిరిసిల్లా, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, ఆదిలాబా ద్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట్‌ల నుంచి వచ్చే వాహనాలు పరేడ్ గ్రౌం డ్స్ తూర్పు గేట్ ప్రాంతంలో ఆపాల్సి వుంటుంది. 150 బస్సులు, 100 కార్లు, 100 బైకులు నిలిపేందుకు పది ఎకరాల స్థలం కేటాయించారు.

3. కూకట్‌పల్లి, మేడ్చల్, సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలు సిటిఓ ప్లాజా వద్ద ఆపాల్సి వుంటుంది. 50 బస్సులు నిలిపేందుకు రెండు ఎకరాల స్థలం కేటాయించారు.

4. తుఫాన్ వాహనాలు, కార్లను నిలిపేందుకు పరేడ్ గ్రౌండ్స్ తూర్పు గేట్ వద్ద మూడు ఎకరాల స్థలం కేటాయించారు.

కాగా ఈ సమావేశాలకు వచ్చే వారు ట్రాఫిక్ ఆంక్షల విషయంలో పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. అత్యవసర సమయంలో 9010203626కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

# రెడ్ 'అలర్ట్' ఇస్తే చాలా?

**వాన విధ్వంసంపై సమీక్షించే సమయంలేదా?**

**వరదబాధితులకు పదివేల ఆర్థికసహాయం అందించాలి**

**మంత్రి కెటిఆర్‌కు రేవంత్ లేఖ**

**హైదరాబాద్,జులై 31, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రెడ్ అలర్టు ప్రకటించి చేతులు దులుపుకుంటున్నదేకానీ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నదని, ఫలితంగా వానవిధ్వంసం సృష్టిస్తే రాష్ట్రప్రభుత్వంకు కనీసం సమీక్ష చేసే సమయం దొరకడంలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం మునిసిపల్ ఐటిశాఖ మంత్రి కెటిఆర్‌కు టిపిసిసి చీఫ్ లేఖరాసినారు. వర్షాలకు గ్రేటర్ హైదరబాద్ విలవిలలాడిందని, దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరద బాధిత కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. యావత్ ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తోందని ఉద్దెర ముచ్చెట్లు చెబుతుంటారు మీరు కానీ నగర ప్రజలు వీధుల్లోకి రావడానికి ఒకటికి పదిసార్లు ఆలోచించేలా దుర్భర దుస్థితి ఏర్పడిందని రేవంత్ అపహాస్యంచేశారు. హైదరాబాద్‌లో ఎక్కడ గుంత ఉందో ఎక్కడ మ్యాన్ హోల్ ఉందో అని అభద్రతతో ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని బ్రతుకుతున్నారని రేవంత్ విమర్శలు చేశారు. హైదరాబాద్ డల్లాస్, ఓల్డ్‌సిటి ఇస్తాంబుల్ చేస్తామని ప్రగల్భాలు పలికారు. గత 9 ఏళ్ళలో నగర ప్రజలకు కనీస సౌకర్యాలు కలిపించలేదని ఆయన గుర్తుచేశారు. ప్రజలకు మేలు చేసిన ఒక్క పనిమీరు చేసినారా అని ఆయన లేఖలో ప్రశ్నించారు. విధ్వంసం జరుగుతుంటే సమీక్ష చేయనంత బిజిగా వున్నారా అని మంత్రిని లేఖలో నిలదీశారు. వాతావర్ణశాఖ మళ్లీ రెడ్ అలర్ట్ ప్రకటించింది ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవడానికి మేల్కొనాలని ఆయన సూచించారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ



దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై31:** సోమవారంనాడు సిఎం కెసిఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసు కుంది. ఇందులో భాగంగా గవర్నర్ కోటాలో బిఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కేబినెట్ ఎంపిక చేసింది. కేబినెట్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి కెటిఆర్ కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు. ఈ ప్రతిపాదనను వెంటనే గవర్నర్‌కు పంపిస్తామని కెటిఆర్ తెలిపారు. ఈ ఇద్దర్నీ ఎమ్మెల్సీగా చేస్తే ఆయా సామాజిక వర్గాలకు పెద్ద పీట వేసినట్లు ఉంటుందని సిఎం కెసిఆర్ భావించినట్లు తెలిసింది. 1999 నుంచి 2004 వరకు సంగారెడ్డి శాసనసభ్యుడగా కుర్రా సత్యనారాయణ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. దాసోజు శ్రవణ్ ఎమ్మెల్సీ కానుండటంతో ఖైరతాబాద్ నేతల మధ్య పోటీ చల్లబడినట్లయింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు లైన్ క్లియర్ అయింది. నల్లగొం డకు చెందిన దాసోజు శ్రవణ్ కుమార్ వక్తగా,సబ్జెక్టుపై గ్రిప్ ఉన్న మేధావిగా పేరుంది. ప్రజారాజ్యం పార్టీ,టి(బి)ఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపిలో పనిచేసిన శ్రవణ్ తిరిగి బిఆర్ఎస్‌లో చేరికతో ఇప్పుడు ఎమ్మెల్సీ అవకాశం అందిపుచ్చుకున్నారు.

# తెలంగాణ సర్కార్‌లో ఆర్టీసీ విలీనం

≫ ఆర్టీసి ఉద్యోగులను,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. సబ్ కమిటీలో అధ్యక్షుడిగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఆర్ అండ్‌బీ,రవాణా శాఖ,జిఏడీ శాఖ కార్యదర్శులు,కార్మిక శాఖ స్పెషల్ సెక్రటరీ సభ్యులుగా ఉంటారని, పూర్తి నివేదికను వెంటనే సిద్ధం చేసి... ప్రభుత్వానికి అందజేస్తారని తెలిపారు. 3వ తేదీ ప్రారంభమయ్యే సమావేశంలోనే ఆర్టీసి ఉద్యోగులు,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రక్రియను ప్రారంభిస్తూ శాసనసభలో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టనుందని తెలిపారు. వెంటనే దానికి సంబంధించిన కార్యాచరణ ప్రారంభించాలని రవాణా శాఖ, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రికి సిఎం కెసిఆర్ ఆదేశాలు ఇచ్చారని మంత్రి కెటిఆర్ తెలిపారు.

మూడు,నాలుగేళ్లలో హైదరాబాద్ మెట్రో వ్యవస్థను భారీగా విస్తరించాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని కెటిఆర్ తెలిపారు. రూ. 60వేల కోట్లతో మెట్రో విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. రాయదుర్గం నుంచి విమానాశ్రయం వరకు మెట్రో రైలు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, ఇస్నాపూర్ నుంచి మియాపూర్ వరకు మెట్రో విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. మియాపూర్ నుంచి లక్డీకాపూల్ వరకు,ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్‌పేట వరకు,ఉప్పల్ నుంచి బీబీనగర్,ఈసీఐఎల్ వరకు మెట్రో విస్తరణకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. భవిష్యత్తులో కొత్తూరు మీదుగా షాద్‌నగర్ వరకు మెట్రో విస్తరణ చేపడతామన్నారు. ఇక జెబీఎస్ నుంచి తూంకుంట, ప్యాట్నీ నుంచి కండ్లకోయ వరకు డబుల్ డెక్కర్ మెట్రో నిర్మాణం చేపడతామని వెల్లడించారు.

విద్యుత్ ఉద్యోగులు,ఉపాధ్యాయుడికి ఆగస్టు 15న సన్మానం

పది జిల్లాల్లో వరద నష్టం తీవ్రంగా ఉందని, వరదలు వచ్చినప్పుడు కేంద్రం ఏనాడు ఆదుకోలేదన్నారు. నష్టపోయిన రైతులను తెలంగాణ ప్రభుత్వమే ఆదుకోంటోందని తెలిపారు. జూలై 18 నుంచి 28 వరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున వర్షాలు కురిశాయని, వర్షాలు,వరదల వల్ల జనజీవనం అస్థవ్యస్థమైందని, పది జిల్లాలో రైతులు,ప్రజలకు తలెత్తిన తీవ్ర నష్టంపై కేబినెట్‌లో చర్చించామన్నారు. తక్షణ సాయం కింద రూ. 500 కోట్లు విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. అలాగే రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 40 మంది మరణించిన వారి వివరాలను సేకరించి, వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కేబినెట్ ఆధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నామని, వరదలతో తెగిన రోడ్లు,కల్వర్టులకు మరమ్మతులు చేయాలని సిఎం కెసిఆర్ ఆదేశించినట్లు తెలిపారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇద్దరు విద్యుత్ ఉద్యోగులు ఉద్యోగ ధర్మాని అద్భుతంగా నిర్వర్తించారని, వీరిద్దరికి ఆగస్టు 15న ప్రభుత్వం సత్కారం చేయనుందన్నారు. అలాగే అశ్రమ పాఠశాలలో 40మంది పిల్లలను కాపాడిన టీచర్‌ను సన్మానిస్తామని కెటిఆర్ వివరించారు. హాకీంపేట ఎయిర్‌పోర్టును పూణే,గోవా తరహాలో పౌరవిమానయాన సేవలకు వినియోగించాలని కేంద్ర పౌర విమానయాన శాఖకు ప్రతిపాదన పంపుతున్నామని,దీనికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని, అందులో బిఆర్ఎస్ కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు.

కేబినెట్ మరిన్ని నిర్ణయాలు

అనాథ పిల్లల సంరక్షణ కోసం ఆర్ఫన్ పాలసీని రూపొందిస్తామని మంత్రి తెలిపారు. అనాథలకు ఇక తల్లీతండ్రీ ప్రభుత్వమే, చిల్డ్రన్స్ ఆఫ్ ది స్టేట్‌గా గుర్తిస్తున్నట్లు తెలిపారు.. మహబూబాబాద్‌లో ఉద్యాన కాలేజీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. హైదరాబాద్‌లో హైబ్రీడ్ విధానంలో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నిమ్స్‌లో రూ.1800 కోట్లతో మరో 2వేల పడకల ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. బీడీ కార్మికులతో పాటు బీడీ టేకేదారులకు పింఛన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. వరంగల్ మమునూరులో విమానాశ్రయం కోసం 253 ఎకరాలు ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ప్రజాభిప్రాయాన్ని అపహాస్యం చేసేలా గవర్నర్ వ్యవస్థ ఉందని, చట్టపరంగా ఆమోదించిన బిల్లులను గవర్నర్ వెనక్కి పంపారని తప్పుపట్టారు. గవర్నర్ వెనక్కి పంపిన మూడు బిల్లులను మరోసారి అసెంబ్లీలో ఆమోదించి పంపేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రెండోసారి అసెంబ్లీ ఆమోదించిన తర్వాత గవర్నర్ తప్పకుండా ఆమోదించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో మరో ఎనిమిది మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, దీంతో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలన్న కెసిఆర్ నిర్ణయం అమలులోకి వస్తుందన్నారు.

## విక్రాంత్ 'స్పార్క్ లైఫ్' విశేషాలు...



విక్రాంత్, మెహరీన్‌ఫిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరోహీరోయిన్లుగా భారీ బడ్జెట్‌తోరూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ స్పార్క్ లైఫ్... యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కు తోంది.. సినిమా అనౌన్స్ మెంట్ రోజు నుంచి అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఈసినిమా టీజర్‌ను ఆగస్టు 2న సాయంత్రం విడుదల చేయనున్నట్టు తెలిపారు.. సోమ వారం టీజర్ రిలీజ్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను గమనిస్తే విక్రాంత్ ఇన్‌టెన్స్ లుక్‌లో కన్పిస్తున్నారు.. తన చేతిలో మాస్క్ ఉంది.. డార్క్ బోన్‌తో ఉన్నఈ పోస్టర్‌అందరినీ ఆకట్టుకుంటోంది.. షూటింగ్ పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నా యి.. ఇపుడు టీజర్‌ఎలా ఉంటుందా? అని అందరూ ఆసక్తిగా ఎదురచూస్తున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడోన్స్ దర్శక నిర్మాణంలో సైకలాజికల్ యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.

# ప్రతిఒక్కరూ మెచ్చే చిత్రమిది

## 'బ్రో' విజయోత్సవ సభలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ మొదటి సారి కలిసి నటించిన చిత్రం 'బ్రో'.. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. సముద్రఖని దర్శకత్వం వహించారు.. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించారు. కేతికశర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ ముఖ్యపాత్రల్లో నటించారు. థమన్ సంగీతం సమకూర్చారు. జూలై28న విడుదలైన ఈచిత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈసం దర్భంగా యూనిట్ విజయోత్సవ సభను ఘనంగా నిర్వహిం చింది.. హీరో సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, జీ స్టూడియోస్‌తో కలిసి ఇది నాకు మూడో సినిమా చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమాలో మా మామయ్య పవన్‌కల్యాణ్ గారితో కలిసి నటించే అవకాశం ఇచ్చిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి కృతజ్ఞతలు అని అన్నారు.సముద్రఖనిగారి నుంచి ఎంత చెప్పినా తక్కువే అవుతుం దన్నారు. ఈచిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, పవన్‌గారు, సాయిధరమ్‌తేజ్ గారి కలయికలో మా 25వ చిత్రం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనుకున్న సమయానికి చిత్రాన్ని పూర్తిచేయటానికి కారణం సముద్రఖనిగారే అన్నారు. ఇంత మంచి సినిమాను త్రివిక్రమ్‌గారు తన సంభాషణలతో ప్రేక్షకుల



హృదయా ల్లోకి తీసుకెళ్లారని చెప్పారు. పవన్‌గారి అభిమానులతో పాటు కుటుంబ ప్రేక్షకులకు మెచ్చే చిత్రమని అన్నారు. హీరోయిన్ కేతిక శర్మ, సహనిర్మాత కూచిభొట్ల వివేక్, దర్శకుడు సముద్రఖని, సంగీ త దర్శకుడు థమన్, నిర్మాత ఎస్కేఎన్, దర్శకులు శ్రీవాస్, చం దు మొండేటి, మారుతి, బాబీ, గోపీచంద్ మలినేని మాట్లాడారు.

## వినాయక చవితికి ' చంద్రముఖి-2'

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ చంద్రముఖి-2.. బాలీవుడ్ స్టార్ హీరోయిన కంగనా రనౌత్ ఈచిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సోమవారం ఈచిత్రం నుంచి రాఘవలారెన్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. రాజు వేషంలో రాఘవ లారెన్స్ కన్పిస్తున్నారు. ఆ లుక్‌లో పొగరు, రాజసంతోపాటు క్రూరత్వం కూడ కన్పిస్తోంది.. 2005 లో పి.వాసు దర్శకత్వంలో వచ్చిన చంద్రముఖి సినిమా ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే.. దానికి సీక్వెల్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ ఏడాది వినాయక చవితి కానుకగా ఈచిత్రాన్ని విడుదల చేయనున్నారు.. ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు..



## జీఎ2 పిక్చర్స్ 'కోట బొమ్మాళి పిఎస్'







తెలుగు ప్రేక్షకులకు వినోదభరితమై కంటెంట్‌ను అందించే నిర్మాణసంస్థలోజిఎ2 పిక్చర్స్ ఒకటి.. ఈ ప్రొడక్షన్ హౌస్‌నుంచి ప్రొడక్షన్ నెం8గా కోట బొమ్మాళి పిఎస్. అనే సినిమా రానుంది.. ఇది రాజకీయాలు, పోలీసుల మధ్య జరిగే పరిణామాలు ఉన్న కథ.. నిర్మాతలు బన్నీవాసు, విద్యా కొప్పినీడికి కంటె ంట్ ఓరియెంటెండ్ చిత్రాలనునిర్మించటంలో ఇదివరకే మంచి అనుభవం ఉంది.. ఈచిత్రంలో హీరో శ్రీకాంత్ మేక ప్రధానపాత్రలో నటిస్తున్నారు.. ఈచిత్రంలో వరలక్ష్మీ శరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలోకన్పించనున్నారు. ఈచిత్రంలో ప్రధాన నటీనటులతోపాటు రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ సహా ఇతరటాలెంటెడ్ టాలీవుడ్ నటులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించి పవర్ ఫుల్ టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ విడుదలచేశారు. తేజ మార్ని దీనికి దర్శకత్వం వహిస్తున్నారు.. మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామని అన్నారు.

## రామ్ పోతినేని 'స్కంద' ఫస్ట్ సింగిల్

బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటిశ్రీను, ఉస్తాద్ రామ్‌పోతినేని మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద.. టైటిల్, గ్లిమ్స్ సూపర్ రెస్పాన్స్‌తో సోషల్ మీడియాలో దూసుకు పోతోంది.. రామ్‌ను మునుపెన్నడూ చూడని విధంగా బోయపాటి మాస్ అవతార్‌లోచూపించారు.. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ప్రారంభం కానున్నాయి.. మొదటి సింగిల్ నీ చుట్టు చుట్టు..



ప్రోమో ఆగస్టు 1న ఉదయం విడుదల కానుంది.. లిరికల్ వీడియో ఆగస్టు 3న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. రామ్ మందపాటి గడ్డంతో మాస్‌గా కన్పిస్తుండగా, శ్రీలీల మెరిసే వేషధారణలో గ్లామర్‌గా కన్పించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.శ్రీనివాస్ సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ సౌత్ మరియు వినోద్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకానుంది.

## విశ్వక్‌సేన్ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'



ప్రముఖ యువ నటుడు విశ్వక్‌సేన్ తన 11వ చిత్రం విఎస్11 కోసం సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో చేతులు కలిపారు. కృష్ణచైతన్య ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. క్రూరమైన ప్రపంచంలో సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదిగిన వ్యక్తిగా విశ్వక్‌సేన్ కనువిందుచేయ నున్నారు. ఆయన గ్రే పాత్ర పోషిస్తున్నారని, ఈసినిమాలో ఆయన నటన ప్రశంసలు అందుకునేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది.. ఈసినిమాలో అంజలి, రత్నమాల అనే ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. యువన్ శంకర్‌రాజా సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే టైటిల్‌ను ఖరారు చేసినట్టు మేకర్స్ తెలిపారు. రాజమండ్రి పరిసరప్రాంతాల్లో జరిగిన కథతో ఈచిత్రం రూపొందుతోంది. ఈచిత్రంలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈఏడాది డిసెంబర్‌లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## నా డ్రీమ్ నెరవేరింది..

**మెగాస్టార్ చిరంజీవి మెగా మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ భోళాశంకర్. మెహర్‌రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. చిరంజీవికి సోదరిగా కీర్తిసురేష్ నటిసోతంది.. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ మూవీని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి మహతీస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఆగస్టు 11న ఈచిత్రం విడుదలకానున్న సందర్భంగా సంగీత దర్శకుడు మహతీ స్వరసాగర్ మీడియాతో మాట్లాడారు.**



**చిరంజీవి సినిమా అంటేనే ఎవరెస్ట్‌ను భుజాలపై మోసినట్టు ఉంటుందిగా? సంగీత అనగానే మీకెలా అన్పించింది?**

ఆయన సినిమా అంటేనే భుజాలపై వేసుకుని చేయాలి.. ప్రతిదీ కేర్ తీసుకోవాలి

**మెగాస్టార్ మూవీ అనగానే మీ ఫస్టరియాక్షన్ ఏంటి?**

ఫస్ట్ షాక్ అయ్యాను.. నాన్నగారి బర్త్‌డే రోజున మెహర్ రమేష్‌గారు హాజరయ్యారు. ఆ సందర్భంలోచిరంజీవిగారి సినిమా నువ్వుచేస్తున్నావ్ అని అన్నారు. నేను నమ్మలేదు. జోక్ చేస్తున్నారుఅని భావించా.. కానీ తర్వాత రోజు కథ చెప్పారు.. షాక్‌తోపాటు నా కల నిజమైందని అన్పించింది.

**ఈ సినిమాకు ప్రిపరేషన్ ఎలా జరిగింది?**

గతంలోని సంగీతాన్ని బాగా పరిశీలించి అందులోఎంతవరకు నేను చేయగలను. నా నుంచి కొత్తగా ఏమి చెప్పగలమనేది బిగ్ టాస్ . అంతకుముందు సీనియర్ సంగీత దర్శకులు, బాగా బాణీలు కూర్చారు.. అందుకే వైవిధ్యంగా వెళ్లాలని కసరత్తు చేశా..

**మీ ఫాదర్ సలహాలు ఏమైనా ఇచ్చారా?**

సహజంగా నేను ఏ సినిమాకు తీసుకోలేదు.. కానీ ఈసినిమాకు తప్పలేదు..ఇంతకుముందు కళ్యాణ్‌మాలిక్, కిరణ్‌గారి వద్ద కీబోర్డ్ ప్లేయర్‌గా చేశాను. నాన్నగారి దగ్గర కూడ పనిచేశాను. వారి ప్రభావం బాగా నాపై ఉంది.. నాకుంటూ ఒక స్టయిల్ నిరూపించుకోవాలనిచేసిన ప్రయత్నమిది.

**సాంగ్స్, బ్యాగ్రౌండ్ ఏస్థాయిలోఉంటుందని భావిస్తున్నారు?**


బ్యాగ్రౌండ్ అనేది సందర్భానుసారంగా చేయాల్సి ఉంటుంది. చిరంజీవిగారి పాటలంటే కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. డ్యాన్స్‌మూమెంట్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకున్నాను.. వేదాళం సినిమాచూశాం.. అందులో అనిల్ ఇచ్చిన సంగీతం అద్భుతంగా ఉంది.. దాన్నుంచి నేను చిరంజీవిగారికి నేను ఏమి చేయగలను అనే దాపిపై ఎక్కువగా ఫోకస్ పెట్టా. బ్యాగ్రౌండ్ మ్యూజిక్ బాగా ఇచ్చాను.

**కొత్త సినిమాలు?**

నారా రోహిత్ నటిస్తున్న ప్రతినిధి2, గోపీచంద్‌తో ఓ సినిమా, అలాగే నా స్నేహితుడు దర్శకుడిగా మరోసినిమా.

## ఎన్టీఆర్ విగ్రహం భావితరాలకు స్ఫూర్తి: టిడి జనార్ధన్

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీరామారావు శతజయంతి వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరగటం ఆయనపట్ల ప్రజల హృదయాల్లో చెక్కు చెదరని అభిమానానికి నిదర్శనమని వేడుకల కమిటీ తరపున టిడి జనార్ధన్ అన్నారు. ఆయన శతజయంతి వేడుకల్లో మా కమిటీ భాగస్వామ్యం కావటం, వారిస్ఫూర్తి ఎప్పటికీ ఉండేలా కార్యక్రమాలను చేయటం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.. అమెరికాతోపాటు మిగతా దేశాల్లో జరిగాయన్నారు.. ఎన్టీఆర్ ఉపన్యాసాలు, శాసన సభ ప్రసంగాలు, చారిత్రక ప్రసంగాలు పేరుతో రెండు గ్రంథాలను ప్రచురించామని, ఆ పుస్తకాలను విజయవాడలో జరిగిన సభలో విడుదల చేశామని తెలిపారు. ఆ సభతో మా కమిటీకి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు



వచ్చిందన్నారు.ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానం, వారి అనుభవాలు, వారితో ప్రముఖుల జ్ఞాపకాలతో 'శకపురుషుడు' అనే ప్రత్యేక సంచిక, వైబ్‌సైట్‌ను హైదరాబాద్ సభలో ఆవిష్కరించినట్టు తెలిపారు. జూలై 7,8,9 తేదీల్లో అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరిగిన తానా వేడుల్లో శకపురుషుడు ఎన్టీఆర్‌కు అపూర్వమైన నివాళులర్పించారని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా నందమూరి బాలకృష్ణ నిలిచారన్నారు. అదే వేదికపై మేం చేపట్టబోతున్న ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్టించాలని సంకల్పంతోఉన్నామని ప్రకటించగానే ఈ బృహత్ కార్యక్రమంలో భాగస్వాములమవుతామని వారు చెప్పటం సంతోషాన్నిచ్చిందన్నారు. ఎన్టీఆర్ స్మృతిని తరతరాలకు నిలుపుదామని చెప్పటం ఆనందంగా ఉందన్నారు.


## 'గాండీవధారి అర్జున' మెలోడీ సాంగ్

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోగా నటిస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ గాండీవధారి అర్జున.ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తు న్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న నిర్మాతలు విడుదల చేస్తున్నారు.. రీసెంట్‌గా టీజర్ విడుదల చేయగా అప్పటికే ఉన్న అంచనాలను ఇది రెట్టింపుచేసింది. తాజాగా ఈ చిత్రం నుంచి నీ జతై.. అనే రొమాంటిక్ సాంగ్‌ను విడుదల చేశారు.. వరుణ్‌తేజ్, సాక్షి వైద్యల మధ్య సాగే పాట ఇది.. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిం చారు.. సరికొత్త యాక్షన్ సీక్వెన్సు లతో ఇన్‌టెన్స్ యూనిక్ స్టోరీ లైన్‌తో సినిమా అందరినీ మెప్పించటానికి సిద్ధమవు తోంది.. ఇందులో వరుణ్‌తేజ్‌తో పాటు సాక్షివైద్య కూడ స్పెషల్ ఏజెంట్‌గా కన్పించనుంది.. సీనియర్ నటుడు నాజర్ కీలకపాత్రలో నటిస్తు న్నారు. వరుణ్‌తేజ్ కొత్తలుక్ అలరించ నున్నారు. ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్ ఎన్ ప్రసాద్, బాపి నీడు ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.



## నితిన్, శ్రీలీల 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'

హీరోయిన్ శ్రీలీలను చూసి హీరో నితిన్ 'డేంజర్ పిల్ల' అని అంటున్నారు మరి.. అసలు నితిన్‌ను అంతలా శ్రీలీల ఎందుకు భయపెట్టిందనే విషయం తెలుసుకోవాలంటే ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్.. సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్.. టాలెంటెడ్ యాక్టర్ నితిన్ హీరోగా రూపొందుతోంది ఈచిత్రం.. దర్శకుడు వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.. ఇప్పటికే 60శాతానికి పైగా చిత్రీకరణను పూర్తిచేసుకున్న ఈ మూవీ డిసెంబర్ 23న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ కానుంది.. ఆగస్టు2న ఈసినిమా నుంచి డేంజర్ పిల్ల..అనే లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తున్నారు.. ఈ సాంగ్‌కు సంబం ధించిన ప్రోమోను మేకర్స్ సోమ వారం విడుదల చేశారు.. జివిఎస్ హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తోన్న ఈ మూవీలోని డేంజర్‌పిల్ల సాంగ్‌ను కృష్ణకాంత్ రాశారు. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.. ఆడియెన్స్‌కి రోలర్ కోస్టర్‌లాంటి ఎక్స్‌పీరియన్స్‌నిస్తూ నవ్విస్తూనే సర్‌ప్రైజ్‌లతో సినిమా మెప్పించనుంది.. అని దర్శకుడు వక్కంతం వంశీ అన్నారు. శ్రేష్ట్ మూవీస్, ఆదిత్య మూ వీస్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్స్, రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సుధాకర్‌రెడ్డి, నికితా రెడ్డి ఈమూవీని నిర్మిస్తున్నారు.



## పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో.. 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'

రష్వి తిమ్మరాజు, విస్మయశ్రీ హీరోహీరోయిన్లుగా రూపొందిన చిత్రం కృష్ణగాడు అంటే ఒక రేంజ్.. శ్రీతేజస్ ప్రొడక్షన్స్ ప్రై.లి బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి , పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత, పెట్లా రఘురామ్ మూర్తి సంయుక్తంగా నిర్మించారు. రాజేష్ దొండపాటి తెరకెక్కించారు.. ఈచిత్రాన్ని సెన్సార్ పూర్తిచేసుకుంది.. ఆగస్టు4న ఈలవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రిలీజ్ కానుంది. ఈసందర్భంగా దర్శకుడు రాజేష్ దొండపాటి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే మాది గుంటూరుజిల్లా..15ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్నాను.. టెన్త్‌క్లాస్ చందుగారితో కలిసి జర్నీచేశాను.. అలా పలు సినిమాలకు దర్శకత వ్శాఖలో వర్క్‌చేసుకుంటూ వచ్చాను. దర్శకుడు కృష్ణవంశీ గారికి వీరాభిమానిని. కరోనా సమయంలోవిలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సినిమా చేయాలని అనుకున్నా.. అపుడే నాకు కృష్ణగాడు అంటే ఒక రేంజ్ మూవీ ఐడియా వచ్చింది.. స్నేహితుడి ద్వారా నిర్మాత రఘురామ్‌గారు పరిచయం అయ్యారు. ఆయనఅమెరికాలో ఉంటారు. ఫోన్‌లో సినిమాగురించి చెప్పటంతో ఆయనకు నచ్చటంతో సినిమాచేయాలనుకున్నాం..ఇది పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథ.. లవ్‌అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది..హీరో పేరు కృష్ణ తనలైఫ్‌లోనే ఇందులోచూపించాం.. గుంటూరు సమీపంలో ఓ గ్రామం అయితే మా కథకు సరిపోతుందని అన్పించింది.. ఇంతకు ముందు ఇక్కడ వందేమాతరం అనే సినిమా చేశారు. చాలా ఏళ్ల తర్వాత మేం చేశాం.. దీంతో ఆ ఊరిప్రజలు మమ్మల్ని బాగా రిసీవ్ చేసుకున్నారు. ముఖ్యంగా హీరోహీరోయిన్ల మధ్య ఉండే లవ్ ట్రాక్ ఆడియెన్స్‌కు బాగా నచ్చుతుంది. మా నిర్మాత రఘురామ్‌గారు గట్స్ ఉన్న వ్యక్తి మా కథను నమ్మారు. ఆయన సపోర్ట్‌తో సినిమాను అనుకున్న దానికంటే రెండు రోజుల ముందే పూర్తిచేశాం..



# చినుకుల్లో కురుల జాగ్రత్తలు



ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యుమిడిటీ (వాతావరణంలో తేమ స్థాయులు పెరగడం) వల్ల తలెత్తే సమస్యలివి! ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత ఈజీ కాదు. ముఖ్యంగా కుదుళ్ల జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు సవాలు విసురుతుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో చిన్న చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీలోనూ కేశాలను పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం రండి!

**వానలో తడిశారా?.....** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షాన్ని మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జుట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఒసారి తలస్నానం చేసి జుట్టు అరబెట్టుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయట! అసలే ఈ కాలంలో



హ్యుమినిటీ వల్ల కుదుళ్ల జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతాయి. వీటికి ఈ ఆమ్ల గుణాలు తోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.

**స్టైలింగా. వద్దే వద్దే !...** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలవాటే ! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ ట్యూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. అసలే హ్యుమిడిటీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం, హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వాడడం కంటే.. చక్కగా పైకి ముడేసుకోవడం/బన్ వేసుకోవడం లేదంటే నీట్‌గా జడ వేసుకోవడం.. మంచిది.

**నూనె పెట్టుకోవద్దు ..** జుట్టు, కుదుళ్ల ఆరోగ్యంగా ఉండడానికి తరచూ నూనె పెట్టుకోమని సూచిస్తుంటారు నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జుట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ. మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకండి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడచ్చంటున్నారు నిపుణులు. తద్వారా జుట్టు జిడ్డుగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వారు. రాత్రి పడుకునే ముందు కుదుళ్ళ, జుట్టుకు నూనె పట్టించి ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.

**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే.....** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం,



ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాంటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుకుంటే ఫలితం ఉంటుందట! అంతేకాదు.. ఈ కాలంలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలగించి.. జుట్టు మృదువుగా మార్చడంలోనూ ఇది సహాయపడుతుంది.

**వారానికి మూడుసార్లు !.....** కదుళ్ల జిడ్డుగా అనిపించినప్పుడల్లా షాంపూతో తలస్నానం చేయడం మనకు అలవాటే అయితే హ్యుమినిటీ కారణంగా ఈ సమస్య పెరగడంతో తరచుగా తలస్నానం చేస్తుంటారు కొంతమంది. అయితే ఇలా పదే పదే షాంపూ చేసుకోవడం వల్ల జుట్టు సహజ తేమను కోల్పోతుంది. ఇది వెంట్రుకలు ఎక్కువగా రాలడానికి దారితీస్తుంది. కాబట్టి ఇలాంటి వాతావరణంలో వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేయాలని.. అది కూడా షాంపూతో కాకుండా చల్లటి నీటితో జుట్టును శుభ్రం చేసుకుంటే సరిపోతుందంటున్నారు నిపుణులు. తద్వారా అటు జుట్టు శుభ్రపడుతుంది. ఇటు కుదుళ్ళ, జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుంది. వీటితో పాటు తలస్నానం చేశాక కాటన్ టీషర్ట్‌తో జుట్టును తడుచుకోవడం, జుట్టు ఆరోగ్యం కోసం నిపుణుల సలహా మేరకు నాణ్యమైన హెయిర్ స్ప్రే వాడడం, కండిషనర్ పెట్టుకున్నాక వేడి నీళ్ల కంటే చల్లటి నీళ్లతోనే జుట్టును శుభ్రం చేసుకోవడం.. వంటి చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే హ్యుమిడిటీని ఎదుర్కొని జుట్టును ఆరోగ్యంగా మెరిపించుకోవచ్చు. ❑

# ఆమె వైద్య సేవలకు రాష్ట్రపతి అవార్డు..

**గిరి ప్రజల కష్టం ఎలాంటిదో ఆమెకు తెలుసు.. అందుకే వాన, వరదలని లెక్క చేయకుండా 28 ఏళ్లుగా కొండలూ, గుట్టలూ, వాగులని దాటుకుంటూ వాళ్లకి వైద్య సేవలందించారు. చావు అంచుల వరకూ వెళ్లిన ఎంతోమందికి ప్రాణం పోసి ఆత్మీయురాలిగా మారారు. ఆ కృషికే ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు ఎఎన్ఎమ్ తేజావత్ సుశీల గూర్చి తెలుసుకుందాం.**

ఎఎన్ఎమ్‌గా 28 ఏళ్ల ప్రయాణం నాది. ఎక్కడో ఎవరికో కష్టం అంటే తింటున ఏ కంచం దగ్గర నుంచి అర్ధరాత్రి.. అపరాత్రి అని చూడకుండా వెళ్లిన సందర్భాలు బోలెడు. సమయం చూసుకుంటే అవ్వదు కదా. మా వృత్తే అలాంటిది మరి. మాది ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామం నాన్న తేజావత్ సోమ్లా.. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో చిరుద్యోగి. అమ్మ కాంతమ్మ ఇద్దరు తుమ్ముళ్లు. నేను ఇంటికి పెద్దదాన్ని. పదోతరగతి తర్వాత నర్సింగ్‌లో డిప్లొమా చేశా. మొదటి పోస్టింగ్ మణుగూరులో 1996 నుంచి 2008 వరకు అక్కడే పనిచేశా. సుజాతనగర్ పిహెచ్‌సిలో సంవత్సరంపాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తించా. తర్వాత 2010లో అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట పిహెచ్‌సికి బదిలీపై వెళ్లా. 4 వేల జనాభా ఉన్న మద్దుకూరు ఆరోగ్య ఉప కంద్రం పరిధిలో సేవలందించేదాన్ని.

**గొత్తికోయల కోసం....** మద్దుకూరు అటవీ ప్రాంతంలోని మంగలబోడులో నివసిస్తున్న గొత్తికోయల కుటుంబాలను చేరుకోవాలంటే 4 కి.మీ దూరం కాలినడకన వెళ్లాలి. తక్కువ గడపలే ఉంటాయి. కానీ వాళ్లలో చాలామందికి ఆరోగ్యంపై అవగాహన ఉండేది కాదు. దాంతో అనారోగ్యాలు చుట్టుముట్టేవి. జ్వరం వచ్చినా చెప్పరు. వాళ్లని ఒప్పించి వైద్యం అందించేదాన్ని. వర్షాకాలంలో అయితే టీకా కిట్లు, మందులు భుజాన వేసుకుని మోసుకుంటూ వెళ్లేవాళ్లం. ముఖ్యంగా గర్భిణుల్లో రక్తహీనత బాగా ఉండేది. అందుకే ప్రసవం తర్వాత వాళ్లని ఓ కంట కనిపెట్టుకునే ఉండేదాన్ని. ఒసారి ఓ బాలింతని పరిశీలిస్తే హిమోగ్లోబిన్ 3 గ్రాములు ఉంది. అత్యవసర పరిస్థితుల్లో ఆమెని ఆసుపత్రికి తరలించి వైద్య సాయం మొదలయ్యాక నేను ఇంటికి చేరుకున్నా. ఆ రోజు ఆమెని ఆసుపత్రిలో చేర్పించకపోతే ఏమయ్యేదో కానీ.. 20 రోజుల తర్వాత కోలుకుంది. మరోసారి ఏడేళ్లపాప. రక్తహీనతతో బాధపడుతోంది. దాదాపుగా చావు అంచుల్లో ఉంది. అప్పటికప్పుడు ఆ పిల్లకి రక్తం సంపాదించి, పర్వాలేదు అనుకున్నాకే ఇంటికి చేరుకున్నా. ఇలాంటి అనుభవాలు



లెక్కకు మించి. కొవిడ్ సమయంలో అయితే రోజుకి 200 కాల్స్ నా భోజనం పూర్తయ్యేలోపు 15 కాల్స్, ప్రతి కాల్ ముఖ్యమే. అంత జాగ్రత్తలు తీసుకున్నాం కనుకనే ప్రతి ఒక్కరినీ రక్షించుకున్నాం. 2020లో జిల్లాలో ఉత్తమ ఎఎన్ఎమ్ అవార్డు సాధించా. మావారు ప్రభాకర్‌రావు తెలుగు పండిట్, నాకిద్దరు పిల్లలు. బాబు యుఎస్‌లో ఎంఎస్ చేస్తున్నాడు. పాప విద్యా ప్రియాంక. ఈ అవార్డు కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు మా పాప అన్నమాటలు నాకు నాకింకా గుర్తున్నాయి. అమ్మా దేశమంతా వేలమంది దరఖాస్తు చేసుకుంటారు. కానీ నీకు ఈ అవార్డు కచ్చితంగా వస్తుంది అంది. తన మాట నిజమైంది కానీ తనే లేదు. అవును. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ఎంబిబియిస్ మొదటి సంవత్సరం చదువుతూ చనిపోయింది. అత్మహత్య అన్నారు. తను వైద్యం వైపు అడుగులు వేయడానికి నేనే స్ఫూర్తి. ఇప్పుడు తనుంటే ఎంతో సంతోషించేది. తన స్ఫూర్తితో ఎంతోమందికి వైద్యం అందించాలన్నదే నా కోరిక. ❑




## చెలి చిట్కా



స్పూను ఓట్స్‌కి తగినన్ని నీళ్ల కలిపి ముఖమంతా పట్టించాలి. పది నిమిషాలయ్యాక గోరు వెచ్చని నీటితో కడిగేసుకోవాలి. దీనివల్ల మృత చర్మం పూర్తిగా తొలగి పోతుంది. ❑

# స్వీట్‌కార్న్ పాలక్ పకోడి



**కావాలసినవి :** పాలకూర-కప్పు, స్వీట్‌కార్న్ గింజలు-కప్పు, శనగపిండి-రెండు కప్పులు, కారం-మూ టీస్పూన్లు, అల్లం తరుగు-రెండు టీస్పూన్లు, జీలకర్రపొడి-నాలుగు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, నూనె-డీప్‌ఫ్రైకి తగినంత.

**తయారీ :**
- ముందుగా పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి గిన్నెలో వేయాలి.
- .పాలకూర వేసి గిన్నెలో నూనె తప్పించి మిగతా పదార్థాలు, రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా నీళ్లపోసి పకోడి పిండిలా కలుపుకోవాలి.
- నూనె వేడెక్కిన తరువాత కలిపి పెట్టుకున్న పిండి మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకుని గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించి తీసేయాలి.
- వేడివేడిగా సర్వ్ చేసుకుంటే ఈ పకోడీలు చాలా రుచిగా ఉంటాయి. ❑

# పిల్లలతో నమిలించండి చాలు..

ఒక్కోసారి పిల్లలు సరిగా పళ్ల తోమరు. ఇంకొన్నిసార్లు దంతాల సందుల్లో ఆహార పదార్థాలు ఇరుక్కుపోతుంటాయి. వీటివల్ల దుర్వాసన సమస్యలొస్తాయి. అలాంటప్పుడు మౌత్‌ఫ్రెష్‌నర్లు వాడకుండా. ఈ పండ్లూ, పదార్థాలను నమిలించండి. సమస్య దూరమవుతుంది. పళ్లూ మిలమిలా మెరుస్తాయి.

**యాపిల్:** సాయంత్రం పూట ఆకలి వేసినప్పుడు బజ్జీలో, బిస్కెట్లో.. తినే బదులు ఒక యాపిల్‌ని తినమని చెప్పండి. దీంట్లోని మాలిక్ యాసిడ్ పళ్లని శుభ్రం చేస్తుంది. నోటిని తాజాగా ఉంచుతుంది.

**స్ట్రాబెర్రీ, పైనాపిల్:** ఈ పండ్లలో ఉండే బ్రొమిలీన్, విటమిన్ సిలు వాసనని దూరం చేస్తాయి.

**చీజ్, పనీర్:** వీటిల్లోని క్యాల్షియం, ఫాస్పరస్‌లు నోటిలో లాలాజలం ఉత్పత్తి కావడానికి సహ కరిస్తాయి. ఫలితంగా బ్యాక్టీరియా తొలగి పోతుంది. దుర్వాసనా ఉండదు.



**బాదం:** ఇందులోని ప్రత్యేకమైన ప్రొటీన్లూ, కొవ్వులు.. చిగుళ్లూ దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**పెరుగు:** తాజా పెరుగులో బాదం పలుకులూ, కొన్ని స్ట్రాబెర్రీలు కలిపి తినిపించండి. ఇందులోని యాసిడ్లూ, పోషకాలూ పళ్లను శుభ్రం చేస్తాయి. తాజాదనాన్నీ అందిస్తాయి.

**నీళ్లు:** పిల్లలేం తిన్నా.. నీళ్ల తాగడం మరిచిపోనివ్వొద్దు. ఎందుకంటే నీరు నోటిలోని యాసిడ్ ఉత్పత్తులను నియంత్రణలో ఉంచుతుంది. ❑

# గులాబీ గుత్తులుగా ..

. వర్షాలు పడుతున్నాయి. మొక్కలన్నీ పూలతో కళకళలాడితే తోటంతా కొత్త అందాన్ని సంతరించు కొని చూడముచ్చటగా ఉంటుంది. పూలన్నింటిలో రాణిగా మెరిసే గులాబీ విరబూస్తే మనసులో ఒత్తిడీ మటుమాయమవుతుంది. ఇందు కోసమే నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు.



గులాబీకి సీజన్ అంటూ ఉండదు. కానీ, వర్షాలు పడినప్పుడు అవి మరింత చిగురించి ఎక్కువ పూస్తాయి. కొమ్మకొమ్మకి మొగ్గలు తొడగాలంటే ముందు మొక్క ఆరోగ్యంగా ఉందో లేదో చూడాలి. ఇందుకోసం ముందుగా ఆ కుండీలో కలుపు లేకుండా తీసేయాలి. కూరగాయల వ్యర్థాలు నానబెట్టిన నీటిని మొక్కలకు ఎరువుగా పోస్తుంటాం. వాటిల్లోని పచ్చిమిర్చి, టొమాటో వంటి విత్తనాలు చిన్నచిన్న మొక్కలుగా వచ్చేస్తుంటాయి. వీటిని మరో కుండీలోకి మార్చేయండి. ప్రూనింగ్ అవసరం. గులాబీ మొక్క కొత్తగా చిగురించాలంటే.. దాన్ని ఎప్పటికప్పుడు ప్రూనింగ్ చేయాలి. ముఖ్యంగా ఎండిన కొమ్మలు, ఆకులు, వడలిన పూలు వంటి వాటిని ఎప్పటికప్పుడు తీసేయాలి. అలాగని చేతితో విరిచేయకూడదు. కత్తెరతో వారానికోసారి కత్తిరించాలి. ఇయర్‌బడ్ చివర్లను పసుపులో ముంచి దాన్ని, గులాబీ మొక్కను కత్తిరించిన చోటల్లా అద్దాలి. దీంతో ఆ కొమ్మ వడలిపోదు. చిగురించడం మొదలవుతుంది.

**తేమ అందిం చండి..** ముదిరిన కొమ్మకు చుట్టుపక్కల చిగుర్లులా వచ్చేవాటిని, పెరిగిన చిన్నచిన్న కొమ్మలను కత్తిరించడం మంచిది. అప్పుడే ప్రధాన కొమ్మకు పోషకాలు అంది మొగ్గలెక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. రోజూ నీటిని అందించాలి. అలాగని తొట్టెలో మట్టి నానిపోయేలా కాకుండా స్ప్రే చేయాలి.

**క్రమ పద్ధతిలో ఎరువు..** ముందుగా మట్టిని వదులు చేయాలి. అలాగే మొక్క మొదళ్లలో కాకుండా కాస్తంత దూరంగా తొట్టె అంచుల్లో సీవీడ్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్‌ను వేయాలి. చిన్న గింజల్లా ఉండే ఎరువుని నెలకొకసారి 10నుంచి 15 గింజలు చల్లితే సరిపోతుంది. ఎన్‌పికె 20-20-20 నిష్పత్తిలో ద్రవరూప ఎరువునీ వాడురోవచ్చు. అలానే వాడేసిన టీ పొడిని కడిగి ఆరబెట్టి ఎరువుగా ఉపయాఎగించుకుంటే ఎక్కువ మొగ్గలు వస్తాయి. అది మంచి ఎరువు అవుతుంది. ❑

# ఆఫీసు పని ఇంటికి వద్దు


**వ్యక్తిగత, వృత్తి జీవితం విజయవంతంగా సాగిపోవాలంటే సమయపాలన చాలా అవసరం. ముఖ్యంగా ఉద్యోగం చేస్తున్న మహిళలకు మరీనూ. పని చేస్తున్న చోట ముందంజలో ఉండటానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. వాటిలో భాగంగానే పనిని ఇంటికి తీసుకువచ్చి ఒత్తిడిని గురవుతుంటారు. అందుకే ఎక్కడిది అక్కడ ముగించాలంటున్నారు నిపుణులు.**



- ఇంటి పని ఆఫీసులో అక్కడ పని ఇంట్లో చేయడం వల్ల వ్యక్తిగత, వృత్తి జీవితం దెబ్బతింటాయి. పర్యవసానంగా గొడవలు, గోలలు ఒత్తిడి, మానసిక ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అందుకే ఎక్కడ పనిని అక్కడే చేయాలి. అందుకు నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. కాలయాలపన లేకుండా ఎప్పటిదప్పుడు పూర్తి చేసుకోవాలి.
- చేయాల్సి పనులు ఎక్కువగా ఉండేటప్పుడు, మహిళలు ఏకకాలంలో వేర్వేరు పనులు ఒకేసారి చేస్తూంటారు. దీనివల్ల ఏదీ సరిగా కాదు. లోటుపాట్లతో మళ్లీ చేయాల్సి వస్తుంది. అందుకే ఒక సమయంలో ఒకేదాన్ని వేగంగా పూర్తిచేయడానికి ప్రయత్నించండి. వీలైనన్ని ఎక్కువ పనులు చక్కగా చేశారన్న సంతృప్తి ఉంటుంది.
- మీ దగ్గర సమయం తక్కువగా ఉండి, చేరుకోవాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆదనపు వాటికి నో చెప్పడం నేర్చుకోండి. మోహమటానికి పోయి అనవసర సమస్యలను కొని తెచ్చుకోవద్దు.
- అంతా మీరే చేయాలి అని కాకుండా, అప్పుడప్పుడు పక్కవారి సహాయం కూడా తీసుకోండి. కనీసం మీరు చేసిన పనిని ఇంకోసారి తనిఖీ చేయించుకోండి. పనితీరు మెరుగ్గా ఉంటుంది. వారికి కావాల్సినప్పుడు మీరూ సహాయపడండి. ఇద్దరి మధ్యా సత్సంబంధాలు ఏర్పాడతాయి. ❑

# సేవతో తరించాలి..

కోటి జన్మల పుణ్యఫలం ఉంటేనే మానవ జన్మ ప్రాప్తిస్తుందని పురాణేతిహాసాలు చెబుతున్నారు. పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు సమాజం మీద ఆధారపడి జీవిస్తున్నాం. దీన్నే సంఘ రుణమంటారు. అది తీర్చుకోవలసిన బాధ్యత ఉంది. అందుకుగానూ సేవాగుణం, సత్ప్రవర్తన అవసరం 'విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత అన్నట్టు భక్తితో చేసిన సేవ కొంచెమైనా కొదువ కాదు. మనం తీర్చుకోవాల్సిన రుణాల్లో ముఖ్యమైంది తల్లిదండ్రుల రుణం. వారికి వృద్ధాప్యంలో అన్నవస్త్రాలు ఇచ్చినంతలో సరిపోదు. మనోవాక్కాయకర్మలతో తల్లిదండ్రులపట్ల భక్తి ప్రపత్తులు చూపించాలి. మాంసం అమ్మి బతికే ధర్మ వ్యాధుడు, తన వృద్ధికి కారణమైన తల్లిదండ్రులకు వృదవ్ధాప్యంలో చేసిన సేవ కౌశిక మహర్షికి కనువిప్పు కలిగించింది. సమాజంలో అనాథలు, అభాగ్యులు, రోగులు వంటి విధివంచితుల సేవ మన కర్తవ్యమని తుకారాంజీ జీవిత చరిత్ర బోధపరుస్తుంది. అందరూ అసహ్యించుకున్న కుష్ఠురోగి దయతో సేవ చేసిన గాంధీ మహాత్ముడు మనకు ఆదర్శప్రాయం. ఇదంతా భక్తితో చేయాల్సిన సేవ. దైవంగా భావించి తరించాలి. అందుకే మానవ సేవే మాధవసేవ అంటారు. పురాణేతిహాసాలు కూడా అదే నిజమని నిరూపిస్తున్నాయి. ❑




ఆధ్యాత్మికం

# బంధానికి అండగా ఉండాలి..

**ఇంటినీ , కన్నవాళ్లనీ కాదనుకొని కట్టుకున్నవాడిని నమ్ముకొని గడప దాటుతుంది అమ్మాయి. తీరా అక్కడ ప్రేమకు బదులు నరకం ఎదురైతే? జీవితమే దుర్భరంగా తోస్తుంది. ఆ బంధానికి స్వస్తి పలికిస్తే సరిపోదు.. ఆ తర్వాతా అండగా ఉండాలంటున్నారు నిపుణులు. అదెలాగంటే..**

**మానసికంగా..** ఆ బంధం నుంచి బయటపడినంత మాత్రాన భయం, ఆందోళన తొలగిపోవు. రోజులపాటు ఎదుర్కొన్న దెబ్బలు, అవమానాలు, బెదిరింపులు మనసులో బలమైన ముద్ర వేస్తాయి. ఇవేమీ లేకపోయినా అతి ముఖ్యమైన బంధం విచ్ఛిన్నమవ్వడం ఒక్కోసారి డిప్రెషన్‌కీ దారితీయొచ్చు. కాబట్టి, వాళ్లతో ఓపికగా ఉండాలి. మనసు పంచుకునేందుకు సిద్ధంగా ఉండాలి. తను ఏం చేసినా వెనుక మేమున్నామన్న భరోసా ఇవ్వాలి. అప్పుడే ఆ బాధ నుంచి బయటపడగలదు. .

**తర్వాతేంటి?..** ఇంత నరకాన్ని అనుభవించిందటే ఆర్థికస్వేచ్ఛా కోల్పోయి ఉండొచ్చు. ఒకరిపై ఆధారపడటం కూడా 'నేను తక్కువ'న్న భావనకు కారణమే. దాన్నీ తొలగించాలి. చదువు, ఉద్యోగం, ఏదైనా వ్యాపారం. తనకు నచ్చినదేంటో కనుక్కొని ఆ దిశగా ప్రోత్సహించండి. తిరిగి జీవితాన్ని నిర్మించుకునే ధైర్యం ఇచ్చినవారవుతారు.



**తొందరొద్దు..** భర్తను కాదనుకొని వచ్చింది. నలుగురూ ఏమనుకుంటారో ! కూతురి కన్నీటిని తట్టుకోలేక ధైర్యంగా తీసుకొచ్చినా.. అమ్మానాన్నల్లో ఇలాంటి భయాలెన్నో, నిజానికి చాలామంది కన్నీటిని దిగమింగుకొని బయటికి రానిదీ.. సమాజం గురించిన భయంతోనే దాంతో వెంటనే మరో తోడువెదికే పనిలో పడతారు. నయానో, భయానో ఒప్పించడానికీ ప్రయత్నిస్తారు. ఇదీ మంచిది కాదు. మానసికంగా బలహీనమై ఉంటుందా అమ్మాయి.వెంటనే పెళ్లంటే ఆ బంధంమీదే విరక్తి రావొచ్చు. వేరేవాళ్లని నమ్మడానికీ సిద్ధంగా ఉండకపోవచ్చు. కాబట్టి, జయటపడే సమయాన్నివ్వండి.

**కోపం తీసేయండి..** అవమాన భారం..తనకే ఇలాంటి పరిస్థితో ఉన్న కోపం బాధితుల్లో బలంగా నాటుకుపోయి ఉంటాయి. దాన్ని తొలగించండి. కోపం బాధ నుంచి బయటికి వచ్చి ఆనందాన్ని ఎంచుకునేలా చేయండి. నచ్చిన పని, బొమ్మలు గీయడం, పెయింటింగ్, డ్యాన్స్ ఇలా ఏదోక ఆర్ట్ నేర్చుకునేలా ప్రయత్నించండి. ఇదో థెరపీలా పనిచేసి, లోపల గూడు కట్టుకున్న బాధ పోవడమే కాదు..కొత్త ఆనందాలకూ దారితీస్తాయి.

**పరిచయం చేయండి..** లోలోపల తెలియని భారం, నలుగురిలో కలవాలంటే సంకోచం, అందుకే నాలుగు గోడల మధ్యే ఉండటానికి ఇష్టపడతారు. అలా కాకుండా కొత్త ప్రదేశానికి తీసుకెళ్లండి. మొక్కల మధ్య గడిపేలానో, స్నేహితులను కలిసేలానో చూడండి. మనసు తేలిక పడుతుంది. ❑



# మూడో వన్డేలోను విరాట్‌కు రెస్ట్!

**న్యూఢిల్లీ:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా లేడు. వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత జట్టు తడబడుతోంది.ప్రయోగాలుచేసి రెండో వన్డే చేతులుకాల్చుకున్న టీమిండియా మళ్లీ అదేదారిలో వెళుతోంది. సీనియర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు ఇద్దరూ కూడా రెండో వన్డేలో ఆడలేదు. ఈమ్యాచ్ టాస్ సమయంలో తాత్కాలిక కెప్టెన్ హార్ధిక్ పాండ్యా మాట్లాడుతూ ఈస్టార్‌ప్లేయర్లు చివరి వన్డేలో ఆడతారని అన్నాడు. కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తే కోహ్లీ ఆడేలాలేడు. బార్బడోస్‌నుంచి ట్రినిడాడ్‌చ్చిన టీమిండియా జట్టులో కోహ్లీ లేడు. సదీనితో ఆతడు ఈమ్యాచ్ ఆడడేమో అని వార్తలు వచ్చాయి. రోహిత్ కోహ్లీ ఇద్దరూ కూడా ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్‌లజట్టులోఌ్ల కచ్చితంగా ఆడాల్సిందే.

టీమిండియా బ్యాటింగ్‌కు వీళ్లిద్దరూ చాలా కీలకం. ఈక్రమంలో మిగిలిన స్థానాల్లో ప్లేయర్ల ఎంపికలో మేనేజ్‌మెంట్ అనేక ప్రయోగాలుచేస్తోంది. రెండో వన్డేలో ఇద్దరినీ పక్కన పెట్టడంపై హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ మాట్లాడుతూ కొత్తగా తమకు ఎలాంటి సమాధానాలు వీరు ఆడితే దొరకబోవని, వాటికంటే కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వడం మంచి దన్నాడు. మూడో వన్డేలోకూడా ఇదే చేస్తారన్న అంచనాలున్నాయి. రరెండో వన్డేలో బెంచ్‌కే పరిమితమయిన కోహ్లీ సహచర ఆటగాళ్ల బ్యాటింగ్‌చేస్తుంటే డ్రింక్స్‌కూడా అందించాడు. అయితే రెండోవన్డేలో పక్కనపెట్టిన రోహిత్‌ను మూడో వన్డేలో ఆడించాలనినిర్ణయించారు. కోహ్లీనిమాత్రంమూడో వన్డేకుకూడా రెస్ట్ ఇవ్వాలన్న నిర్ణయంతోనే ఉన్నట్లు తెలుస్తోంది కోహ్లీకి రెస్ట్ ఇచ్చి సూర్యకుమార్ యాదవ్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలనిచూస్తున్నట్లు తెలుస్తోంది. కోహ్లీ, రోహిత్‌లు లేని రెండో వన్డే మిస్‌ఫైర్ అయిన సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను విండీస్ సమంచేసుకుంది.

# ఇంగ్లండ్ పేసర్లకు వాడలెత్తుతున్న ఆసీస్







## 57 ఓవర్లలో 210/3

**లండన్:** యాషెస్ సిరీస్ 2023లో చివరి టెస్ట్ రసవత్తరంగా మారుతోంది. 384 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో 135/0 ఓవర్‌నైట్ స్కోర్‌వద్ద చివరిరోజు ఆటనుప్రారంభించిన ఆస్ట్రేలియా తొలిసెషన్‌లోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింద.ఇ కొత్త బంతితో ఇంగ్లండ్ పేసర్లు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా క్రిస్‌వోక్స్ మార్క్‌వుడ్‌లు ఆసీస్ ఆటగాళ్లను వణికిస్తున్నారు. ఓపెనర్లు డేవిడ్ వార్నర్ 60 పరుగులవద్ద, ఉస్మాన్ క్వాజా 72 పరుగులవద్ద తమ ఓవర్‌నైట్‌స్కోర్లకు రెండుమూడుపరుగులచొప్పున జోడించి ఐట్‌కాగా లబుషేన్ 13 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. ఐదోరోజు ఆట ప్రారంభించాక నాల్గవ ఓవర్‌రెండో బంతికి క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టోకు క్యాచ్ ఇచ్చి డేవిడ్ వార్నర్ పెవిలియన్‌కు చేరగా ఆ వెంటనే ఆరో ఓవర్‌రెండోబంతికి అదే క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లోఉస్మాన్‌క్వాజా ఎల్బీగా ఔట్‌అయ్యాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 409వ ఓవర్ చివరి బంతికి మార్క్‌వుడ్ బౌలింగ్‌లో జాక్‌క్రాలేకు క్యాచ ఇచ్చి లబుషేన్ ఔట్ అయ్యాడు.

దీనితో ఆసీస్ 34 పరుగుల వ్యవదిలనే మూడు కీలక వికెట్లునష్టపోయి 169/3తో నిరాశపడింది. లబుషేన్ ఔట్ అయ్యాక దూకుడు పెంచిన ఆసీస్ వేగంగాపరుగులుచేస్తూనే వికెట్‌పడకుండా జాగ్రత్తలుతీసుకుంది.స్టీవ్ స్మిత్ 35 బంతుల్లో 21, నాలుగుఫోర్లు, ట్రావిస్ హెడ్ 25 బంతుల్లో 22పరుగులు చేసారు. క్రీజులో వారే ఇప్పటికీ కొనసాగుతున్నరు. 57 ఓవర్లతర్వాత ఆసీస్ స్కోరు 210/3గా ఉంది. ఆ జట్టు గెలవాలంటే ఇంకా 174 పరుగులుచేయాలి. అదే ఇంగ్లండ్ విజయం సాధించాలంటే మరో ఏడు వికెట్లు తీయాలి. తొలి సెషన్‌లో ఇప్పటివరకూ 19 ఓవర్లుజరిగాయి. ఈరోజు ఇంకా 71 ఓవర్ల ఆట సాధ్యపడే అవకాశం ఉంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో ఫలితం తేలడం ఖాయంగా కనిపిస్తోంది.

# రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లోనూ బ్రిజ్‌భూషణ్ మద్దతుదార్లే



**న్యూఢిల్లీ:** దేశంలో అగ్రశ్రేణి రెజ్లర్ల ఆందోళనల నేపథ్యంలో జరుగు తున్న రెజ్లింగ్ సమాఖ్యఎన్నికలు ఇపుడు అత్యంతకీలకంగా మారాయి. ఇప్పటి వరకూ ఛైర్మన్‌గాఉన్న బ్రిజ్‌భూషణ్ ఆతడి కుటుంబం ఎన్నికలకు దూరం అయినా వారి పట్టు సమాఖ్యపై కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతోంది. త్వరలో జరిగే సమాఖ్య ఎన్నికలకోసం ఆతడి మద్దతుదారులు 18 మంది సోమవారం నామినేషన్లు దాఖలుచేసారు. ఆ 18 మంది అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, జాయింట్ సెక్రటరీ, సెక్రటరీ జనరల్,కోశాధికారి పోస్టులకు నామినేషన్ వేసారని సమాచారం. తన కుటుంబానికి చెందిన ఏ ఒక్క సభ్యుడు కూడా సమాఖ్య ఎన్నికల్లో పోటీ పడటంలేదని బ్రిజ్‌భూషణ్ చెప్పారు. అయితే తన గ్రూపునకు మాత్రం 22 రాష్ట్ర సంఘాల మద్దతు ఉందని వెల్లడించారు. కేంద్ర పాలితప్రాంతాలయిన ఢిల్లీ, చండీగఢ్‌సహా భారత సమాఖ్య 25 గుర్తింపు ఉన్న సంఘాలున్నాయి. ప్రతి రాష్ట్ర సంఘం ఇద్దరుప్రతినిధులను పంపే వీలుంది. ఇద్దరికీ ఓటు హక్కు ఉంటుంది. ఆగస్టు 12న రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.

ఆ నిమిత్తం సోమవారం నామినేషన్లప్రక్రియ పూర్తిఅయింది. జాతీయ క్రీడా నిబంధనలప్రకారం సమాఖ్య అధ్యక్షుడుగా 12 ఏళ్లు పూర్తి అయినందున బ్రిజ్‌భూషణ్ పోటీకి అనర్హుడయ్యాడు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలుచేస్తూ కొద్ది నెలలపాటు దేశంలో అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీ వీధుల్లో నిరసనలు తెలిపారు. వారిలో ఒలింపిక్ పతక విజేతలు బజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్‌తోపాటు వినేశ్‌పొగట్, మరి కొందరు రెజ్లరున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయనపై కేసుకూడా నమోదయింది. ఈ కేసులో ఢిల్లీపోలీసులు ఛార్జిషీట్లు దాఖలుచేసారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్‌ఠాకూర్ ఇచ్చిన హామీ ప్రకారం బ్రిజ్‌భూషణ్‌కుటుంబసభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొనడంలేదు.

# గాయాలున్నా ఐపిఎల్ ఆడతారు..

## టీమిండియాకైతే సాకులు చెపుతారు!

### ఆటగాళ్ల తీరుపై కపిల్‌దేవ్ విమర్శలదాడి

**ముంబయి:** సీనియర్‌క్రికెటర్లపై మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ విమర్శలు దాడిచేసారు. భారత క్రికెటర్లు అన్నీ తమకే తెలుసనిభావిస్తారని, ఎవరి సలహాలు వారికి అవసరం లేదని ఘాటు వ్యాఖ్యలుచేసిన కపిల్ తాజాగా మరోసారిమండిపడ్డారు. కీలకమైన ఆటగాళ్లు గాయాల బారిన పడుతుండటంతోమెగా టోర్నీలో టీమిండియా ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల నిబద్ధతను కపిల్‌ప్రశ్నించారు. చిన్నపాటి గాయాలు అయినా లెక్కచేయకుండా ఐపిఎల్‌లో ఆడటానికి వారు అభ్యంతరం చెప్పరని, అయితే జాతీయ జట్టుకు వచ్చేసరికి చిన్న చిన్న సాకులతోనే విశ్రాంతికోసం ఇష్టపడుతుంటారని కపిల్ వెల్లడించాడు.






# మేజర్‌లీగ్ టోర్నీ ఛాంపియన్ ఎంఐ న్యూయార్క్!

**మోరిస్‌విల్లే(నార్త్‌కరోలినా):** ఐపిఎల్‌లో విజయవంతమైన జట్లలో ఒకటి అయిన ముంబయి ఇండియన్స్ ఫ్రాంచూజీమరోసారి చెలరేగింది. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌టోర్నీని సొంతం చేసుకుంది. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఎంఐ న్యూయార్క్ పేరుతో మేజర్‌లీగ్‌క్రికెట్ 2023లో బరిలోకి దిగింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎంఐ బ్యాటర్ నికోలస్ పూరన్ విధ్వంసం సృష్టించడంతో ఏడు వికెట్ల తేడాతో సియాటెల్ ఓర్కాస్‌ను ఓడించింది. ఫైనల్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన సియాటెల్ ఓర్కాస్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 183 పరుగులుచేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ 52 బంతుల్లో 87 పరుగులుచేసాడు.ఎంఐ న్యూయార్క్‌బౌలర్లలో బౌల్ట్, రషీద్‌ఖాన్ మూడువికెట్లుతీసారు. రషీద్ బౌలింగ్‌లో సియాటెల్ బ్యాటర్లు పరుగులకు వణికిపోయారు.మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన రషీద్ తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసాడు. మిగిలిన బౌలర్లు 16 ఓవర్లలో 174 పరుగులు ఇవ్వడం గమనార్హం. విజయంపై ధీమాతో బౌలింగ్‌కు దిగినసియాటెల్‌ఓర్కాస్‌కు ఎంఐ న్యూయార్క్ బ్యాటర్లు చుక్కలుచూపించారు. ఆరంభంలో తడబడింది. మూడోబంతికే జట్టు ఓపెనర్ టేలర్ డకౌట్ అయ్యాడు. ఆతర్వాత వచ్చిన నికోలస్ పూరన్ ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపించాడు. బంతివేయడంతోనే నేరుగాస ట్టాండ్స్‌లోకి పంపించాడు. అదే ఓవర్‌లో రెండు సిక్సులు కొట్టి తన లక్ష్యం చూపించాడు. 16 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు.అప్పటినుంచి మొత్తం బ్యాచ్ పరుగులతో ఎడా పెడా చెలరేగిపోయాడు. కేవలం 40 బంతుల్లోనే సెంచరీచేసాడు. 55 బంతుల్లోనే 13 సిక్సర్లు, పది ఫోర్లతో 1376 పరుగులుచేసి ఎంఐ న్యూయార్క్‌కకు టైటిల్ అందించాడు. టోర్నీ లీగ్‌దశలో సాధారణ జట్టుగా కనిపించిన ఎంఐ నాకౌట్ మ్యాచ్‌లో చెలరేగింది.ఐదు మ్యాచ్‌ల్లో రెండు విక్టరీలు సాధించి నాలుగోజట్టుగా ప్లేఆఫ్స్‌కు అర్హతసాధించింది.ఇక్కడినుంచే గేర్‌మార్చింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో వాషిం గ్టన్ ఫ్రీడమ్‌ను ఓడించింద.ఇ ఛాలెంజర్‌మ్యాచ్‌లో సిఎస్కేజట్టు టెక్సాస్‌సూపర్‌కింగ్స్‌ను ఆరువికెట్ల తేడాతో చిత్తుచేసింది. ఫైనల్‌లో సియాటెల్ ఓర్కాస్ నిర్దేశించిన 184 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేదించింది.

# వాణిజ్యం

## ఫ్లిప్‌కార్ట్‌లో టైగర్ గ్లోబల్ వాటాలు వాల్‌మార్ట్ పరం!

**వాషింగ్టన్, జులై 31:** ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో కీలక వాటాలు అమెరికా సంస్థ చేతికి వెళ్లాయి. ఈ మేరకు హెడ్జ్ ఫండ్ సంస్థ టైగర్ గ్లోబల్స్ ఇన్వెస్ట్‌మెంట్-వాల్‌మార్ట్ మధ్య డీల్ జరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ డీల్ విలువ 1.4 బిలియన్ డాలర్లుగా తెలుస్తోంది. టైగర్ గ్లోబల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్వెస్టర్లకు రాసిన లేఖలో ఈ విషయాన్ని వెల్లడించింది.

ఈ డీల్‌లో ఫ్లిప్‌కార్ట్ విలువను 365 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. 2021లో వాల్‌మార్ట్, ఇతర ఇన్వెస్టర్లు తమ వాటాలను సాఫ్ట్‌బ్యాంకుకు విక్రయించే సమయంలో ఫ్లిప్‌కార్ట్ విలువను 38 బిలియన్ డాలర్లుగా లెక్కించిన విషయ విదితమే. 2007లో సచిన్ బన్సల్, బిన్నీ బన్సల్ ఫ్లిప్‌కార్ట్‌ను ఆరంభించారు. 2009లో టైగర్ గ్లోబల్ తొలిసారి ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెట్టింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ సిఇఒ కంపెనీ సిఎఫ్‌లో జాన్ డేవిడ్ రెయినీ మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్‌కు 100 బిలియన్ డాలర్లక్లబ్‌లో చేరే సత్తా ఉందని పేర్కొన్నారు.




కల్యాణ్ కృష్ణమూర్తి గతంలో టైగర్ గ్లోబల్‌లో ఎండిగా పనిచేశారు. 2010-205 మధ్యలో టైగర్ 1.2 బిలియన్ డాలర్లను ఈ ఆన్‌లైన్ వ్యాపార దిగ్గజంలో పెట్టుబడి పెట్టింది. ఈ పెట్టుబడిపై 3.5 బిలియన్ల లాభం సాధించినట్లు ఇన్వెస్టర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. 2018లో వాల్‌మార్ట్ 16 బిలియన్ డాలర్లు వెచ్చించి ఫ్లిప్‌కార్ట్‌లో 77శాతం వాటా దక్కించుకుంది.మరో నాలుగేళ్లలో కంపెనీని ఐపిఒకు తీసుకెళతానని పేర్కొంది. ఇటీవల వాల్‌మార్ట్ ఇన్వెస్టర్స్ సదస్సులో

ఎఫ్ పి ఐ ల ధోరణి ఉందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అమెరికా వడ్డీరేట్ల పెంపు ప్రభావం వల్ల గ్లోబల్ లిక్విడిటీపై ప్రభావంవల్ల ఎఫ్‌పిఐలు తమ పెట్టుబడి నిర్ణయాలపై సమీక్షించ నున్నారని, అందుకేగత

## రూ.45వేల కోట్లు దాటిన విదేశీ పెట్టుబడులు!

**ముంబై, జులై 31:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) భారత ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులను కొనసా గిస్తున్నారు. మెరుగైన ఆర్థిక వృద్ధి, కంపెనీల త్రైమాసిక ఫలితాల మద్దతు నేపథ్యంలో జులైలో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు రూ.45,365 కోట్ల విలువైన షేర్లను కొన్నారని డిపాజి టరీ గణాంకాలు వెల్లడించాయి. అయితే గత వారం చివరి రెండు సెషన్లలో అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాల కోణంగా అమ్మకాలకు సిద్ధపడినప్ప టికీ మొత్తంగా సానుకూలంగా వారాంతంలో అమ్మకాలు నమోదయ్యాయని వెల్లడ యింది. డిపాజి టరీ గణాంకాల ప్రకారం, జులైలో 45,365 కోట్ల రూపాయల నిధులను మార్కెట్లలో పెట్టగా, ఇది వరుసగా మూడో నెలలో 40వేల కోట్ల రూపాయల మార్కు దాటింది. అంతకుముందు జూన్‌లో ఎఫ్‌పిఐలు రూ.47,148కోట్లు, మేలో రూ.43,838కోట్ల పెట్టు బడులుపెట్టారు. విదేశీ పెట్టుబడులు ఎక్కువగా ఫైనాన్స్, ఆటో, కేపిటల్ గూడ్స్, రియల్ ఎస్టేట్, ఎఫ్‌ఎంసిజి రంగాల్లో విధులు ఉంచారు.

## భారత్‌లో నెస్లే ఇండియా పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 31:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి సంస్థ నెస్లే ఇండియా 2025 నాటికి భారత్‌లో రూ.4,200 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రంలో దేశంలోనే 10వ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ఛైర్మన్, ఎండి సురేష్ నారాయణన్ తెలిపారు. రానున్నరోజుల్లో భారత్ మార్కెట్లో తమ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2023 మొదటి ఆరు నెలల్లో తాము రూ.2,100 కోట్లు ఇన్వెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మొత్తంలో ఒకటో వంతు ఆహారోత్పత్తుల కోసమే వెచ్చించినట్లు పేర్కొన్నారు. చాక్లెట్లు, కన్ఫెక్షనరీ తయారీ కోసం ఒక వంతు, మిగి లిన మొత్తాన్ని న్యూట్రిషన్, ఇతర ఉత్పత్తుల తయారీపై ఖర్చు చేసినట్లు మీడియా సమావేశంలో ప్రకటిం చారు. మ్యాగీనూడుల్స్, కిట్‌క్యాట్ చాక్లెట్లు, నెస్‌కేఫ్ తదితర పాపులర్ ఉత్పత్తులను ఈ సంస్థ విక్ర యిస్తుండడం విదితమే. 2023 నుంచి 2025 మధ్య మరో రూ.4,200 కోట్లు ఖర్చు చేస్తామ ని చెబుతూ ఇందులో రూ.90 కోట్లతో ఒడిశాలో ప్లాంట్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలిపారు. అలాగే కాఫీ, బెవరేజెస్ కోసం నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. నెస్లే ఇండియా ఏర్పాటైన నాటి నుంచి గత 60 యేళ్లలో భారత్‌లో 7వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు ప్రకటించారు.

Azadi Ka Amrit Mahotsav
G20 भारत 2023 INDIA

ఇ-ఇన్‌వాయిస్
సులభతర వాణిజ్య, వ్యాపారానికి

1వ ఆగస్టు, 2023

నేటి నుండి ఇ-ఇన్‌వాయిస్‌ను రూపొందించడం తప్పనిసరి

ముందుగా వచ్చే ఏ ఆర్థిక సంవత్సరంలో అయినా వార్షిక టర్నోవర్ రూ.5 కోట్లు మొత్తం దాటిన పన్ను చెల్లింపుదారులకు, B2B సప్లై ఆఫ్ గూడ్స్ లేదా సర్వీసెస్‌కు లేదా రెండింటికీ లేదా ఎగుమతుల వారికి

ఇన్‌వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా జనరేట్ అయిన యూనిక్ ఇన్‌వాయిస్ రిఫరెన్స్ నంబర్, ఇ-ఇన్‌వాయిస్‌లు కలిగి వుంటాయి

ఇ-ఇన్‌వాయిసింగ్ వలన మీరు ఎల్లా ప్రయోజనం పొందుతారు ?

యూనిఫాం మరియు ప్రామాణికమైన ఇన్‌వాయిస్
GST పోర్టల్‌కు ఆటో రిపోర్టింగ్
ఇ-వే బిల్లు యొక్క ఆటో జనరేషన్
తక్కువ చిక్కుల భారం
ప్రతి-రాత తప్పులు తక్కువ
ఇన్‌వాయిస్ యొక్క సాఫీ ప్రసారం
ఆటో పోపులేటెడ్ GST రిటర్న్
కొనుగోలుదారులను సమాధానపరచడానికి వారితో ఆటో షేరింగ్
పేపర్ వర్క్ అతి తక్కువ

మరిన్ని వివరాల కోసం
మరిన్ని వివరాలకు, 21.03.2020 తేదీ ప్రిన్సిపల్ ప్రకటన నం. 13/2020– సెంట్రల్ ట్యాక్స్‌తో చదువబడే 10.05.2023 తేదీ ప్రకటన నం. 10/2023– సెంట్రల్ ట్యాక్స్‌ను దయచేసి రిఫర్ చేయండి

*పన్ను చెల్లింపుదారుల నిర్దిష్టంగా ప్రకటించబడిన కొన్ని కేటగిరీలకు తప్ప
(వివరాలకు దయచేసి స్కాన్ చేయండి)

Central Board of Indirect Taxes and Customs
@cbic_india @cbicindia www.cbic.gov.in @cbic @cbicindia @CBIC INDIA

cbc 15502/13/0009/2324

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.